
గుమ్మడిదొడ్డి జీపీలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-వాజేడు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం గుమ్మడి దొడ్డి గ్రామ పంచాయతీలో సర్పంచ్ పాయం జయలక్ష్మి గురువారం ప్రారంభించారు. ఐదు రోజుల పాటు గ్రామపంచాయతీలో కంటి వెలుగులో పరీక్షలు నిర్వహిస్తామని అన్ని శాఖల ఉద్యోగులు గ్రామస్తులు సహకరించాలని వైద్యాధికారి కోరం మహేందర్ కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారి మధుకర్,వైద్య సిబ్బంది కోటిరెడ్డి,చిన్న వెంకటేశ్వర్లు, శేఖర్, ఏఎన్ఎం నాగేంద్ర కుమారి,లలిత కుమారి,కార్యదర్శి రేఖ, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

శుక్రవారం 03 ఫిబ్రవరి 2023



కంటి వెలుగు నిరుపేదలకు వరం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

కంటి వెలుగు కార్యక్రమం నిరుపేదలకు వరమని జెడ్పి సీఈఓ రఘువరుణ్ అన్నారు. గురువారం మండలంలోని గుండ్లకర్తి గ్రామంలో ప్రాథమిక వైద్యాధికారిని ఆధ్వర్యంలో సర్పంచ్ గూడెపు శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని ఉచిత కళ్లద్దాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపిడిఓ కృష్ణవేణి, ఎంపిటిసి సుధాకర్, డాక్టర్ రమాదేవి, దయామని, ఏఎన్ఎం సులోచన,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్‌పీడీసీఎల్ పరిధిలో 'ఏసీడీ' బాధుడు !

రూ.200-రూ.220 కోట్లు వసూలు ఉమ్మడి వరంగల్‌పై రూ.45.75 కోట్ల భారం సీఎం మెప్పు కోసమేనా సీఎండీ తపన..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



నార్తర్న్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌పీడీసీఎల్) పరిధి అడిషనల్ కన్సప్షన్ డిపాజిట్ పేరిట రూ.200-రూ.220 కోట్ల మేరకు వసూలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ వసూలు కార్యక్రమం ప్రారంభమైంది. కంపెనీ పరిధిలో కేటగిరీ-1లో సుమారు 44.84 లక్షల మంది వినియోగదారులున్నారు. ఇందులో మెజార్టీ వినియోగదారులపై ఈ ఎసిడి భారం గణనీయంగా పడుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 5 జిల్లాలపై సుమారు 45.75 కోట్ల ఎసిడి భారం 7.49 లక్షల మంది వినియోగదారులపై పడనుంది. ఇటీవల సిఎండి కంపెనీ పరిధిలో 7.16 లక్షల మంది నుండి రూ.305 కోట్ల విద్యుత్ బిల్లులు రావాల్సి వుందని, ఈ రాని బాకీల వలన సంస్థ నష్టపోతుందని పేర్కొన్నారు. ఇలాంటి నష్టాలను నివారించడానికే విద్యుత్ నియంత్రణ మండలి ఆదేశాల ప్రకారం అదనపు సెక్యూరిటి డిపాజిట్‌ను వసూలు చేయడానికి జనవరంలో మాసంలో నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు. ఆచరణలో వినియోగదారులకు మాత్రం ఎవరికీ నోటీసులు ఇవ్వలేదు. ఈ నష్టాన్ని పూడ్చుకోవడానికే అధికారులు ఎసిడిని ప్రయోగించినట్లు స్పష్టమవుతుంది. విద్యుత్ నియంత్రణ మండలి (టీఎస్ఇఆర్‌సి) రెగ్యులేషన్ నెంబర్ 6 (2004) ప్రకారం ప్రతి వినియోగదారుడు గత ఏడాది వినియోగించిన రెండు నెలల సగటు విద్యుత్ వినియోగ యూనిట్లకు సమానంగా సెక్యూరిటీ డిపాజిట్‌ను విద్యుత్ సంస్థ నిల్వ వుంచాలనే నిబంధన మేరకు వసూలు చేస్తున్నట్లు సీఎండీ చెబుతున్నారు. ఈఆర్‌సీ ఇచ్చిన రెగ్యులేషన్ 6(2) (సి) ప్రకారం ఇది వసూలు చేయడానికి కూడా అధికారులు 30 రోజుల ముందు నోటీసు జారీ చేయాలి. కానీ, తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టిఎస్ఇఆర్‌సి) రెగ్యులేషన్ నెంబర్ 6 (2004) ఉటంకిస్తూ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌పిడిసిఎల్) పరిధి 14 జిల్లాల్లో అడిషనల్ కన్సప్షన్ డిపాజిట్ (ఎసిడి) వసూలు చేస్తున్నారు. అయితే విద్యుత్ చట్టంలో, ఇఆర్‌సి రెగ్యులేషన్‌లో ఎక్కడా అడిషనల్ కన్సప్షన్ డిపాజిట్ (ఎసిడి) ప్రస్తావన కనపడదు. కేవలం సెక్యూరిటీ డిపాజిట్ (ఎస్‌డి), అడిషనల్ సెక్యూరిటీ డిపాజిట్ (ఎఎస్‌డి) పదాలు కనిపిస్తాయి. ఇందుకు భిన్నంగా ఎసిడి పేరిట ఎన్‌పిడిసిఎల్ ప్రతి వినియోగదారుడు గత ఏడాది వినియోగించిన రెండు నెలల విద్యుత్ వినియోగ యూనిట్లకు సమానంగా సెక్యూరిటీ డిపాజిట్‌ను విద్యుత్ సంస్థ వద్ద నిల్వ వుంచాలని సిఎండి క్రిస్టల్ క్లియర్‌గా చెబుతున్నారు. ఈ ఎసిడిల బాదుడుతో ఇంటి యజమానికి, అద్దెకున్నవాళ్ల మధ్య వివాదాలు ఉత్పన్నమయ్యాయి.

సీఎం మెప్పు కోసమే సీఎండీ తాపత్రయం..

ఎన్‌పీడీసీఎల్ సీఎండీ గోపాల్‌రావు తన పదవీకాలాన్ని మళ్లీ పొడిగించుకోవడానికి ప్రగతి సాధించినట్లు చెప్పుకోవడానికే ఏసీడీ వసూలు చేస్తున్నట్లు విమర్శలొస్తున్నాయి. గతేడాది డిస్కమ్‌లలో డెవలప్‌మెంట్ ఛార్జీల పేరిట వసూలు చేసిన విషయం విదితమే. దక్షిణ మండలంలో 1 కిలోవాట్‌కు కేవలం రూ.600 మాత్రమే వసూలు చేశారు. ఎన్‌పిడిసిఎల్‌లో గత ఏడాది డెవలప్‌మెంట్ ఛార్జీల పేరిట 1 కిలోవాట్‌కు రూ.1,200 వసూలు చేశారు. ఎవరి మెప్పు పొందడానికి ఈ విధంగా చేశారో సమాధానం చెప్పాల్సినవసరం అధికారులపై ఉంది. ఎసిడిని యేటా రూ.200-రూ.300 వసూలు చేస్తే బాగుండేదని, ఇందుకు భిన్నంగా ఒకేదఫా పెద్ద మొత్తంలో ఎసిడి వసూలు చేయడం వినియోగదారులపై తీవ్ర భారం పడిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా వుంటే ఎసిడిని చెల్లించని వినియోగదారులపై వడ్డీ వేయొద్దని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. ఈఆర్‌సీ మార్గదర్శక సూత్రాలను సిఎండినే ఉల్లంఘిస్తున్నారన్న విమర్శలున్నాయి.

సదరన్ డిస్ట్రిబ్యూషన్‌కు వర్తించదా..?

విద్యుత్ నియంత్రణ మండలి రెగ్యులేషన్ 6 సదరన్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌కు వర్తించదా ? కేవలం ఎన్‌పిడిసిఎల్‌కు మాత్రమే ఎందుకు వర్తించాలి ? అన్న ప్రశ్నకు సమాధానం లేదు. ఎస్‌పిడిసిఎల్‌లో ఎసిడి వసూలు చేయడం లేదు. మరీ ఎన్‌పిడిసిఎల్‌లోనే ఎందుకు వసూలు చేస్తున్నారంటే దానికి సమాధానం లేదు. రెగ్యు లేషన్ 6 ప్రకారం డిస్కంలు రెండు, మూడు నెల ల విద్యుత్ వినియోగానికి సరిపడా బిల్లును డి స్కంల వద్ద సెక్యూరిటీ డిపాజిట్‌గా (ఎస్‌డి)గా ఉంచాలి. డిస్కమ్‌లు రెండు, మూడు విడతల్లో ఈ మొత్తాన్ని వసూలు చేయాల్సి వుంది. ఇందుకు విరుద్ధంగా ఎన్‌పిడిసిఎల్ అధికారులు ఒకేదఫా వసూలు చేస్తున్నారు. ఏసీడీలపై అధికారులు కనీసమాత్రంగా అవగాహన కల్పించడంలో విఫలమయ్యారు.




మేడారం మినీ జాతర @2వరోజు

- భారీగా తరలొస్తున్న సందర్శకులు
- క్యూలైన్ల ద్వారా దర్శనాలు...
- లోటుపాట్లు లేకుండా నిరంతరం సేవలు...

నవతెలంగాణ -తాడ్వాయి





ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుపొందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా మినీ జాతర వైభవం కన్నులపండువగా కొనసాగుతోంది. మినీ మేడారం జాతరకు రెండవ రోజు గురువారం కూడా సందర్శకులు అధిక సంఖ్యలో తరలొచ్చారు. తెలంగాణ రాష్ట్రం నుండి కాకుండా, సరిహద్దు రాష్ట్రాల నుండి వస్తుండడంతో మేడారం ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. జంపన్న వాగు వద్ద స్నానాలు ఆచరించి గద్దెల వద్దకు చేరుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈసారి మేడారం మినీ జాతరకు ఎన్నడూ లేని విధంగా ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఓ ఎస్ డి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీసులు వినూత్న రీతిలో క్యూ లైన్‌లలో దర్శనాలు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. గద్దెల వద్ద తొక్కిసలాట జరగకుండా నిఘా పెడుతున్నారు. రెండు క్యూ లైన్ ల ద్వారా గద్దెల వద్దకు చేరుస్తున్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రతి ఒక్కరూ దర్శనం చేసుకునేలా కృషి చేస్తున్నారు. గతంలో గద్దెల వద్ద లాక్ వేసి బయటనుండే దర్శనాలు చేయించేవారు. ఈ సారి ప్రతి ఒక్కరు గద్దెపైకి వెళ్లి దర్శనం చేసుకునేలా చర్యలు చేపట్టారు. గతంలోని మేడారం, మినీ మేడారం జాతరలో దొంగతనాలు జరగడం పరిపాటిగా ఉండేది. ఈసారి మినీ జాతరకు ఎస్పీ గౌస్ ఆలం, ఓ ఎస్ డి అశోక్ కుమార్ ల ఆధ్వర్యంలో సీఐ వంగ శంకర్, స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తుగానే గద్దెల ప్రాంగణంలోని ఎండోమెంట్ ఆవరణలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేసి గద్దెల ప్రాంగణంలో, ఎక్కువగా ఉండే ప్రదేశాలలో మఫ్టీలో పోలీసులను ఉంచారు. నెల రోజుల ముందుగానే గతంలో దొంగతనాలు చేసిన వారి ఫోటోలను వాట్సప్ గ్రూపుల ద్వారా షేర్ చేసి ఎక్కడ కనబడితే అక్కడ అదుపులోకి తీసుకుంటున్నారు. నెల ముందు ప్రీ జాతరలో వచ్చిన ఆదిలాబాద్ ఏరియా కు సంబంధించిన దొంగలను పట్టుకుని కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఇలా ముందస్తుగానే కట్టు దిట్టైనా భద్రతా చర్యలు చేపట్టి దొంగతనం జరగకుండా కృషి చేశారు. మినీ మేడారం జాతరలో జంపన్న వాగు, వాగు బయట, గద్దెల వెనుక మరోచోట నాలుగు తప్పిపోయిన వ్యక్తుల శిబిరాలను ఏర్పాటు చేశారు. వీటిని ప్రతిరోజు జీసీడీఓ(గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్) పెనక సుగుణ అక్కడనే ఉండి పరిశీలిస్తూ తప్పిపోయిన వ్యక్తుల ఆచూకీ వివరాలు తెలియపరుస్తున్నారు. తప్పిపోయిన భక్తులకు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబాలకు పంపిస్తున్నారు.

కన్నెపల్లిలో కొనసాగుతున్న రద్దీ

సమ్మక్క వనదేవత కూతురు అయిన సారలమ్మ వనదేవత పుట్టిన ఊరు కన్నెపెల్లి లో సందర్శకుల రద్దీ కొనసాగుతోంది. సార్లమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య ఆధ్వర్యంలో రెండవ రోజు కూడా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సందర్శకులకు పూజారులు సకల సౌకర్యాలు కల్పించారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు నిరాశ

- కాళేశ్వరానికి జాతీయ హెూదా ఏదీ ?
- ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలనుకోవడం సిగ్గు చేటు
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు నిరాశ మిగిలిందని, అదాని అంబానీల బడ్జెట్ గానే కనబడుతున్నదని, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరానికి జాతీయ హెూదా ఏదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ చివరి బడ్జెట్ తెలంగాణ ప్రజలందరికీ నిరాశ, వెనక్కి నెట్టివేయబడిందన్నారు. తెలంగాణకు జాతీయ రహదారులు భారీగా ఇచ్చాం అని గొప్పలకు పోతున్న వారు ఏం సమాధానం చెప్తారని నిలదీశారు. బడ్జెట్ లో తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ లేదు, నర్సింగ్ కాలేజీ లేదు,నవోదయ స్కూల్స్ ఊసే లేదన్నారు. రైల్వే లైన్లు లేవు అన్నింటా తెలంగాణపై బీజేపీ మోడీ ప్రభుత్వం వివక్ష ప్రదర్శించిందని మండిపడ్డారు. ఈ బడ్జెట్ కేటాయింపులతో విభజన హామీలు గిరిజన యూనివర్సిటీ ,బయ్యారం ఒక ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ లాంటివి విస్మరించిందని అన్నారు. తెలంగాణ బీజేపీ నేతలు జబ్బలు చరుచుకోడం మానేసి కేటాయింపుల్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. తెలంగాణకు ఏ రూపేన లబ్ది చేకూర్చని బడ్జెట్ ఒక్క గుజరాత్‌కు మాత్రం కావాల్సినన్ని నిధులను తరలించుకుపోయారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌తో బీజేపీ నాయకులు తెలంగాణ ప్రాంతంలో తిరిగే నైతిక హక్కు కోల్పోయారన్నారు. ఇప్పటికైనా విభజన హామీలు నెరవేర్చడంతోపాటు ఆల్ ఇండియా ట్రైబల్‌కు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకరావాలని సూచించారు. జాతీయ పార్టీలో అధ్యక్షుడిగా చెప్పుకునే బండి సంజయ్, కేంద్రంలో మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి తెలంగాణ ప్రజానికాన్ని వ్యతిరేఖించేలా ఉన్న బడ్జెట్లపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తలాతోక లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. పార్లమెంట్‌లో సంఖ్యా బలం ఉండి కూడా ఏనాడైనా ప్రతిపక్ష పాత్ర అయినా పోషించారా అని ప్రశ్నించారు. రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించి నిరసన తెలిపే సమయంలో పోరాటం చేసే శక్తి లేకున్నా.. కనీసం బీఆర్ఎస్ పార్టీతోనైనా కలిసి రావాలని సూచించారు. బీజేపీ, టీఆర్ఎస్ ఒకేటనని రేవంత్ అనడం హస్యస్పదంగా ఉందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకట రాణి సిద్ధు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, సీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, టి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, కౌన్సిలర్లు బద్ది సమ్మయ్య, శిరుప అనిల్, జక్కం రవి కుమార్, ముంజల రవీందర్, ధారా పూలమ్మ చల్ల రేణుక, పిల్లలమర్రి శారద నారాయణ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు జాతర సాంబమూర్తి పైడిపల్లి రమేష్ గడ్డం కుమార్ రెడ్డి, గణపురం సిసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, కౌన్సిలర్లు ఇరువై అనిల్, హరీష్రెడ్డి, రవికుమార్, పూలమ్మ, నాయకులు పాల్గొన్నారు.



రోజుకు 2.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలి

- సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ శ్రీధర్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

ఇకపై రోజుకు 2.3లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలని సింగరేణి సంస్థ సీ అండ్ అండి నడిమెట్ల శ్రీధర్ అన్ని ఏరియాల జీఎంలు, డైరెక్టర్లను ఆదేశించారు. గురువారం సింగరేణి భవన్ నుండి డైరెక్టర్లతో కలిసి అన్ని ఏరియాల జీఎంలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ 2023-24 లో 750 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఉత్పత్తితోపాటు ఓవర్ బర్డెన్ వెలికితీత కూడా 17 లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఇదే స్థాయిలో బొగ్గు ఉత్పత్తి, రవాణాను వర్షాకాలం ప్రారంభం వరకు కొనసాగించాలన్నారు. వచ్చే ఏడాది ఒడిస్సా రాష్ట్రంలోని నైని, కొత్తగూడెం ఏరియాలో వీకే ఓపెన్ కాస్ట్ నుంచి కనీసం 80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని తద్వారా పన్నెండు శాతం వద్ధితో 750 లక్షల టన్నుల వార్షిక లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. కొత్తగూడెం ఏరియా ఉత్పత్తిలో అగ్రగామిగా ఉందని, భూపాలపల్లి ఏరియా పనితీరు మెరుగుపరుచుకోవాల్సి ఉందన్నారు. కొత్త ప్రాజెక్టుల విస్తరణకు భూసేకరణలో అన్ని ఏరియాలో జీఎంలు, డైరెక్టర్లు నిరంతరం జిల్లా కలెక్టర్లను, ప్రభుత్వ అధికారులను కలుస్తూ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు. ప్రస్తుతం సింగరేణి వ్యాప్తంగా సగటున రోజుకు 2.21 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్నామని ఇకపై అన్ని ఏరియాల గనులు కలిసి రోజుకు మరో 9 వేల టన్నుల సమకూర్చుకోగలిగితే రోజువారి లక్షలని తద్వారా వార్షిక లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. అన్ని ఏరియాలో జీఎంలు ఓవర్ బర్డెన్ తొలగింపు, బొగ్గు రవాణాలకు సంబంధించిన కాంట్రాక్టర్లతో నిత్యం సమావేశాలు నిర్వహించి నిర్దేశిత లక్షల సాధించేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. రానున్న కాలంలో చేపట్టిన ప్రతి ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని రకాల టెండర్లు, తదితర ప్రక్రియలు అన్ని మూడు నెలల ముందుగానే పూర్తిచేయాలని అన్నారు. సంస్థలో సుదీర్ఘ సేవలందించి ఇటీవల పదవీ విరమణ పొందిన ఎస్. చంద్రశేఖర్ డైరెక్టర్(ఆపరేషన్స్, పా) సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ఎన్. బలరాం, డి సత్యనారాయణ రావు ఎస్ వి కే శ్రీనివాస్ లు, ఉన్నతాధికారులు, కార్పొరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

పట్టాలు అందే వరకు పోరాటం ఆగదు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి



గుడిసె వాసులకు పట్టాలు అందే వరకు పోరాటం ఆగదని, పేద ప్రజలకు అండగా ఎర్రజెండా ఉంటుందని, ఆందోళన చెంద వద్దని భయభ్రాంతులకు గురికా వద్దని సిబిఐ ఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువు సర్వే నంబర్ 280, 283, 284, 285 లలో సుమారు 24 ఎకరాల శిఖం భూమిలో ఏడు రోజులుగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గుడిసెలు వేయడం జరిగింది. సుమారు 1500కు పైగా గుడిసెలు వెలిశాయి. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన గుడిసె వాసుల సమావేశానికి బందు సాయిలు హాజరై మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువు భూములకు సంబంధించిన 1970 - 2022 వరకు రికార్డులు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. చెరువుకు గండి కొట్టిన దొంగ ఎవరని ప్రశ్నించారు. బడా బాబులకు ఈ భూములను కట్టెపెట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజా ప్రతినిధులు పోలీసులు సింగరేణి అధికారులు ప్రజాసంఘాల నాయకులు చెప్పే మాటలు విని గుడిసె వాసులు భయభ్రాంతులకు గురికా వద్దన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు దక్కే వరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గతంలో ఎర్ర జెండా నీడలో చాలాచోట్ల పేదలు పోరాడి.. ఇండ్ల స్థలాలు సాధించుకున్నారని గుర్తుచేశారు. స్థలం ఉన్న ప్రతి ఒక్కరికీ ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5లక్షలు ఇస్తామని ఎన్నికలప్పుడు చెప్పి.. ఇప్పుడేమో మూడు లక్షల్లే ఇస్తామనడం సరైంది కాదన్నారు. స్థలం ఉన్న ప్రతి ఒక్కరికీ రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సొంత ఇండ్లు లేక అసంఘటిత కార్మికులు, పేదలు, మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 58 జీవో ప్రకారం 120 గజాల్లోపు ఉన్న ఇండ్ల స్థలాలను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని సూచించారు. లేదంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు ఫిబ్రవరి 3న మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా చేసి వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. అయినా ప్రభుత్వం స్పందించకుంటే 9న ఇందిరాపార్కు వద్ద ధర్నా చేపడతామన్నారు. గుడిసెకోమనిషి...బండికో 30 మంది చొప్పున చలో హైదరాబాద్ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కాంపెటి రాజన్న, చెన్నూరి రమేష్, పొలం రాజేందర్, దమేర కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు డబ్బా రాజన్న,అతుకురి శ్రీకాంత్, పొలం చిన్న రాజేందర్, సకినాల మల్లయ్య, గుర్రం దేవందర్ పార్టీ నాయకులు బొడ్డు కిషోర్, బొడ్డు స్మరన్, రిత్విక్, విజయ్, మహేందర్, సంపత్, రాజు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక కేంద్ర బడ్జెట్ : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-జనగామ



కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక బడ్జెట్ను ప్రవేశపెట్టిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఇమ్మడి అబ్బాస్ విమర్శించారు. గురువారం జనగామ పట్టణంలోని పూసల భవనంలో పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షతన పార్టీ జిల్లా సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా అబ్బాస్ పాల్గొని మాట్లాడారు. 2023-24కు గాను కేంద్ర బడ్జెట్‌ను రు.45,03,097 కోట్లతో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టి పేదలులేని భారత్‌ను ఏర్పాటు చేయడానికి దోహదపడుతుందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ బడ్జెట్‌లో దారిద్ర్య నిర్మూలనకు ఉపయోగపడే పథకాలతో పాటు, ఉత్పత్తి రంగానికి దోహదపడే కేటాయింపులు జరగలేదని అన్నారు. తక్షణమే బడ్జెట్‌లో సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల పరిహారం, స్థానిక సంస్థల నిధులు, మున్సిపాలిటీలకు ఇచ్చే నిధులు, ఉన్నత విద్య, ఆరోగ్యం తదితర రంగాలకు కేంద్రం నుండి రావాల్సిన నిధుల్లో రాష్ట్రానికి కోత పెట్టారని అన్నారు. రాష్ట్రంలో సాగునీటి వనరులకు నిధులు ఇవ్వాలని కోరినప్పటికీ నిరాకరించిందని తెలిపారు. రాష్ట్రానికి మంజూరు చేసిన రైల్వేలైన్లకు నిధుల కేటాయింపు తగ్గించారని అన్నారు. ఈ బడ్జెట్‌లో రు.10, 79,971 కోట్లు (24శాతం) వడ్డీలకిందనే చెల్లిస్తున్నారని, స్వదేశీ, విదేశీ అప్పులు కలిసి రు.137లక్షల కోట్లకు చేరుకున్నట్లు ఎకనమిక్ సర్వే తెలుపుతున్నదన్నారు. 2025నాటికి 5ట్రిలియన్ డాలర్ల దేశ స్థూల ఉత్పత్తిని సాధిస్తామని మోడీ అనేక సార్లు ప్రకటించారని, ఈ స్థితిలో దేశాభివద్ధి ఎలా సాధ్యం అవుతుందని ప్రశ్నించారు. ఉపాధిహామీకి 2022-23లో 89, 400 కోట్లు కేటాయించగా, ఈ బడ్జెట్‌లో 2023-24కు 60,000 కోట్లకే పరిమితం చేశారన్నారు. గ్యాస్‌పై సబ్సిడీని తగ్గించారని, ఆకలి సూచికలో భారతదేశం 191 దేశాల్లో 140వ స్థానాన్ని ఆక్రమించిందన్నారు. విద్యలో 33వ స్థానం, ఆరోగ్యంలో 66వ స్థానం ఉన్న దేశం అభివద్ధి కావడానికి ప్రస్తుత బడ్జెట్ సహకరిస్తుందా అని విమర్శించారు. కార్పొరేట్లకు మాత్రం ఎన్.పి.ఏల పేరుతో రూ.12లక్షల కోట్లు రుణాలు రద్దు చేశారన్నారు. కరోనా సందర్భంగా గ్రామాలకు తిరిగి వచ్చిన వలస కార్మికులకు ఉపాధి కల్పించడంలో విఫలమైందన్నారు. ఇది పేదల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన బడ్జెట్ కాదని బడా కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాసె బడ్జెట్‌గా అభివర్ణించారు. కార్పొరేట్ మతోన్మాద రాజకీయాలతో ప్రజలను విచ్చినం చేస్తున్న బీజేపీ ఓటమితోనే బెటర్ ఇండియా సాధ్యమవుతుందని అన్నారు. ప్రజల సొత్తును లూటీ చేసిన అదానీ తాలుకు ఆస్తులను కేంద్ర ప్రభుత్వం తక్షణం సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అనేక ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రమాదంలో పడ్డాయన్నారు. దేశ వ్యాప్తంగా ఆర్ఎస్ఎస్, బిజెపిలు విద్వేష రాజకీయాలకు పాల్పడుతున్నాయని చెప్పారు. ఎర్రజెండా, వామపక్షాలు మాత్రమే ప్రజాస్వామ్యాన్ని, పౌరహక్కులను, మైనార్టీ ప్రజల హక్కులను కాపాడగలవని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య, ఎదునూరి వెంకట్రాజం, సాంబరాజు యాదగిరి,, రాపర్తి సోమయ్య, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు పోత్కనూరి ఉపేందర్, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, బెల్లంకొండ వేంకటేష్, ఎండి. అజారోద్దీన్, చిట్యాల సోమన్న, ఎండి. షబానా, మండల కార్యదర్శులు మహేందర్, సారయ్య, పార్టీ ఆఫీస్ కార్యదర్శి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ఇండ్ల స్థలాల రద్దుపై జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు

- కాంగ్రెస్ నేత గండ్ర సత్యనారాయణరావు మద్దతు

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి మెయిన్ రోడ్డు ముందు 2013లో 47 మంది జర్నలిస్టులకు కేటాయించిన ప్లాట్లను జిల్లా కలెక్టర్ రద్దు చేయడం పట్ల స్థానిక జర్నలిస్టులు గురువారం నుండి రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. పీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు మద్దతు తెలిపి మాట్లాడుతూ.. ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్య ధోరణి గా వ్యవహరిస్తుందని అన్నారు. వారికి కేటాయించిన స్థలాల్లో ఇంటి నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకోవడం సరైనది కాదన్నారు. జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే బాధ్యత వహించాలన్నారు. గతంలో ఇచ్చిన స్థలాలను ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని, లేదంటే దశల వారిగా ఆందోళన పోరాటాలను రాష్ట్ర వ్యాప్తంగా ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, నర్సయ్య, శ్రీనివాస్, రమేష్, చెందు, నరేంద్రర్, వంశీ, ఎడ్ల సంతోష్, రవీందర్, సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవన్, శ్రీనివాస్, పిపాల రాజేందర్, మహేందర్, రజనీకాంత్, రంజిత్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్స్‌కు కనీస వేతనాలు అమల్జేయాలి

- ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షులు రత్నం నీలాదేవి
- ఉపాధ్యక్షులు రవి గౌడ్

నవతెలంగాణ - ములుగు



క్షేత్రస్థాయిలో అందరికీ అన్ని రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు పారితోషకాల విధానాన్ని తక్షణమే రద్దుచేసి కనీస వేతనాలు అమలు చేయాలని ఆశా యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ)ఆధ్వర్యంలో నిరసనల్లో భాగంగా జిల్లాలో 15 పీహెచ్‌సీల ఎదుట ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలో గాంధీచౌక్ సెంటర్‌లో రాయినిగూడెం పీహెచ్‌సీ పరిధి ఆశాలు సరిత అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హాజరై మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకులేని పారితోషికాల పద్ధతి ఆశాలకు ఎందుకని ప్రశ్నించారు. అనారోగ్యం పాలైతే వారి కుటుంబాలు ఆగమాగం అవుతున్నాయని అన్నారు. తక్షణమే ఆశా లకు హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఏరియా హాస్పిటల్ లో బోజ నసదుపాయం ఏర్పాటు చేయాలని కోరారు. ఏరియా హాస్పిటల్ వరకు బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని, పెండింగ్ ఆరు నెలల పీఆర్సీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ఆశాలను సెకండ్ ఏఎన్ఎంగా తీసుకోవాలని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఆశాల సమస్యలు పరిష్కారం కాకుంటే మరో 106రోజుల సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా అదనంగా టీఏ, డీఎలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లాలో కంటి వెలుగు ప్రోగ్రాంకు వెళ్తూ యాక్సిడెంట్ అయి మృతిచెందని ఆశావర్కర్ ఉజ్వల కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, పిల్లల చదువులకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రావ్య నాగమణి,చంద్రవని, సరిత, రాజ్యలక్ష్మి, పాప, సరిత,నాగమణి, సత్యవతి సంధ్య పద్మ,జోష్ణ స్వాతి,కవిత,మల్లిక, పద్మజ, రమా దేవి, నసీమ సరిత,సాంబ లక్ష్మి, సుమలత,లతో పాటు జిల్లా వ్యాప్తంగా 400 మంది ఆశాలు పాల్గొన్నారు.


సీపీఎస్ ఉద్యోగ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - ములుగు



తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగ సంఘం 2023 జిల్లా క్యాలెండర్ ను జిల్లా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జిల్లా పరిషత్ సీఈవో ప్రసూనా రాణి, సిపిఎస్ ఉద్యోగ సంఘ ములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్,టిఈఏ జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, టిఎస్పిపిఎస్ఈయు జిల్లా గౌరవ అధ్యక్షులు మడుగూరి నాగేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షులు వినీత్,ఉపాధ్యక్షులు దిలీప్,ఈసీ మెంబర్ కిషోర్, కిర్మాని తదితరులు పాల్గొన్నారు.





నూతన తహసీల్దార్ శంకర్‌కు సన్మానం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన శంకర్‌ను గురువారం బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామశాఖ అధ్యక్షులు మల్లారెడ్డి, యువ నాయకులు సమ్మయ్య, రవితేజ, రంజిత్, రాకేష్, అభిషేక్, వీరయ్య, లడ్డు, తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజు లేఖరి కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభం



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో బండి మధు ఏర్పాటు చేసిన సమ్మక్క సారలమ్మ దస్తావేజు లేఖరి కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి, కొంగరీ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమగా విలసిల్లాలన్నదే..

- ములుగు జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమగా విలసిల్లాలన్నదే ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం ఉద్దేశమని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో యువతకు అవగాహన సదస్సు నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. అభివృద్ధి చెందుతున్న ములుగు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ చదువుకున్న యువత పారిశ్రామిక రంగంలో రాణించాలనే ఉద్దేశంతో పథకం ప్రవేశపెట్టారన్నారు. పలు చిన్న తరహా సేవా, పారిశ్రామిక కార్యకలాపాలు ఏర్పాటుకు అనువుగా జిల్లా ఉందన్నారు. పీఎంఈజీపీ ద్వారా విస్తృతంగా ఏర్పరుచుకొని ప్రభుత్వ రాయితీలు ఉపయోగించుకొని ఉపాధి పొందాలన్నారు. జిల్లా యంత్రాంగం వివిధ బ్యాంకు ల ద్వారా రుణాలు అందించడానికి పలు కార్యక్రమాలు రూపొం దించినట్లు తెలిపారు. అనంతరం ఐటీడీఏ పీఓ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో పీఎంఈజిపి ద్వారా అనేక పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. జిల్లాలో గృహ నిర్మాణ రంగం, టూరిజం, డిజిటల్ ఇండియా మోడల్ ఇతర సేవా రంగంలో యూనిట్ల ఏర్పాటుకు అనేక అవకాశాలు ఉన్నాయన్నరు. వీటిని ఎంచుకుని ఉపాధి పొందాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఈ పథకానికి అర్హులని అన్నారు. తయారీ రంగ పరి శ్రమలకు రూ. 50 లక్షల లోపు, సేవా రంగానికి రూ.20 లక్షల లోపు పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. పరిశ్రమల రుణాన్ని 3 నుంచి 7 ఏళ్ల లోపు లబ్ధిదారుడు చెల్లించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 100 మంది నిరుద్యోగ యువతకు "మోడల్ సియస్సీ డిజిటల్ సేవా కేంద్రాలకు" అనుమతులు మంజూరు చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్, పీఎంఈజీపీ జిల్లా నోడల్ అధికారులు అశోక్ కుమార్, రాజేష్ కుమార్, ఏపిడి శ్రీనివాస్, బీసీ కార్పొరేషన్ డీఓ లక్ష్మణ్, డీపీఎం సతీష్. ఏపీఎం రవి, మోడల్ సిఎస్‌సీ ప్రాజెక్ట్ ఇంచార్జ్ బేతోజు హరికృష్ణకుమార్ ప్రజా ప్రతినిధులు, ఔత్సాహికులు, అధికారులు పాల్గొన్నారు.



భూసేకరణ పరిహారం పంపిణీకి చర్యలు

- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

అర్హులైన వారికి భూసేకరణ పరిహారం అందేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో సీఎంఓ ఇరిగేషన్‌శాఖ ఓఎస్‌డి మనోహర్, కాళేశ్వరం ఈఎన్ సీ నల్ల వెంకటేశ్వర్లు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధి 100 మీటర్ల ఎఫ్ఆర్ఎల్ లెవల్ మేర భూ సేకరణ ప్రక్రియ చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో 455 ఎకరాల 22 గుంటల మేరకు భూమి సేకరించాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వ భూమి మినహాయించి, ప్రైవేట్ వ్యక్తుల నుంచి సేకరించాల్సిన భూముల వివరాల పై చర్చించామనానరు. ప్రజలకు అవగాహన కల్పించి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ భూమి కి సైతం కొంత మంది పరిహారం కోరుతున్నారని, వాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వరాదని తెలిపారు. భూ నిర్వాసితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు కాళేశ్వరం ప్రాజెక్టు కింద సేకరించిన భూ వివరాలు వెంటనే ప్రభుత్వం పేరు పై మ్యుటేషన్ పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో ప్రభుత్వ సేకరించిన భూమి హద్దులు నిర్దేశించాలని, ఖాళీ స్థలాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. భూ సేకరణ సమయంలో కొంత మంది డబుల్ పేమెంట్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని, ఇప్పటికే పరిహారం అందినప్పటికి మరోసారి చేసుకున్న దరఖాస్తులు తిరస్కరించాలని అన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ స్వర్ణలత , ఆర్‌డిఓ శ్రీనివాస్, నీటి పారుదల ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి పట్టణంలో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు 27వ వార్డ్ కౌన్సిలర్ బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి అన్నారు. గురువారం 27వ వార్డు లో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆదేశాలనుసారంగా పట్టణం లో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువల కోసం రూ.2కోట్ల62 లక్షలతో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో చెప్పిన విధంగానే భూపాలపల్లి ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ మాట నిలబెట్టుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో వార్డుల అభివద్ధిపై ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పైడిపల్లి రమేష్, మాడ హరీష్ రెడ్డి, ఆకుదారి రాయమల్లు, వాసాల రవి, కొత్త కిరణ్, తిరుపతి, నాగరాజు, అనిల్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాలకు టీకాలు



నవతెలంగాణ- మహదేవపూర్

మహాదేవపూర్ మండలం రాపల్లికోట గ్రామంలో గురువారం మూగజీ వాలకు బ్రో సెల్లా టీకాలు పశు వైద్యాధికారి మల్లేష్ ఆధ్వర్యంలో వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కే రాజక్క సమ్మయ్య, గోపాలమిత్ర రాజబాబు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి శోభాయాత్ర

- పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



నవతెలంగాణ-టేకుమట్ల

మండల కేంద్రంలో బుధవారం నుంచి బొడ్రాయి పున ప్రతిష్ట కార్యక్రమాలు ప్రారంభం కాగా గురువారం స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, మాజీ స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామ ప్రజలందరూ ఈ పండుగను జరుపుకోవాలని. గ్రామాల్లో ఎలాంటి తగాదాలకు పోకుండా శాంతి యుతంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి రూ.80000, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి రూ.25 వేలు విరాళంగా అందజేశారు. మండలంలోని రామకిష్టాపూర్ టీ గ్రామంలో నేటి నుండి జరగబోయే బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి తన వంతు సహాయంగా ఎమ్మెల్యే గండ్ర రూ.80 వేలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం మండలంలోని వెలిశాల గ్రామంలో శివాలయ పునరుద్ధరణ, నూతనంగా ఏర్పాటు చేసిన రామాలయ ప్రారంభంలో ఇరువురు నేతలు పాల్గొని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే గండ్ర రూ.లక్ష ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ ఐలయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి , సర్పంచులు పొలాల సరోత్తం రెడ్డి, చింతలపల్లి విజయ స్వామిరావు, గునిగంటి మహేందర్, ఎంపీటీసీ ఆది సునిత రఘు, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కత్తి సంపత్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పట్టింపేదీ ?

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలకులకు ప్రజా సమస్యలపై పట్టింపులేదని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఆయన చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో యాత్ర గురువారం ఎనిమిదో రోజుకు చేరుకుంది. ముందుగా కేటీకే ఓసీ - 2 లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐఎన్టియుసి సింగరేణి కార్మికుల గేట్ మీటింగ్ లో పాల్గొని మాటాడారు. అనంతరం భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో పుల్లూరి రామయ్యపల్లి, మహబూబ్‌పల్లి, పిల్లోనిపల్లి, గండ్రపల్లి, కుందూరు పల్లి, మంజూర్ నగర్, 1000 క్వార్టర్స్ వరకు యాత్ర సాగింది. యాత్ర సాగే క్రమంలో పలు కాలనీలల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం పలు సభల్లో గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం లేదని విమర్శించారు. రైతులకు రుణమాఫీ, అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని, ధరణి, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఎత్తివేసి ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నయని అన్నారు. ఇప్పటికైనా, ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేసి స్థానికంగా పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సీఎం కుటుంబ పాలన కొనసాగిస్తున్నాడని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. పేద ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు. పార్టీ నాయకులు బుర్ర కొమురయ్య, జోగు బుచ్చయ్య, పసునూటిరాజేందర్, బుర్ర చంద్రయ్య, గురిజాల రవి, నగావత్ నాను, రాజేందర్, 16వ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీను, అంబాల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, హైమద్, రాజసమ్మయ్య, ఆంజనేయులు, అభి, రాజు, బుర్ర కార్తీక్, శివరాం, ఉడుత మహేందర్, తోట రంజిత్, నగునూరి రజినీకాంత్, చరణ్, కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాగులమ్మ దినదినాభివృద్ధి : పెద్దపల్లి జెడ్పీ చైర్మెన్



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ గ్రామ పరిధి అటవీ ప్రాంతంలో వెలసిన కోయకుంట్ల నాగులమ్మ తల్లిని దర్శించుకోవడానికి సందర్శకులు పోటెత్తడంతో ఆలయం డినదినాభివృద్ధి చెందుతోందని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మదుకర్ అన్నారు. రెండు రోజులుగా నాగులమ్మ జాతర ప్రారంభ నేపథ్యంలో గురువారం నాగులమ్మ తల్లిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంథని నియోజకవర్గ ప్రజలు ఎల్లవేళలా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. నాగులమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆలయ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాశ్ రావు, బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, సందర్శకులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కారించి పట్టాలు పంపిణీ చేయాలి

- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, సర్పంచులు



నవతెలంగాణ - ములుగు

మండలంలోని రామచంద్రపూర్ శివారు ప్రాంతాల్లో ఉన్న భూపాల్ నగర్, శివ తండా, ముద్దునూరు తండా, గుర్తురు తండా, కోడిశల కుంట, దేవా నగర్,శ్రీ నగర్, రామచంద్ర పూర్ గ్రామాల భూ సమస్యలు పరిష్కరించి పట్టాలు ఇవ్వాలని ప్రాంత సర్పంచ్‌లు జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్యను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. రామచంద్ర పూర్ పరిధిలో రైతుల వ్యవసాయ భూములకు పట్టాలు కాకపోవడంతో పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఫలితం లేదన్నారు. దీంతో రైతులు చాలా నష్టపోయారని వాపోయారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గతంలో రామచంద్ర పూర్ శివారు ప్రాంతాల్లో భూముల సమస్య పై ప్రభుత్వానికి నివేదిక తయారు చేసి పంపినా అనివార్య కారణాల వల్ల జాప్యం కలిగినప్పటికీ ప్రభుత్వం దృష్టికి మళ్ళీ తీసు కువెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్‌ల ఫోరం మండల కన్వీనర్ భూక్యా పాప పవన్‌కుమార్, ముద్దునూరు తండా సర్పంచ్ గూగులోత్ తిరుపతి, కొడిశల కుంట సర్పంచ్ భూక్యా యాకూబ్,దేవ్ నగర్ సర్పంచ్ రామన్న, శ్రీ నగర్ గూగులోత్ రామల్, వారితో పాటు బరిగలోని పల్లె సర్పంచ్ నర్సింగరావు పాల్గొన్నారు.



ప్రజల వద్దకు ఆర్టీసీ : భూపాలపల్లి డిపో మేనేజర్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని బొమ్మపూర్, ఏలికేశ్వర్ సర్పంచ్‌లు పద్మ రవీందర్, ఇమ్మడి శెట్టి మల్లక్క ఆధ్వర్యంలో గురువారం ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంను టీఎస్ఆర్టీసీ భూపాలపల్లి మేనేజర్ ప్రతిమరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతిమరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ప్రజా రవాణా లో 90 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నదన్నారు. భూపాలపల్లి, అంబటి పల్లి, ముకునూర్ రూట్ లో నడిచే బస్‌కు కిలో మీటర్‌కు రూ.50 ఖర్చు వస్తుందని, ఆర్టీసీకి కిలో మీటర్‌కు కేవలం రూ.30 ఆదాయం మాత్రమే వస్తుందని అన్నారు. అయినా గ్రామాల విద్యార్థులు, ప్రజల సౌకర్యార్థం బస్సు నడుస్తున్నదన్నారు. ప్రజలు ప్రైవేట్ వాహనాలు ఎక్క కుండా, బస్సుల్లో సురక్షిత ప్రయాణం చేయాలని అన్నారు. ఆర్టీసీ అందించే వికలాంగుల బస్‌పాస్ లు, విద్యార్థుల బస్సు పాస్‌లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అరి గెల లక్ష్మి, చిటికేసి కిషన్‌రావు, గ్రామస్తులు లోహిత్, మల్టారెడ్డి, బాపురెడ్డి, విద్యా సాగర్, ఆర్టీసీ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి, డిపో సీఆర్సీ చంద్రమౌళి, బొమ్మ పూర్, ఏలికేస్వరం గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-మంగపేట

మండలంలో శనగకుంట గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు బీఆర్ఎస్ మండల అద్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ తెలిపారు. గురువారం బాధిత నివాసాలకు చేరుకుని చెక్కులు అందించారు. జెడ్పీ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జి కుసుమ జగదీష్ చొరవతో మంజూరైన ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను శనగకుంటకు చెందిన చెన్నయ్యకు రూ.23వేల చెక్కును అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మల్లూరు పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ ముకుందం, డైరెక్టర్ తోలెం నరసింహారావు, యర్రంశెట్టి రామకష్ట, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.



ఎర్ర జెండాను వీడని వ్యక్తి పానెం మల్లయ్య : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వాజేడు

దోపిడిదారులకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలిచి తుద వరకు సీపీఐ(ఎం) ఎర్రజెండాను వీడకుండా పని చేసిన వ్యక్తి పార్టీ సీనియర్ నాయకులు పానెం మల్లయ్య అని పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. గురువారం వాజేడు మండలం జగన్నాథ పురం గ్రామంలో నిర్వహించిన మల్లయ్య సంతాప సభలో ఆయన మాట్లాడారు. పానెం మల్లయ్య దశాబ్దాల కాలంగా వాజేడు మండలంలో దోపిడిదారులకు వ్యతిరేకంగా పార్టీ తరుపున పేద ప్రజలకోసం అనేక పోరాటాలు చేశారని అన్నారు. పార్టీ ములుగు జిల్లా కమిటీ తరపున ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి దావూద్, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి, మండల నాయకులు దామోదర్, బచ్చల కష్ణ బాబు, సౌమ్య, రమాదేవి, దేవయ్య,ఎవరెస్టు తదితరులు పాల్గొన్నారు.

నారాయణరెడ్డి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చిర్ర రాజేందర్ కొన్ని రోజుల నుండి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. గురువారం నారాయణరెడ్డి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో సంబంధిత వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చీరల బాపురెడ్డి, డోలి అర్జయ్య , అజ్మీర వేణు తదితరులు పాల్గొన్నారు

ఏఎన్ఎం కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని ఎంపేడు గ్రామానికి చెందిన అనిత మొగుళ్లపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రాఘవరెడ్డి పేట సబ్ సెంటర్‌లో ఏఎన్ఎంగా విధులు నిర్వహించేది. ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందడం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులను గురువారం మొగుళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగరాణి, సిహెచ్‌ఓ వెంకటస్వామి పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు బిక్షపతి, కష్టారెడ్డి, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ముమ్మరంగా వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం చేరుకూరు గ్రామ పరిధిలో 163 జాతీయ రహదారిపై ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో గురువారం వాహనాల తనిఖీలు ముమ్మరంగా నిర్వహించారు. తెలంగాణ, ఛత్తీస్గఢ్ నుండి వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అనుమానితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు, భద్రతా బలగాలు పాల్గొన్నాయి.



డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించాలి

- పెద్దపల్లి జెడ్పీ చైర్మెన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్‌లో డయాలసిస్ కేంద్రాన్ని తొందరగా ప్రారంభించాలని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి,పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ కోరారు. గురువారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భువనేశ్ మిశ్రా ను భూపాల్లి జిల్లా కేంద్రంలో కలిసి విన్నవించారు. వీలైనంత తొందరగా మంథని నియోజకవర్గంలోని పేద ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఆయన వెంట భూపాలపల్లి జిల్లా యువనాయకులు జక్కు రాకేష్ ఉన్నారు.



ఘనంగా మినీ సమ్మక్క-సారలమ్మ జాతర

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అన్నారం కృష్ణరావుపేట, కుదురుపల్లి పెద్దంపేట గ్రామాలలో మినీ సమ్మక్క సారలమ్మ జాతర గురువారం గిరిజన సాంప్రదాయ ప్రకారం ఘనంగా నిర్వహించారు. సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించారు. అలాగే మహాదేవపూర్ మండలం అన్నారం, ఎన్కెపల్లి గ్రామాల్లో మినీ సమ్మక్క సారక్క జాతర సందర్భంగా వనదేవతలకు సర్పంచ్ వేమనూరు రమాదేవి శేఖర్ రెడ్డి ఎంపీటీసీ దుర్గయ్య ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఆయా దేవాలయాలలో పూజారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



దమ్ముంటే ఒక్క కళాశాల తెచ్చి చూపించాలి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట యూత్ నాయకుడు బండ కొషోర్‌రెడ్డి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకు దమ్ముంటే మంథని నియోజవర్గానికి కళాశాలను తెచ్చి చూపించాలని కాంగ్రెస్ యూత్ రాష్ట్ర నాయకుడు బండ కిషోర్ రెడ్డి సవాల్ విసిరారు. గురువారం మండల కేంద్రములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు బుధవారం మహాదేవ్ పూర్ మండలంలో డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు కార్యక్రమంలో మధు మాట్లాడిన తీరు బాగాలేదని, ఆయన వ్యాఖ్యను ఖండిస్తున్నట్లు తెలిపారు. మంథని నియోజకవర్గంలో మండలానికి జూనియర్ కళాశాల, రెండు డిగ్రీ కళాశాలలు, ఐటిఐ పాలిటెక్నిక్ విజ్ఞాన కేంద్రం, జెఎన్టీయూ కళాశాల, హార్టీ కల్చర్ కళాశాల, మోడల్ స్కూళ్ళు, కస్తూర్బా ఆశ్రమ పాఠశాలల ఏర్పాటుకు కృషి చేసిన ఘనత తమ నాయకుడు శ్రీధర్ బాబుదేనని అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎం అభివృద్ధి జరగలేదని మాట్లాడటం సరికాదన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు విద్యార్థులకు ఎం చేయకుండా ఇప్పుడు విమర్శలు చేయడం సరికాదన్నారు. ఎన్నికల సమయం సమీపిస్తున్న నేపథ్యంలో జిమ్మిక్కు రాజకీయాలు చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

ఆదర్శ విద్యార్థి ప్రతిభకు ప్రత్యేక అవార్డు

నవతెలంగాణ- కాటారం

సౌత్ ఇండియాస్థాయి సైన్స్ ఫెయిర్‌లో లై-ఫై టెక్నాలజీతో మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ విద్యార్థి ప్రతిభ చాటి ఇస్రో ద్వారా ప్రత్యేక అవార్డు పొందాడు. జనవరి 27 నుండి 31 వరకు కేరళ రాష్ట్రంలోని త్రిశూర్ లో జరిగిన సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో యశ్వంత్ సత్తా చాటాడు. ఆయన రూపొందించిన ప్రదర్శనకు ఇస్రో ద్వారా ప్రత్యేక అవార్డు లభించింది. యశ్వంత్ కు కేరళ విద్యా , కార్మిక శాఖ మంత్రి జీవన్ కుట్టి, సర్వే, భూ రికార్డుల శాఖ మంత్రి రాజన్, విద్యా శాఖ డైరెక్టర్ జీవన్ బాబు అభినందించి మెమొంటో, ప్రశంస పత్రం, నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. గురువారం యశ్వంత్, గైడ్ టీచర్ బీపీ రావును డీఈఓ రామ్‌కుమార్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, ఎంఈఓ దేవా నాయక్, ఆదర్శ హై స్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, ఆదర్శ హై స్కూల్ కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత తదితరులు అభినందించారు.

జర్నలిస్ట్ మల్లయ్యకు బీఎస్పీ పరామర్శ

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలం జర్నలిస్టు మెండ మల్లయ్య కొన్ని రోజుల క్రితం ప్రమాదాంలో తీవ్రంగా గాయపడ్డారు. గురువారం విషయం తెలుసుకున్న బీఎస్పీ మంథని నియోజకవర్గ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్ బాధితుడి ఇంటికి గవెళ్లి పరామర్శించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో బీఎస్పీ మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్, కొలుగురి రవీందర్ తదితరులు ఉన్నారు





మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-రాయపర్తి

మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్‌నాయకుడు పిరని వెంకన్న తల్లి రోశమ్మ, గౌరి రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండే వారు ఆకాల మరణం చెందడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, మండల పార్టీ నాయకులు పోగులకొండ వేణు, ఐత సుధాకర్, ఐత యాకయ్య, ఐత సంపత్, ఐత మల్లేష్, ఐత మల్లయ్య తదితరులు ఉన్నారు.

త్రోబాల్ క్రీడాకారుడికి చేయూత



నవతెలంగాణ-ఎల్కతుర్తి

గోపాలపూర్ గ్రామానికి చెందిన పెండ్యాల నితీష్ ఇంటర్నేషనల్‌లో త్రోబాల్ ఆడటానికి కర్ణగంటి మంజులారెడ్డి ఆర్థికంగా సహాయం అందించి అండగా నిలిచారు. నిరుపేదైన విద్యార్థి త్రోబాల్లో నేషనల్ లెవెల్ కాకుండా, ఇంటర్నేషనల్ లెవల్‌కు ఎంపిక కావడంతో, ఆర్థికంగా లేకపోవడం వల్ల పరిస్థితిని గమనించిన మంజులారెడ్డి నితీష్ ను సన్మానించి ఆర్థిక సాయం అందజేశారు. తమ మిత్రునికి ఆర్థికసాయం చేయడం పట్ల, సాయి కాంత్, కళ్యాణ్ ,మహేష్, జగదీశ్వర్, రాహుల్,సిరి కృష్ణ, వినయ్, కళ్యాణ్, అజయ్,లు మంజులారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన సిక్తా పట్నాయక్ గురువారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ నీ ఆలయ ఈఓ శేషుభారతి , ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.ముందుగ ఆదిశంకరాచార్యుల వారిని శ్రీ వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో శ్రీ భద్ర కాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం మహా మండపంలో ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఆలయ స్థలపురాణం వివరించి వేదపండితులు, అర్చకులు, వేద విద్యార్థులతో కలసి మహా ఆశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్‌డిఓ వాసుచంద్ర , తహశీల్దార్ రాజకుమార్ తదితరులున్నారు.

విద్యతో పాటు ఆత్మరక్షణ అవసరం

నవతెలంగాణ-హన్మకొండ



విద్యార్థులకు చదువుతో పాటు ఆత్మరక్షణ కూడా అవసరమని గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు అన్నారు. హన్మకొండ న్యూ శాయంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న మహిళల రక్షణకై కరాటే శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు కరాటే శిక్షణ లాంటి స్వీయ రక్షణ శిబిరాలు చాలా అవసరమని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాన్ని అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వాన్ని అలాగే 30 రోజులపాటు శిక్షణ అందిస్తున్న కరాటే మాస్టర్ సిహెచ్ కరుణాకర్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎస్.ఎంస్వామి, సిహెచ్ రవీందర్ రాజు, ఎస్.చంద్రమోహన్, సౌందర్య, ఎస్ఎంసి చైర్మన్ బి రమేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వికలాంగులను విస్మరించిన కేంద్ర బడ్జెట్

నవతెలంగాణ-ఆత్మకూర్

'దివ్యాంగులు' అనే పేరు పెట్టడం మినహా.. వికలాంగులను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పూర్తిగా విస్మరించారని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి జిల్లా నాయకులు పెండేల బిక్షపతి అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత బడ్జెట్‌లో గత ఏడాది కంటే 1శాతం అదనంగా వికలాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించారు. వికలాంగ హక్కుల చట్టం అమలు కోసం గత ఏడాది రూ.240.39 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది రూ.150 కోట్లకు దిగజారింది. ఈ ఏడాది రూ.90 కోట్లు కోత పెట్టడంతో ఈ చట్టాన్ని ఏవిధంగా అమలు చేస్తారనే ఆందోళన వికలాంగుల్లో నెలకొందని..కరోనా మహమ్మారి ప్రభావం ఇంకా కొనసాగుతున్న వేళ వికలాంగులందరికీ ఉచిత, సార్వత్రిక ఆరోగ్య సదుపాయాలు కల్పించాలన్న డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు.ప్రభుత్వ రంగంలో ఉద్యోగావకాశాలు తగ్గిపోతున్న వేళ..ఉపాధి సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రయివేటు రంగంలో వికలాంగులకు ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలూ చేపట్టడం లేదన్నారు.

సైబర్ నేరాలతో అప్రమత్తం

నవతెలంగాణ-కాజీపేట

సైబర్ నేరాలు యువత అప్రమత్తంగా ఉండాలని కాజీపేట సీఐ గట్ల మహేందర్‌రెడ్డి అన్నారు. కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాద్రి నగర్ విక్టరీ ఐటిఐ కళాశాల విద్యార్థులకు గురువారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు సిఐ గట్ల మహేందర్ రడ్డి నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏవీ రంగనాథ్ ఆదేశానుసారంగా కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోనీ వెంకటాద్రి నగర్ లోని విక్టర్ ఐటీఐ కాలేజీ విద్యార్థులకు సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సెల్ ఫోన్ లలో ఉండే వాట్సాప్, ఫేస్ బుక్ ఇన్స్టాగ్రామ్‌లను ఎక్కువగా వాడొద్దని, సోషల్ మీడియాలోకి పంపించే లింకులను ఓపెన్ చేయవద్దని డెబిట్ కార్డ్ క్రెడిట్ కార్డ్ అప్డేట్ చేసుకోవాలని వచ్చే మెసేజ్ లింకులను ఓపెన్ చేయవద్దని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఎస్సై శ్వేత, ఐటిఐ కళాశాల అధ్యాపక బందం పాల్గొన్నారు.


ప్రతి ఒక్కరు కంటి పరీక్ష చేయించుకోవాలి

నవతెలంగాణ-కమలాపూర్

18 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు పరీక్ష చేయించుకోవాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ గీత లక్ష్మీ అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో కంటివెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమలాపూర్, భీంపల్లి , గూనిపర్తి గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు కార్యక్రమం శుక్లపటలానికి సంబంధించిన అంధత్వ నుంచి నివారణ , నివారించదగిన అంధత్వ నివారణ కోసం ఈ కార్యక్రమం కంటి వెలుగు కార్యక్రమం చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో 18 ఏళ్లపైబడిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్ష చేసుకోవాలని, ప్రతిరోజు ఈ శిబిరంలో సుమారు 150 మంది వరకు కంటి పరీక్షలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హర్షినిప్రియ , డాక్టర్ జై మౌనిక, డాక్టర్ రేణుక, ఎంపీహెచ్వో కే.రమేష్, దయామణి, హెల్త్ సూపర్వైజర్లు సిహెచ్.శోభ, విప్లవ కుమార్ ,మేరీ విజయ, కనకలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ప్రభాకర్, ఆఫ్టర్ మెట్రిస్టులు కల్పన ,హరికష్ణ, సిస్టర్లు జమున, మల్లిక, సంపూర్ణ,లావణ్య,సుజాత, ఇందిరా ప్రియదర్శిని,రజిత, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం : ఎంపీడీవో

నవతెలంగాణ-శాయంపేట



రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని సురేఖ మండల సమాఖ్య కార్యాలయంలో చైల్డ్ ఫండ్ ఇండియా, లింక్ వర్కర్స్ టీం వరంగల్ డిఆర్‌పి జ్యోతి ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఎంపీడీవో కృష్ణమూర్తి పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని సూచించారు. ఒక్కరు చేసిన రక్తదానం ముగ్గురు ప్రాణాలను కాపాడుతుందని, శరీరం ఉత్తేజంగా ఉంటుందని అన్నారు. రక్తం మానవ శరీరంలో మాత్రమే తయారవుతుందని, దీనికి ప్రత్యమ్నాయం లేదన్నారు. అనంతరం పరకాల బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ అరుణ్ కుమార్ రక్తదానం ప్రాముఖ్యతను వివరించారు.

రక్తదానం చేసిన పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు 20 మందికి ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రంజిత్ కుమార్, ఏపీఓ అనిత, పిహెచ్సి వైద్యాధికారి సాయికష్ణ, సి ఎఫ్ ఐ ఎల్ డబ్ల్యు లింక్ వర్కర్లు స్వప్న, వీరన్న, మురళీకష్ణ, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రజిత, ప్రమీల, సుమలత, ప్రశాంత, రమేష్, రోజా పాల్గొన్నారు.

సిటీజన్ చార్టర్‌ను పటిష్టంగా అమలు చేయాలి

• నగర మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

పన్నుల సేకరణలో వేగంపెంచి నిర్దేశిత లక్ష్యాన్ని సాధించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.గురువారం ప్రధాన కార్యాలయంలో రెవెన్యూ అధికారుల సమావేశంలో పెండింగ్ ఫైల్స్, పన్నుల సేకరణ పురోగతి పై సర్కిళ్ల వారిగా మేయర్ సమీక్షించి సమర్థవం తంగా నిర్వహించుటకు పలు సూచన ు చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సిటీజన్ చార్టర్ ను పటిష్టంగా అమలు చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఖాళీ స్థలాలకు ఇంటి నంబర్లు కేటాయింపు, ఆస్తిపేరు మార్పిడి, బైఫర్కేషన్, కొత్త ఆసేస్మెంట్ తదితర విజ్ఞాపనలు వినతులు, సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేలా బిల్‌కలెక్టర్, ఆర్ఐలపై రెవెన్యూ ఆఫీసర్లు, ఉప కమిషనర్‌లు ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. జిడబ్ల్యూఎంసీ 2022-23 ఆర్థిక సంవత్సరానికి పన్నుల సేకరణ లక్ష్యం రూ.91.96 కోట్లు కాగా ఇప్పటివరకు రూ.50.06 కోట్లలతో 55 శాతం పన్నుల వసూలు చేసారని,100 శాతం పన్నుల లక్ష్యాన్ని సాధించుటకు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ సమీక్షలో డిప్యూటీ కమిషనర్ జోనా, ఐటిమేనేజర్ రమేష్, ఆర్ఓలు సుదర్శన్, షహజాది బేగం,యూసుఫోద్దీన్, శ్రీనివాస్‌లుపాల్గొన్నారు.

మహిళాభ్యుదయానికి సీఎం పెద్దపీట : ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-దామెర



మహిళా అభ్యుదయానికి సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో రూ.40లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న మహిళా భవనం, నూతన గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేశారు. మహిళా భవన నిర్మాణా పనులకు శంకుస్థాపన కోసం వచ్చిన ఎమ్మెల్యేకి గ్రామ ఆడపడుచులు బతుకమ్మలతో బోనాలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నేల దుక్కుకునేలా ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందజేస్తున్నదని తెలిపారు .గ్రామీణ పట్టణ ప్రాంత మహిళల కు ప్రభుత్వానికి వారధిగా గ్రామ సమైక్య సంఘాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఐకెపి ఉద్యోగులకు గౌరవ వేతనాన్ని పెంచిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందని చెప్పారు .మహిళా సంఘాలు బ్యాంకింగ్ నెట్వర్క్ గా ఎదగాలని ఇందుకోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంద న్నారు. ఐకెపి వివోలు మహిళల్లో పొదుపును అలవాటు చేసి వారిని ఆర్థికంగా క్రమశిక్షణలో పెడుతున్న మహిళా సంఘాల నిర్వాహకుల పాత్ర చాలా గొప్పదని ప్రశంసించారు. నియోజకవర్గంలో 42 గ్రామాల్లో మహిళా భవనాలు నిర్మాణ పనులు జరుగుతున్నట్టు తెలిపారు .త్వరలోనే ప్రతి గ్రామంలో మహిళభవనాల నిర్మాణానికి కషి చేస్తానని అన్నారు. కెసిఆర్ పాలనలో గ్రామాలలో తండాలలో మంచినీరు, విద్యుత్, రోడ్లు తదితర సమస్యలు పరిష్కారమయ్యాయని వెల్లడించారు.

గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్‌దే అన్నారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్ర భాగాన నిలిపిన ఘనత కేసీఆర్ దే అన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కల్పనా కృష్ణమూర్తి, ఎంపీపీ కాగితాల శంకర్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు. తహశీల్దార్ రియాజుద్దీన్, ఏసీపీ శివరామయ్య, వైస్ ఎంపీపీ జాకీర్ ఆలీ, ఏపిఎం ఝాన్సీ, సూపర్ వైజర్ రాణి, గ్రామ సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి, ఎంపీటీసీ పోలం కృపాకర్‌రెడ్డి, బిల్లారమణారెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విభజన హామీలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం : సీపీఐ



నవతెలంగాణ-వరంగల్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ కు మొండి చేయి చూపారని గురువారం సీపీఐ పార్టీ మైదాన్ జంక్షన్ వద్దవరంగల్ మండల కార్యదర్శి బుస్స రవీందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి పనస ప్రసాద్ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి పనస ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. జాతీయ గ్రామీణఉపాధిహామీ పథకం గురించి ఏమీ చెప్పలేదని అన్నారు. అలాగే, రైతులు, పేద గ్రామీణ కూలీలు, ఉద్యోగాలు, ద్రవ్యోల్బ ణం గురించి కూడా కేంద్రంతీరు సరిగ్గా లేదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి జమ లెక్కలు స్పష్టత లేదని అన్నారు. అసం ఘటిత కార్మిక వర్గానికి సంక్షేమ పథకాలు, స్పష్ట మైన సమగ్ర చట్టం, కార్మిక వర్గానికి ఈ బడ్జెట్ లో చోటు దక్కలేదని మండిపడ్డారు. ఉపయోగపడుతుం దని అన్నారు.

ద్రవ్యోల్బణంతో పోల్చిచూస్తే రూపాయి విలువ పూర్తిగా పడిపోయిందని దేశం ఆర్థికసంక్షోభంలో కూరుకుపోయే పరిస్థితులు ఎదురవుతున్నాయని ఆదాయ పన్ను పరిమితి తక్కువగా పెంచారన్నారు. నిత్యవసర ధరలు, ద్రవ్యోల్బణం పెరిగాయని ఆయన గుర్తుచేశారు. ఇది పూర్తిగా పేద బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేక బడ్జెట్ అని, అంకెల గారడి చేశారు తప్ప ఈ బడ్జెట్ లో పేదలకు ఒరిగేదేమి లేదని అన్నారు. ఈబడ్జెట్ లో రైతులకూ , శ్రామిక జనావళికి ఏమాత్రం ఉపయోగం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ సమాఖ్య ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రహేళ, వరంగల్ జిల్లా సమితి సభ్యులు పరికిరాల రమేష్, వరంగల్ జిల్లా సమితి సభ్యులు బూజుగుండ్ల రమేష్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి లావుద్య దశ్రు నాయక్, బిసి హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి వలబోజు వెంకన్న, వరంగల్ జిల్లా ఇన్సాఫ్ అధ్యక్షులు అంజాద్, వరంగల్ మండల మహిళా సమాఖ్య కార్యదర్శి బచ్చల. స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమించిన భూకబ్జాకోరులను శిక్షించాలి

ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

కబ్జా భూములను సందర్శించిన వరంగల్ నగర బృందం



నవతెలంగాణ-మట్టెవాడ

అనర్హులు ఆక్రమించిన ప్రభుత్వ అసైన్డ్ భూములను స్వాధీన పరుచుకుని అర్హులైన పేదలకు పంచాలని ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) నగర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్లోని ఉర్సు రెవెన్యూ శివారులోని వివిధ సర్వే నెంబర్లలోని ప్రభుత్వ అసైన్డ్ శిఖం భూములను పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, నగర కార్యదర్శి గడ్డం నాగార్జున, సహాయ కార్యదర్శి సుంచు జగదీశ్వర్‌ల ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సందర్శించి పరిశీలించింది. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వరంగల్లు మహా నగరంలో పొట్ట చేతపట్టుకుని వస్తున్న పేదలకు నిలువ నీడ లేక పెరిగిన కిరాయిలతో ఇబ్బంది పడుతున్న తరుణంలో నివాసం కల్పించాల్సిన ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోగా ప్రభుత్వ ఆధీనంలోని వివిధ రకాల భూములను అంగ,అర్థ బలం కలిగిన భూ కబ్జా కోరులు ఆక్రమించుకొని నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లుగా మార్చి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్న రియల్ ఎస్టేట్ పేరుతో వ్యాపారం చేస్తున్న కనీసం స్పందించక పోవడం వెనక మతలబు ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ భూముల రక్షణపై రెవెన్యూ అధికారులకు ఎంతమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఆయా భూములకు హద్దులు నిర్ణయించి బోర్డులు పెట్టి ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని అలాగే ప్రభుత్వ భూముల కబ్జాలకు పాల్పడిన రియల్ ఎస్టేట్ వ్యాపారులపై క్రిమినల్ కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములకు తక్షణమే పట్టాలు ఇచ్చి కనీసం 10 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి గడ్డం నాగార్జున సహాయ కార్యదర్శి సుంచు జగదీశ్వర్ ప్రతినిధులు నాగేష్ గాయ్ రామ్ శ్రీను రాకేష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీలను ఆశ కార్యకర్తలతో భర్తీ చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలోని వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను ఆశా కార్యకర్తలతో భర్తీ చేయాలని ఆశా కార్యకర్తల సంక్షేమ సంఘం మండల బాధ్యులు మామిడి రమ, కోగీల సజన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం భూపాలపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గత 17 ఏళ్లుగా ప్రజలకు, వైద్య ఆరోగ్య శాఖకు మధ్య వారధిగా పనిచేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ ఆశా కార్య కర్తలు చేస్తున్న సేవలను గుర్తించి గౌరవ వేతనం పెంచారన్నారు. 2017 మే 5 న సీఎం కేసీఆర్ వైద్య ఆరోగ్య శాఖలో ఉన్న ఖాళీలను అర్హులైన ఆశా కార్యకర్తలతో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పెంబర్తి నీల, బొమ్మ కంటి సుజాత, సరిత పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌తో పేదలకు ఒరిగిందేమీ లేదు

• సీఐటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షులు సాగర్

నవతెలంగాణ-మట్టెవాడ



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్ కరోనా కారణంగా ఇబ్బం దులు పడుతున్న దేశ ప్రజలకు ఊరట నిచ్చేలా లేదని కార్పోరేట్ రంగానికి ఉపయోగపడేలా ఉందని వరంగల్ జిల్లా సీఐటీయూ అధ్యక్షులు మాలోత్ సాగర్ విమర్శించారు. రంగసాయిపేట సిఐటియు కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ నూతనబడ్జెట్‌పై మాట్లాడుతూ బుధవారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఉపయోగపడేలా లేదని కేవలం గత సంవత్సరం కంటే 10శాతం బడ్జెట్‌ను పెంచి చూపించారే తప్ప పేదలకు ఒరిగిన ప్రయోజనాలు ఏమీ లేవని అన్నారు. ఆహార సబ్సిడీలో కోత వ్యవసాయరంగానికి గత బడ్జెట్ కంటే సబ్సిడీ తగ్గించే గ్రామీణ ప్రాంతంలో ఉపాధిని పెంచాల్సిన ప్రభుత్వం మరింత తగ్గించిందని అన్నారు. అధికంగా లాభాలను తీసుకుంటున్న ధనవంతులపై పన్నులు వేసి దేశ అభివృద్ధికి దోహదపడే మౌలిక వసతుల కల్పనతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనాలకు ఉపయోగించాలని డిమాండ్ చేశారు. పేదల సంక్షేమ పథకాలకు, ఇండ్ల నిర్మాణాలకు కేటాయింపులే లేవని అన్నారు. ఎన్నికలు జరిగే కర్ణాటకను దృష్టిలో పెట్టుకొని ఆ రాష్ట్రానికి బడ్జెట్లో నిధులు కేటాయించారే తప్ప తెలంగాణకు మొండిచేయి చూపించారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం బడ్జెట్‌లో న్యాయం చేయలేదని తెలంగాణ ప్రజలకు దక్కాల్సిన న్యాయమైన వాటాకోసం పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

పనులను సకాలంలో పూర్తి చేయాలి

• కొత్తూరు పాఠశాలను సందర్శించిన డీఈఓ వాసంతి

నవతెలంగాణ-రాయపర్తి



మనఊరు-మనబడి పథకంలో భాగంగా చేపట్టిన పనులు నెలాఖరులోగా పూర్తిచేయాలని వరంగల్ జిల్లా డీఈఓ వాసంతి అన్నారు. గురువారం మండలంలోని కొత్తూరు ప్రభుత్వ పాఠశాలలో 'మనఊరు-మనబడి' కార్యక్రమంలో చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులను అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని తెలిపారు. మార్చి వరకు మండలంలోని మొత్తం పాఠశాలల పనులు పూర్తిచేసేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పనులను నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు.ఆమెతో పాటు ఎం ఈ ఓ నోముల రంగయ్య, ఎస్ఎంసి చైర్మన్ వసుందర్, తదితరులు ఉన్నారు.

విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

• ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్

నవతెలంగాణ-కాశిబుగ్గ



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ఆర్థిక బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యారా ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను కలిసి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ఆధ్వర్యంలో ప్రతినిధి బందం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థలలో నెలకొ న్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయలు చెల్లించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీమైనారిటీ కళాశాలలకు సంబంధించి సొంత భవనాలు నిర్మించాలని అన్నా రు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచి సంక్షేమ హాస్టల్లోవార్డెన్ ఇతర పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ నాయకులు మేడిది ప్రకా ష్, రాజ్‌కుమార్, సురేష్, వర్ధన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌ను పరామర్శించిన జీఎంపీస్ నాయకులు

నవతెలంగాణ-ఐనవోలు



మండల కేంద్రంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావుకి జాతర లో ప్రమాదవశాత్తు కాలికి గాయం కావడం జరిగింది. ఐనవోలు స్వగహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనని జిఎంపిఎస్ జిల్లా కమిటీ సభ్యుడు, మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు, ఉపాధ్యక్షుడు రాజు, జీఎంపీస్ గ్రామ సొసైటీ అధ్యక్షుడు ఉడుత చేరాలు పరామర్శించారు. యాదవ కమ్యూనిటీహాల్, ఐనవోలు నుండి కక్కిరాలపెల్లి వెళ్లే వ్యవసాయం చేసుకునే దారి కూడా అభివృద్ధి చేయాలని రవీందర్ రావుకి కోరా రు. అలాగే లక్ష్మీపురం యాదవుల కులస్తులకు సంబంధించిన సీసీ రోడ్డు అభివద్ధి చేయాలని చిన్న రాజు డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మధుమతికి విజ్ఞప్తి చేశారు.

కాలేరు కరంచంద్‌కు యువత సన్మానం

నవతెలంగాణ-ధర్మసాగర్



మండలంలోని మల్లక్ పల్లి గ్రామానికి చెందిన ధర్మసాగర్ మం డల మాజీ వైస్ ఎంపీపీ, మండల సీనియర్ నాయకులు కాలేరు కరంచంద్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సహకారంతో వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా రెండవసారి నియమితులైన శుభసందర్భంగా కరుణాపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గుర్రపు ప్రవీణ్ ఆధ్వర్యంలో గురువారం ఆయనను యువత మార్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాటికాయల చిరంజీవి, ఆరూరి రవిచందర్, యూత్ నాయకులు వేమునూరి పాల్సన్ రాజ్, రాజారపు నిర్మల్ , మనోహర్,రాజేష్ , భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా విచారణ...

కళ్ళేదుటే కనిపించినా చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు


నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ఏనుగల్లులో బీఆర్ఎస్ నేత చేస్తున్న మట్టిదందాపై రెవెన్యూ అధికారులు గురువారం తూతూ మంత్రంగా విచారణ నిర్వహించి చేతులు దులుపుకున్నారు. కళ్లకు కట్టినట్టుగా పెద్ద పెద్ద గోతులు, మామిడి తోటలో రెండు చోట్ల డంపింగ్ చేసిన మట్టి కనిపించినప్పటికీ అధికారులుఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువుకు అనుకొని ఉన్న సాకరి బోర్దు ప్రభుత్వభూమి అయినప్పటికీ, అధికారులు సర్వే చేసి చెబుతామనడంలో ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. భాస్కర్‌రావు అనే వ్యక్తి మంత్రికి సమీప బంధువు అవ్వడమే అధికారులు అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలో ధైర్యం చేయడం లేదని వాపోతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు మట్టి దందాపై విచారణ నిర్వహించి దోషులపై చర్యలు తీసుకోవాలని, డంపింగ్ చేసిన మట్టిని స్వాధీన పరుచుకుని సంబంధిత శాఖ నుంచి ఫైన్ విధించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
మహబూబాబాద్, జనగామ
శుక్రవారం 3 ఫిబ్రవరి 2023





లచ్చమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కేసముద్రం



మండల కేంద్రానికి చెందిన ఇండ్ల వెంకన్న తల్లి లచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ గురువారం లచ్చమ్మ ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. లచ్చమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి,ఎంపిటీసీ ఆగే మంజుల వెంకన్న, టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు నజీర్ అహ్మద్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు నీలం దుర్గేష్, రేణిగుంట్ల సుధాకర్, కముటం శ్రీనివాస్, తరాల వెంకన్న, రైతు కోఆర్డినేటర్ దామర కొండ ప్రవీణ్ పాల్గొన్నారు.

అంగన్వాడీ సమావేశం

నవతెలంగాణ-తరిగొప్పుల



మండలంలోని మరియాపురం గ్రామంలో అంగన్వాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బిరెడ్డి జార్జిరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో సిడిపిఓ రమాదేవి మాట్లాడుతూ బరువు తక్కువ పిల్లలు, పిల్లల నమోదు, పోషణ విషయాలు తదితర అంశాలపై అంగన్వాడి టీచర్లకు అవగాహన కల్పించారు. ఇందులో అంగన్వాడి టీచర్ల పని తీరు, ప్రీ స్కూల్ ఆక్టివిటీస్ చూసి గ్రామ సర్పంచ్ అభినందించారు. గ్రామంలో అంగన్వాడీ నూతన భవనానికి స్థలం కూడా మంజూరి చేయిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆమనగంటి మహేందర్, ఏసిడిపిఓ విక్టోరియా, సూపర్వైజర్ వసంత, మండలంలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



మిర్చి రైతులకు సహకరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్

నవతెలంగాణ-మహబూబాబాద్

మిర్చి రైతులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు.గురువారం అదనపు కలెక్టర్ (రెవెన్యు) ఎం.డేవిడ్ అధ్యక్షతన కలెక్టరేట్‌లోని తనచాంబర్‌లో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా వినియోగదారుల సమాచార అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం (డీసీఐసీ) నందు వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారాలు మొదలగు అంశములపై విపులంగా చర్చించి మిర్చిపంటకు గిట్టుబాటు ధరను అందిచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎండా కాలం దృష్ట్యా మిర్చి మార్కెట్ యార్డులలో వినియోగదారులకు అవసరమైన వాటర్, ఎలక్ట్రిసిటీ, వంటి వసతుల కల్పనకు సంబందిత అధికారులకు చర్యలకై ఆదేశించారు. వినియోగదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని హాస్టల్లలో నిల్వ ఉన్న బియ్యాన్ని సంబంధిత అధికారులతో, స్కూల్ ప్రిన్సిపాల్‌లతో మాట్లాడి 20 నుండి 25 రోజులలో క్లియర్ చేపించేందుకు చర్యలు చేపడుతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రమాదేవి, పౌర సరఫరాల అధికారి నరసింగరావు, డిసిఐసి ఇంచార్జ్ అధికారి సుధాకర్, డిసిఐసి మెంబర్ ఎస్.కె. జానీ తదితరులు పాల్గొన్నారు.


గ్రంథాలయానికి విలువైన పుస్తకాల అందజేత

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో కామ్రేడ్ మంతెన నారాయణ రెడ్డి స్మారక గ్రంథాలయం స్టడీ సెంటర్‌గా ఎంపిక చేసి, యువతకు ఉపయోగకరమైన విలువైన పుస్తకాలను అందించారు.ఈ మేరకు గ్రామ యువకులు మంద మహేందర్, గోడిశాల అశోక్, బొంకురి సురేష్, చాగంటి సురేందర్, అర్జున్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరజీవి మంతెన అజయ్ రెడ్డి వారి తండ్రి స్మారకార్థం సోదరుడు మంతెన శివన్న సహకారంతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి, గ్రామ యువత జీవితాలకు బంగారు పునాదులు వేసే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రకటించే ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకుని, పుస్తకాల అభ్యాసనతో జీవితంలో స్థిరపడే అవకాశాన్ని కల్పించేందుకు పుస్తకాలు ఎంతో దోహదపడతాయని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కొండా శ్రీకాంత్, తాళ్లపెల్లి అబిలాష్,పొగాకు వినయ్ కుమార్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యం అందించడమే కేసీఆర్ సంకల్పం : ఎమ్మెల్యే రాజయ్య




నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ప్రతీ పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని తొలి ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. చిల్పూర్ మండలంలో వంగాలపల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించి ఏర్పాట్లను పరిశీలించారు. సర్పంచ్ అరూరి ప్రణీత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరు కంటిచూపు సమస్యలతో బాధపడకూడదనే లక్ష్యంతో దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ ఆరోగ్య తెలంగాణలో భాగంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తెచ్చరాన్నరు. వైద్యవృత్తిలో పనిచేసే మనందరికీ మానవత్వం, సామాజిక బాధ్యత ఉండాలని సూచించారు. కరోనా కష్టకాలంలో వైద్య వృత్తిలో పనిచేస్తున్న ఏఎన్ఎం, ఆశా వర్కర్లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పని చేశారని వారి సేవలను కొనియాడారు. 100 పని దినాలలో కోటిన్నర మందికి కంటి పరీక్షలు చేయాలని లక్ష్యంతో రెండో విడత విజయవంతంగా అమలు అవుతుందన్నారు.కంటి వెలుగుతో గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ఉందన్నారు. 18ఏండ్లు దాటిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొమ్మిశెట్టి సరితాబాలరాజు, ఏఎంసి డైరెక్టర్ రాజన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

రామనాథం కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని కట్టుగూడెం గ్రామంలో కుంజ రామనాథం అమ్మ వీరమ్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి ఓదార్చి మృత దేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంగోత్ శ్రీకాంత్, గుగులోతు మంగీలాల్, జర్పుల శీను, నదులూరి లింగయ్య, జక్కపల్లి నరసయ్య, బరిగల ఉపేందర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి లభిస్తుందని, ఈ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని నాంచారి మడూరు సర్పంచ్ గుంటుక యాదలక్ష్మి యాకయ్య, ఎంపీటీసీ కుంభం సుకన్యరెడ్డిలు తెలిపారు.గురువారం మండలంలోని నాంచారి మడూరు గ్రామంలోని రైతు వేదిక భవనంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కొట్టు శిక్షణ శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18-35 ఏళ్ల మహిళలకు ప్రతి నియోజకవర్గంలో కుట్టు శిక్షణ అందించడం గర్వకారణం అన్నారు.శిక్షణ సమయంలో రూ.17 వేల భృతి అందించడం గర్వకారణం అన్నారు. మహిళామణులు అని రంగాల్లో ముందుండాలని, స్వయంఉపాధి పొందాలని కోరారు.ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మహిళలు స్వయంఉపాధి పొందితే కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకుంటాయన్నారు.ఈకార్యక్రమంలో ఏపీఎం వరదయ్య, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు కోఆర్డినేటర్ పంజా కల్పన, సీసీ ఉషారాణి, కుట్టు శిక్షకురాలు మహంకాళి సృజన, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

అధికారులకు కలెక్టర్ హెచ్చరిక

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఏస్థాయి అధికారి పైన అయినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జిల్లాలో గ్రామాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై మండల అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఏపీవోలతో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయితో కలిసి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు పల్లె ప్రగతి వనాలు, వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్, నర్సరీలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, మల్టీ లేయర్ ఆవెన్యూ ప్లాంటేషన్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, లేబర్ టర్నోవర్ తదిత పనులపై సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఉదయమే సంబంధిత సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాలన్నారు. గ్రామస్థాయిలో నిర్వహించబడే ప్రతీ కార్యక్రమం వినియోగంలోకి తేవాలని,అందుకు ప్రతిఒక్కరూ పని చేయాలన్నారు. మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో జరుగుతున్న అభివృద్ధి పనుల ఫోటో ఆల్బంను మండల పరిషత్ కార్యాలయంలో అందుబాటులో ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని మండల పంచాయతీ అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఏపీవోలు ఎప్పటికప్పుడు వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా సమాచారాన్ని అప్లోడ్ చేయాలని సూచించారు. గ్రామాల్లో తనిఖీకి వచ్చినప్పుడు అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని లేనిపక్షంలో తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి రామచంద్రాపురం గ్రామ కార్యదర్శి, వెంకరాల గ్రామకార్యదర్శి,గూడూరు గ్రామ కార్యదర్శిలను అడిగితెలుసుకున్నారు.గ్రామస్థాయిలో నిర్వహించే ప్రతిపనిలో పారదర్శకంగా అధికారులు ఉండాలని, ప్రతి పని పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. స్వచ్ఛభారత్ ద్వారా నిర్వహించే సాలిడ్ వేస్టు మేనేజ్మెంట్ తదితర పనులు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఏ పిడి రామ్ రెడ్డి, డిపిఓ వసంత, ఈపిడి నూరుద్దీన్, మిషన్ కోఆర్డినేటర్ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

లాల్ జంగ్ మార్చ్‌ను జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ విభజన చట్టంలో పొందుపరిచిన హామీలు అమలుకై కేంద్రంలోని బిజెపికి వ్యతిరేకంగా మార్చి 17 నుండి లాల్ జంగ్ మార్చ్(మహా పాదయాత్ర) 30 రోజులలో 700 కిలోమీటర్లు సాగుతుందని ఈ యొక్క లాల్ జంగ్ మార్చ్‌ను సిపిఐ శ్రేణులు అధికంగా పాల్గొని ప్రజలను మమేకంచేసుకొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో స్థానిక వీరభవన్ నందు జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి బి.విజయసారథి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని సిపిఐ కార్యకర్తలు సైనికులుగా మారి బిజెపి విధ్వంసక విధానాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. తెలంగాణ విభజన హామీలలో భాగమైన బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,ఏర్పాటు ములుగు గిరిజన యూనివర్సిటీ ఎర్పాటు లాంటి వాటిని విస్మరించారని పోడు రైతులకు పట్టాలు లాంటి సమస్యలపై బడ్జెట్లో తెలంగాణను మొండి చెయ్యి చూపారని విమర్శించారు. తెలంగాణకు రావలసిన నిధులను బడ్జెట్‌లో కేటాయించకుండా తెలంగాణ ప్రజలను బిజెపి మోసం చేస్తుందన్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అర్థమయ్యే విధంగా చురుకైన పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బి.అజయ్ సారథిరెడ్డి, నల్లు సుధాకర్,తమ్మెర విశ్వేశ్వరరావు, కట్టెబోయిన శ్రీనివాస్, కర్నం రాజన్న, సారిక శ్రీనివాస్, తండా సందీప్,గట్టు శ్రీమాన్ నారాయణ, చొప్పరి శేఖర్,పోగుల శ్రీనివాస్, రేషపల్లి నవీన్, చింత కుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మీ, వరిపెల్లి వెంకన్న, నర్ర శ్రావణ్, బానోత్ లింగ్యానాయక్, నెల్లూరి నాగేశ్వరరావు, తుర్క రమేష్, జంపాల వెంకన్న పాల్గొన్నారు.

పోడు, సాగు భూములకు పట్టాలు ఇవ్వాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



కార్పొరేట్లకు అడవులను దారాల వ్యక్తం చేసే అటవీ సంరక్షణ-2022 వెంటనే ఉపసంహరించాలని, పోడుభూమి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని, ఆదివాసుల పరిరక్షణే లక్ష్యంగా ఐక్యంగా ఉద్యమించాలని, గూడూరు మండలం దొరవారి తిమ్మాపురం ఆదివాసి గ్రామాన్ని టైగర్ జోన్ పేరుతో ఖాళీ చేయించడానికి తీవ్రంగా ఆదివాసి పరిరక్షణ సమన్వయ కమిటీ సభ్యులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగటి రాజన్న, అఖిల భారత రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి జి.సక్రు, అఖిలభారత రైతుకూలి సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు,నాయకులు ఎస్.పుల్లన్న, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే బాబు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్ డిమాండ్ చేశారు. గురువారం మానుకోటలో నిర్వహించిన ఆదివాసి హక్కుల హక్కుల సమన్వయ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ వస్తే పోడు భూములకు పట్టాలు వస్తాయనేఆశ కెసిఆర్ పాలనలో నిరాశ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడి కెసిఆర్ అధికారానికి వచ్చి 8 సంవత్సరాలుదాటినప్పటికీ ఎక్కడ కూడా పట్టాలు ఇవ్వలేదని పైగా హరితహారం పేరిట లక్షలాది ఎకరాల పోడు భూముల నుండి ఆదివాసి రైతులను గెంటి వేసిందని అన్నారు. పట్టాలు ఉన్న భూముల నుండి కూడా అనేకచోట్ల గెంటి వేసిందని అన్నారు. అటవీ హక్కుల చట్టం-2006 ఆమోదించి 16 సంవత్సరాలు దాటిన దేశంలో ఇంతవరకు ఏ రాష్ట్రంలో కూడా సరిగా అమలుకాక పోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో గతంలోనూ ఇప్పుడు చట్టం సరిగా అమలు జరగలేదని మొత్తంగా చూస్తే అటవీ హక్కులను అడవిలోనే కలిపేస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ రైతుల సంక్షేమ అభివృద్ధి కోసం పనిచేసే పార్టీగా తెలంగాణ రాష్ట్రం దేశానికి మోడల్‌గాను పెద్ద ఎత్తున కెసిఆర్ ప్రచారం చేసుకుంటున్నా సమాజంలో అన్ని విధాలుగా వెనుకబడిన ఆదివాసులు వారేమీ గొంతెమ్మ కోరికలు కానీ కొత్తగా హక్కులు గాని కోరడం లేదని అన్నారు. చట్టంలో ఉన్న హక్కులను కేసీఆర్ చేసిన వాగ్దానాలు అమలు చేయాలని కోరుతున్నారని అన్నారు. పై డిమాండ్ల సాధనకై ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి 5వ తారీఖు వరకు గ్రామాలలో ప్రచారం చేయాలని ఫిబ్రవరి 6,7 తేదీలలో మండల కేంద్రాలలో ప్రదర్శనలు ధర్నాలు నిర్వహించి జీవో కాపీలను దగ్ధం చేస్తూ తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసనలు తెలియజేయాలని, వినతి పత్రాలు ఇవ్వాలని, ఫిబ్రవరి 13న జిల్లా కేంద్రంలో ప్రదర్శనలు నిర్వహించి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించాలని ఫిబ్రవరి 20న మహాధర్నా చౌక్ హైదరాబాదులో ఉంటుందన్నారు. దీనికి ఆదివాసులు పోడు సాగుదారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఏఐపికేఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మ గాని సత్యనారాయణ, ఏఐకేఎస్ మహబూబాద్ జిల్లా నాయకులు ఎస్.సుధాకర్, జిల్లా నాయకులు ఎస్కే తాజ్ పాషా, పైళ్ల యాకయ్య పాల్గొన్నారు.

న్యాయం చేయాలని వృద్ధ దంపతుల ఆందోళన

సంతానం వేధిస్తున్నారని ఆవేదన - కుమార్తెల గిఫ్ట్ డీడ్ భూమిని రద్దు చేయాలని ఆర్డీవోకు వినతి

నవతెలంగాణ-తొర్రూర్



వృద్ధాప్యంలో ఉన్న తమను తమకుమార్తెలు వేధిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని వృద్ధ దంపతులు అక్కిరెడ్డి సత్తిరెడ్డి, సోమ నరసమ్మలు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం డివిజన్ కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం ఎదుట వృద్ధ దంపతులు ఆందోళన చేపట్టారు. వృద్ధాప్యంలో తమను పట్టించుకోని కుమార్తెల గిఫ్ట్ డీడ్ భూమిని రద్దు చేయాలని ఆర్డీవో రమేష్‌కు వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడారు.జిల్లాలోని దంతాలపల్లిమండలం రామానుజాపురం గ్రామానికి చెందిన తమకు నలుగురు కుమార్తెలు సంతానమని, కుమార్తెలందరికీ వివాహాలు చేసి 9.27 ఎకరాలు భూమిని గిఫ్ట్ డీడ్ కింద అప్పగించామని తెలిపారు. వృద్ధాప్యంలో తమ అవసరాల నిమిత్తం 3-36 ఎకరాలు ఉంచుకున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని, తమ అనారోగ్య సమస్యలు తెలిసినా ముగ్గురు కుమార్తెలు పట్టించుకోలేదని తెలిపారు. తమ అవస్థలు గుర్తించిన చిన్న కూతురు బద్దం ఉమ మా దంపతులను వెలుగుపల్లికి తీసుకుపోయి పోషిస్తున్నదని తెలిపారు. తరచూ అనారోగ్యం మారిన పడుతుండడంతో చిన్న కూతురే తమకు సపర్యలు చేయడంతో పాటు ఆసుపత్రి ఖర్చులు భరించిందని తెలిపారు.చిన్నకూతురు ఆర్థిక సహాయంతోనే తాము కుదుటపడ్డట్లు పేర్కొన్నారు. ఆ కృతజ్ఞతతో చిన్న కూతురికి 3-36 ఎకరాల భూమిని పట్టా చేసినట్లు తెలిపారు. తమ బాగోగులు చూసుకోని మిగతా ముగ్గురు కుమార్తెలు తమను వేధింపులకు గురి చేస్తున్నారని, చిన్న కూతురుకి ఎలా భూమి అప్పగిస్తావని తమపై దాడికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుమార్తెలు తమను వేధింపులకు గురి చేస్తున్న క్రమంలో గిఫ్ట్‌డీడ్ కింద ఇచ్చిన భూమిని వెనక్కి తీసుకోవాలని భావిస్తున్నామని, ఈ విషయంలో అధికారులు తమకు సహకరించాలని కోరారు. వృద్ధాప్యంలో తమ బాగోగులు చూసుకోని సంతానానికి నా కష్టార్జితం అయిన భూమిని ఎందుకు అప్పగించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయంలో అవసరమైతే కోర్టును సైతం ఆశ్రయిస్తామని వారు స్పష్టం చేశారు.

నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలి

జెడ్పీచైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సపంత్ రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



రాష్ట్ర ప్రభుత్వం నిధులతో చేపట్టే పనులు నాణ్యతతో చేస్తూ, త్వరితగతిన పూర్తి చేయాలని జెడ్పీచైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సపంత్ రెడ్డి అన్నారు. గురువారం చిల్పూర్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ క్రమంలో రూ. 30లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, 3లక్షల 60 వేల విలువతో ప్రధాన కూడలిలో హైమాస్ దీపాల ఏర్పాటు, 4 లక్షల రూపాయలతో మెట్టు రామ లింగేశ్వర స్వామి ఆలయ నిర్మించతలపెట్టిన ప్రొసీడింగ్స్ పత్రాలను సమర్పించారు. గ్రామంలో 20లక్షలతో మహిళా భవన నిర్మాణం చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారు. ముందుగా చిల్పూర్ మండలంలోని రాజవరం గ్రామ పరిధిలో కస్తూర్బా గాంధీ విద్యాలయం చుట్టూ నిర్మించబోయే ప్రహరీ గోడ, సీసీ నిర్మాణం కోసం అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించి, పూర్తి నివేదిక అందజేయాలని సూచించారు. అలాగే పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు బుక్ ఫైల్స్ అందజేసి, పరీక్షల్లో చక్కగా చదివి ఉన్నత స్థానాన్ని పొందాలని ఆకాంక్షించారు. తీగల తండా గ్రామ అభివృద్ధికి జెడ్పీ నిధుల నుంచి రూ.10లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణంకై ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ పనులు శాశ్వతంగా ఉండాలంటే నాణ్యతతో చేపట్టాలని స్థానికులకు సూచించారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో గ్రామాలన్నీ సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఇక్కడి పథకాలన్నీ చూసి, ఆకర్షితులై, దేశ ప్రజలంతా తెలంగాణ వైపే చూస్తున్నారని అన్నారు. అందుకోసమే దేశ మంతటా రాష్ట్ర పథకాలను అమలు చేయాలని, భారత రాష్ట్ర సమితి స్థాపించారని పేర్కొన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీజేపి ప్రభుత్వాన్ని కూల్చడమే ఏకైక లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాద్రి పేట సర్పంచ్ కందుల రఘుపతి, ఎంపిటిసి ఎన్నకూస కుమార్, ఉప సర్పంచ్, నాయకులు జయపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, లవన్‌కుమార్,వార్డు సభ్యులు సురేష్, శారద, సుధాకర్, రజిత, సమ్మయ, మంజుల, చుక్కా రెడ్డి, సపంత్ రెడ్డి, పీఆర్ డీఈ రాజగోపాల్, పీఆర్ ఏఈ నరేష్, తీగల తండా సర్పంచ్ లక్ష్మీ ఠాగూర్, స్పెషలాఫీసర్ ప్రశాంతి, గ్రామశాఖ అధ్యక్షుడు తీగల సాంబరాజు, లైన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, రంగు రవి, రవి యాదవ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావనను పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత భావనను పెంపొందించుకోవాలని జగద్గురు గీతా ఆశ్రమ వ్యవస్థాపకులు జ్ఞాన చైతన్యానంద స్వామి తెలిపారు. గురువారం మండలంలోని వెలికట్ట శివారులో జగద్గురు గీత ఆశ్రమ 18 వ వార్షికోత్సవం నిర్వహించారు. దానిలో భాగంగా శివకేశవ ఆలయ ప్రథమ బ్రహ్మోత్సవ కార్యక్రమం చేపట్టారు. ఆధ్యాత్మిక అంశాలపై ప్రవచకులు ఉపన్యాసాలిచ్చారు.ఈ సందర్భంగా జ్ఞాన చైతన్యానంద స్వామి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. భగవద్గీత, పురాణాలపై నేటితరం అవగాహన పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రవచకులు ప్రణవానంద స్వామి, కృష్ణ చైతన్య స్వామి, మనోహర్ నారాయణ శాస్త్రి, బ్రహ్మచారి, భక్తులు ప్రతి కంఠం వెంకటేశ్వర రాజు, చిత్తలూరి సతీష్, బింగి శ్రీహరి, దాసరి వెంకన్న, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జాతర నాటికి పనులు పూర్తి చేయాలి

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పకడ్బంధీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య


ఆలయం వద్ద పరిశుభ్రత పై కలెక్టర్ అసంతృప్తి

నవతెలంగాణ-పాలకుర్తి

మహాశివరాత్రి జాతర ఉత్సవాల నాటికి పూర్తికాని అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభూ శ్రీ చండిక సమేత సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లతో పాటు పర్యాటక పనులను పరిశీలించారు.అనంతరం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా అదనపు ప్రఫుల్ దేశాయితో కలిసి శివలింగయ్య సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ప్రజల సౌకర్యార్థం కోసం తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆలయం పైకి వెళ్లే ఘాట్ రోడ్లను అభివృద్ధి పరిచి విస్తరించాలన్నారు. రోడ్ల డివైడర్స్, లైటింగ్, తదితర పనులు ఆలయ పరిసర ప్రాంతంలో సానిటేషన్, వాటర్ సదుపాయం,విద్యుత్, గార్డెనింగ్ కళ్యాణ మండపం అభివృద్ధి పనులు ప్రాతిపదిక పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 16వ తేదీన అమ్మవారి గుడి ప్రారంభోత్సవం కార్యక్రమానికి కావలసిన ఏర్పాట్లు, 18న స్వామి వారి కళ్యాణం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని, ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఎస్ఎంటి ప్రాంగణంలో పెండింగ్లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో అధికారులు నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు రోడ్లకు ఇరువైపులా గుట్ట చుట్టూ మొక్కలు నాటాలని ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. బ్రహ్మోత్సవాల నాటికి ఆలయ పరిసర ప్రాంతాల్లో మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని, పార్కింగ్ కోసం స్థలాలను గుర్తించాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రత సరిగ్గా లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో కృష్ణవేణి, ఈవో నందూరి రజిని కుమారి, సర్పంచు వీరమనేని యాకాంతరావు, జిల్లా పంచాయతీ అధికారి వసంత, టూరిజం శాఖ జిల్లా అధికారి గోపాల్ రావు, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ హుస్సేన్, డిఈ జీవన్ కుమార్, తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, ట్రాన్స్కో డిఈ శ్రీధర్ రావు, పిఆర్ డిఈ రామలింగాచారి, ఏఈ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రశాంతి, ఎంపీఓ రవికుమార్, ఆలయ పాలక మండలి సభ్యులు బజ్జూరి వేణుగోపాల్, అర్చకులు డివిఆర్ శర్మ, ఆలయ సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు.

లింగమంతుల దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో లింగమంతుల స్వామి దేవాలయాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సందర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పరపల్లి గ్రామంలో రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే లింగమంతుల జాతరను విజయవంతంగా జరుపుకోవాలని, ఆ దేవుడు ప్రజలందరినీ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, ఉప్పరపల్లి గ్రామ ఇన్చార్జి సర్పంచ్ ఎలవైన సారయ్య యాదవ సంఘం కుల పెద్దమనిషి ఎసల్ల కట్టయ్య, ఉప్పరపల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మంచాల యాకరాజ్యం, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు నజీర్ అహ్మద్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు నీలం దుర్గేష్ ,కమటం శ్రీనివాస్, ఆగే వెంకన్న, ఎర్రల కుమారస్వామి, వీరబోయిన సుమన్, మండల గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ద్విచక్ర వాహనాలు పంపిణీ చేయాలి


నవతెలంగాణ-మహబూబాబాద్

సీఎం కేసీఆర్, కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన ద్విచక్ర వాహనాల పంపిణీ హామీ ఎప్పుడు నెరవేరుస్తారని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్‌టియు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, జిల్లా కార్యదర్శి బిల్లా కంటి సూర్యం ప్రశ్నించారు. తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రథమ మహాసభ గురువారం మహబూబాబాద్ పట్టణంలో జరిగింది. భవన నిర్మాణ సంఘం నాయకులు సాంబయ్య, మురళి వెంకన్న అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ ప్రథమ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరైన రవి, సూర్యం మాట్లాడుతూ వందల కోట్ల సంక్షేమ నిధి ప్రభుత్వాల వద్ద మూలుగుతున్నా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను అభివృద్ధి చేయటంలో దృష్టి లేదన్నారు. లేబర్ డిపార్ట్మెంట్లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేసి అప్లై చేసిన అందరికీ కార్డులు డెలివరీ, మ్యారేజ్ డెత్ క్లైములు వెంటనే చేయాలని వారు డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి నెలకి ఐదు వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, అర్హులైన కార్మికులకు డబల్ బెడ్ రూములు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. 13 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకుంది. అధ్యక్షులుగా కట్కూరి సాంబయ్య, ఉపాధ్యక్షులుగా నేరేళ్ల బలరాం, అన్నారపు వినోద్,ప్రధానకార్యదర్శిగా జెల్ల మురళి, సహాయ కార్యదర్శిగా ఎండి.మౌలానా, రామగిరి నాగరాజు, కోశాధికారిగా సగం వెంకన్నతో పాటు బిక్షం యాకయ్య లక్ష్మణ్, తాటి కృష్ణ, కొల్లం వినయ్ ఎన్నికయ్యారు.

కరెంటు కోతలను నివారించాలి

మండల సభ దృష్టికి తీసుకువెళ్లిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-పాలకుర్తి



కరెంటు కోతలకు సమయపాలన లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కరెంటు కోతలను నివారించేందుకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు ప్రజా ప్రతినిధులు మండల సభ దృష్టికి తీసుకు వెళ్లారు. గురువారం ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సభలో వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు పలు సమస్యలను లేవనెత్తారు. కరెంటు కోతలకు సమయపాలన లేదని, ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో అర్థం కావడం లేదని, కరెంటు సరఫరా సమయాలను విద్యుత్ శాఖ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలన్నారు. లూజ్ లైన్లతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యను పరిష్కరించడంలో ట్రాన్స్కో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజాప్రతినిధులు ఆరోపించారు. విద్యుత్ సమస్య పాతదైనప్పటికీ అధికారులు కొత్తగా వస్తున్నారని, సమస్య పరిష్కారం కోసం నెలలు గడుస్తున్నాయని అన్నారు. లూజు లైన్ల సమస్య పరిష్కారం కోసం 100 విద్యుత్ స్తంభాలను దాతల సహకారంతో ఉచితంగా అందజేస్తానని జడ్పీ ఫ్లోర్ లీడర్ పుష్కురి శ్రీనివాసరావు మండల సభకు తెలిపారు. వ్యవసాయానికి ఉపయోగపడేందుకు మండల సమైక్య ఆధ్వర్యంలో డ్రోన్ స్ప్రే యంత్రాలను అందజేయాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్లస్టర్లలో మార్పులు, చేర్పులు చేయాలని డిమాండ్ చేశారు. పశు వైద్యశాలకు అందుబాటులో ఉన్న వల్మీడీని చెన్నూరు పశువైద్యశాలకు అనుసంధానం చేశారని దీనితో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పాలకుర్తికి మార్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు అందెందుకు పైపులైన్ల ఏర్పాట్లను పూర్తి చేయలేదని, మిషన్ భగీరథ నీరు సక్రమంగా అందడం లేదని పలువురు ఎంపీటీసీలు మండలసభ దృష్టికి తీసుకువచ్చారు. మిషన్ భగీరథ నీటి పేరుతో గ్రామాల్లో ఉన్న బోర్ల ద్వారా నేటి సరఫరాను చేస్తున్నారని. అనంతరం ఎంపీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి.మదర్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.సర్వర్ ఖాన్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





బాధిత కుటుంబానికి నమిండ్ల పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో చొప్పరి స్వరూప అనారోగ్యంతో బాధపడుతున్న క్రమం లో గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,టౌన్ అధ్యక్షులు కుసం రాంచందర్,వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ రేణుకుంట్ల శివ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంలో ఉపసర్పంచ్ సుమన్ ఆదర్శం



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్ 15వ సారి రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచాడు. మండల కేంద్రంలోని సురేఖ ఎంఎస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ఉపసర్పంచ్ సుమన్ పాల్గొని 15వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సుమన్ కు ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, సూపరింటెండెంట్ అనురాధ, ఎంపీ ఓ రంజిత్ కుమార్, పి హెచ్సి వైద్యాధికారి సాయికష్ణ ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు.

సౌందర్య కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూర్ మండల కేంద్రానికి చెందిన చింతపట్ల సౌందర్య కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకొని అండగా ఉంటానని ఆత్మకూర్ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు.గురువారం రోజున సౌందర్య మతిచేందిన విషయం తెలుసుకున్న రవీందర్ ఆమె మతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సౌందర్య కుటుంబసభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు, ఓబిసి నియోజకవర్గ కన్వీనర్ తిరుపతి, ఉప్పుల సుదర్శన్, డైరెక్టర్ జైపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు, కార్యదర్శి అలవాల రవి, అంజలి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును జయప్రదం చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని గోరుగుట్ట తండా గ్రామ పంచాయతీ పరిధిలో నేటి నుండి కంటి వెలుగు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రజలందరూ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ బానోతు సర్పంచ్ వెంకన్న నాయక్ కోరారు. గ్రామంలో గురువారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమం లో వార్డుసభ్యులు అకిలి, ఆశా వర్కర్ రాధిక,నాయకులు చంద్రశేఖర్, భోజ్య, హరిసింగ్, బుచ్య తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో కంటి వెలుగు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని సర్వాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ భోగి శ్రీలత రవీందర్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరిగిన కంటి వెలుగు కార్యక్రమంలో గ్రామస్తులకు ఉచిత కంటి పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ మచ్చా అనసూర్య పాల్గొని మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు పెడుతూ పేదలకు అండగా నిలుస్తున్నాడన్నారు. అందరికీ అందుబాటులో కంటి వెలుగు సేవలు అందుబాటులో ఉంటాయని కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దండు సురేష్, డాక్టర్ వంశీ రెడ్డి, వార్డు సభ్యులు, ఆశావర్కర్ లీలాబాయ్, లలిత, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కలెక్టర్‌ను కలిసిన టిజీవోస్



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలె క్టర్‌గా నూతనంగా పదవి బా ధ్యతలు స్వీకరించిన సిక్తా ప ట్నాయక్. గురువారం కలెక్టరే ట్ సమావేశ మందిరంలో ఆ మెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్నిచ్చి స్వాగతించి టీజీవోస్ డైరీ ని బహుకరించిన టీజీవో ఉమ్మడి వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్‌రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు హరికోట్ల రవి, హనుమకొండ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అభివద్ధికి అందరం కలిసి పని చేస్తామని జిల్లా స్థాయిలో అధికారులకు ఏ సమస్యలు ఉన్న పరిష్కారానికి సహకరిస్తామని కలెక్టర్ కు తెలియజేశారు. జిల్లాలో ప్రభుత్వ అభివద్ధి ,సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం లోనే జిల్లాను మొదటి స్థానంలో ఉంచేందుకు నూతన కలెక్టర్ సారధ్యంలో పనిచేస్తామని కో-ఆర్డినేటర్ జగన్‌మోహన్‌రావు హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీజీవో నాయకులు అన్వర్ హుస్సేన్, సురేష్ కుమార్, రాజేష్ కుమార్, ఆసనాల శ్రీనివాస్, రఘుపతి రెడ్డి, చంద్రశేఖర్, అశోక్‌లు తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో నెక్కొండ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

జనవరి 27 నుంచి 31 వరకు కేరళ రాష్ట్రం లోని ఆస్సూర్ పట్టణంలో జరిగిన 4వ దక్షిణ భారత దేశ వైజ్ఞానిక ప్రదర్శనలో నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థు ల ప్రతిభ కనబరిచి బహు మతులను అందుకున్నారు. నెక్కొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యా ర్థినులు బింధు, స్రవంతి గైడ్ టీచర్ రమేష్ బండారి ఆధ్వర్యంలో మాత్రికల ద్వా రా ఎన్కోడింగ్, డీకోడింగ్ అనే అంశాన్ని ప్రదర్శించి కేరళ రాష్ట్ర విద్యాశాఖా విద్యా శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులచే ప్రశంసలు పొంది, న్యాయ నిర్ణేతల చేత బహుమతి అందుకున్నట్లు హెచ్ఎంరంగారావు తెలిపారు. ఈ సందర్భంగా నెక్కొండ ఎంపీపీ జాటోతు రమేష్, సర్పంచ్ యమునారెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ వడ్డే రాజు, హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులను, గైడ్ టీచర్‌ను అభినందించారు.

బాధిత కుటుంబానికి ఇనుగాల ట్రస్ట్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-నడికూడ

పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో (అంబేద్కర్ కాలనీ) ఇటీవల అనారోగ్యంతో మరణించిన కోడెపాక ఆయిలయ్యా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం నింపి ఇనగాల ట్రస్ట్ చెక్ ను కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు జుంకజువ్వ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి రాజు, సోషల్ మీడియా కన్వీనర్ కొడెపాక ప్రశాంత్, సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, డాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌కు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-మట్టెవాడ

కేంద్ర ప్రభుత్వం 2023- 24 కు ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ప్రజలకు, కార్మిక వర్గానికి వ్యతిరేకంగా వుందనీ వ్యతిరేకిస్తూ కరీమాబాద్ సిఐటియు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్‌తోట స్టేట్ బ్యాంకు దగ్గర కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధంచేస్తూ బడ్జెట్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్, భారతదేశంలో ఎదుర్కొంటున్న నిరుద్యోగము, అధిక ధరలు, వేతనాలకోత, దేశ ద్రవ్యోల్బణం, ప్రధాన సమస్యలను ఆలోచించకుండా ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా బిజెపి ప్రభుత్వం 2023-24 బడ్జెట్ తీసుకొచ్చిందనీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలసీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కొత్త బడ్జెట్ దేశ ప్రజల్ని, కార్మికుల్ని, పేద వర్గాలను, మహిళల్ని ఎస్టీ, ఎస్సీ సామాజిక వర్గాలకు ఇబ్బందులు పెట్టే విధంగా ఈ బడ్జెట్ ఉందనీ విమర్శించారు. గత రెండు సంవత్సరాల కాలంలో కరోనా వచ్చి ప్రజలు అతలాకుతలమైన బడ్జెట్లో ఏమాత్రం నిధులు కేటాయించకుండా పెరిగిన ధరల ను ఆలోచించకుండా బడా కార్పొరేటు శక్తులకు సంపన్న వర్గాలకు వారికి లాభాలు సంపాదించుకునే విధంగా ఈ బడ్జెట్ ఉందని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రానికి విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తెలంగాణకు మొండిచేయి చూపి తెలంగాణ ప్రజలను నిరాశకు గురి చేసినటువంటి పరిస్థితి ఈ బడ్జెట్ ఉందనీ అన్నారు.

వలస కూలీలు ఉపాధి హామీ పథకాల నిధుల్ని భారీగా తగ్గించి దేశ ప్రజల్ని కార్మికుల్ని మరింత పేదరికం నెట్టే విధంగా ఈ బడ్జెట్ ఉంది కాబట్టి తక్షణమే ఈ బడ్జెట్ను పునర్ ఆలోచించి పేద ప్రజలకు కార్మికులకు న్యాయం చేసే విధంగా ఉండాలని లేని పక్షంలో కార్మిక వర్గాన్ని ప్రజలను అంతా ఏకం చేసి ఆందోళన ఉధతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు గున్నాల ప్రభకార్, ఎం.ఉపేందర్, మీర్ సాజియా, మాదాసు దివ్య, అప్పాజీ, శ్రీ వాణి ,మేకల సరిత, యాకూబ్ పాషా,ఇస్మాయిల్, మార్గం కిరణ్, జంగారాఘవరెడ్డి, ఖాజావలి, నూర్జహాను, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు ఆదేశాలు ధిక్కరిస్తే షర్మిలాకు తిరుగుబాటు తప్పదు



- తెలంగాణ ప్రజలకు చెప్పలు లేవని షర్మిలా అవహేళన
- కేసీఆర్‌ను విమర్శించే స్థాయి ఆమెకు లేదు..
- కేంద్ర బడ్జెట్ ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం..
- ఆదానీ కింద రైతులను పనిచేయించే మోడీ కుట్ర
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆగ్రహం

నవతెలంగాణ-నర్సంపేట

హైకోర్టు ఆదేశాలు ధిక్కరిస్తే తిరిగి షర్మిలా పాదయాత్రకు తిరుగుబాటు తప్పదని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైఎస్సార్‌టీపీ అధినేత వైఎస్ షర్మిలా సీఎం కేసీఆర్‌ను తనతో పాదయాత్రకు వస్తే బూట్లు కొనిస్తానని చేసిన కామెంట్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు చెప్పులు కూడ లేవని చెప్పడానికే షర్మిలా బూట్లుకొనిస్తానని అవహేళన చేసిందని..కేసీఆర్ విమర్శించే స్థాయి షర్మిలాకు లేదన్నారు. 'తాను పులివెందులకు వస్తాననీ మీ అన్నా జగన్ వస్తాడా' అంటూ పెద్ది ప్రతి సవాల్ చేశారు. ప్రజాస్వామ్య పద్దతిలో పాదయాత్ర చేస్తే అభ్యంతరం లేదని..తిరిగి షర్మిలా అదే వ్యక్తిగత విమర్శలు పునరావృతం చేస్తే అడ్డంకులు ఎదుర్కొక తప్పవని హెచ్చరించారు.

కేంద్రం కేసీఆర్‌ను టార్గెట్ చేసి తెలంగాణ ప్రజలకు ద్రోహం..

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సీఎం కేసీఆర్‌ను టార్గెట్‌చేసి నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు బడ్జెట్ కేటాయింపులో తీరని ద్రోహం చేసిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఫెడరల్ స్ఫూర్తిని పూర్తిగా దెబ్బతీసిందని మండిపడ్డారు. దేశ పటంలో తెలంగాణ రాష్ట్రాన్ని తొలగించేలా ఉందన్నారు. బడ్జెట్‌పై మాట్లాడడానికి రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్ పత్తా లేకుండా పోయారని ఎద్దేవాజేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు వాటా ఎంతో చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాపై బీజేపీ నేతలు మాట్లాడే అర్హతే లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి డిస్కమ్‌లను హస్తగతం చేసుకొందన్నారు. విద్యుత్‌ను ప్రయివేటు పరం చేయడానికి అడుగులు వేసి సరఫరాకు అనేక షరతులు విధిస్తుందని తెలిపారు. దాని ఫలితంగానే తెలంగాణలో తొమ్మిదేండ్ల క్రితం ఉన్న కరెంట్ కోత పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.వ్యవసాయాన్ని అధోగతిపాలు చేస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుందని విమర్శించారు.

ఉపాధిహామీ పథకానికి, సబ్సిడీలకు కేటాయింపుల్లో 40శాతం కుదించేసిందని తెలిపారు. వ్యవసాయానికి ఉపాధిహామీకి అనుసంధానం చేయాలని కేసీఆర్ అసెంబ్లీ తీర్మాణం చేసి కేంద్రానికి పంపించారని తీరా చూస్తే ఆ పథకాన్నే నిర్వీర్యం చేసేందుకే పూనుకోవడం కన్పిస్తుందన్నారు.ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పితే రైతు చట్టాలపై వెనక్కి తగ్గాడని నమ్మామనీ తీరా వాటిని అమలు చేయకుండనే ఆదానీ వంటి కార్పొరేటర్‌ల కింద రైతులను పనిచేయించే కుట్రలకు పాల్పడుదున్నాడని దుయ్యపట్టారు. బీజేపీ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేకమని మరో మారు నిరూపితమైయిందన్నారు. బీజేపీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రజల్లో ఎండగడుతామని తెలిపారు.

రైతులను ఆదుకోని టీఆర్ఎస్ ప్రభుత్వం

కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు



నవతెలంగాణ-పర్వతగిరి

రైతులకు 24 గంటల కరెంటు అని మాయ మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు విమర్శించారు. మండలంలోని నల్లబెల్లి నేషనల్ హైవే ఎన్‌హెచ్ 365 క్రాస్ రోడ్ వద్ద నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి,ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు,మరియు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగిస్తున్న కెసిఆర్ ప్రభుత్వం రైతులకు కెసిఆర్ 24.గంటల కరెంటు ఇస్తున్నామని అంటూ చట్టసభలో పూటకో మాట చెప్పి రైతులను మోసం చేసింది వాస్తవం కాదా.రైతు ప్రభుత్వం అనుకుంటనే రైతులను మోసం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన డిమాండ్ చేస్తుందని చెప్పారు.అకాల వర్షానికి దెబ్బతిని కొట్టుకపోయిన పంటలను చూసి ఈరోజు వరకు పంటలకు నష్టపరిహారం ఇవ్వని ఎమ్మెల్యేలు, మంత్రులు ఈ ఇకనైనా రైతులకు నష్టపరిహారం తక్షణమే అందించాలి మరియు రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వకపోతే సబ్ స్టేషన్లు ముట్టడిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్,ఇస్తారి శేఖర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి,వైస్ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి,కార్యదర్శులు జెట్టి రామ్మూర్తి,బొట్ల మొగిలి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎడాకుల సంపత్ రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్,గుండ్లపహాడ్ గ్రామ సర్పంచ్ కర్నూరి కట్టయ్య,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య బొసింగ్,మండల బీసీసెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి,మాజీ సర్పంచి ఎరకల రవీందర్,మాజీ సొసైటీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కుల సంఘాల కమ్యూనిటీ హాల్‌కు రూ.15 కోట్ల నిధులు మంజూరు

నవతెలంగాణ-నర్సంపేట

కోర్టు స్టేతో నిలిచిపోయిన కుల సంఘాల కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు ప్రభుత్వం రూ.15 కోట్ల ప్రత్యేక నిధులను మంజూరు చేసిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. గురువారం క్యాంప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పట్టణంలో కుల సంఘాలకు కమ్యూనిటీ హాళ్లను నిర్మించాలని నాలుగేండ్ల క్రితం టీయుఎఫ్ఐడీసీ నిధులను కేటాయించగా నిర్మాణాల ప్రారంభంలో కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం చెబుతూ కోర్టుకెళ్లి స్టే తీసుకొచ్చారని గుర్తు చేశారు. కోర్టు కేసు పరిష్కారం ఆలస్యమౌతున్నందున ఇటీవల నర్సంపేట పర్యటకు వచ్చిన మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ మేరకు కేటీఆర్ సానుకూలంగా స్పందించి రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించి జివో 44 ద్వారా రూ.15 కోట్ల నిధులను మంజూరు చేశారని తెలిపారు. కుల సంఘాలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయడానికి నాటికీ రెండింతల నిధులను మంజూరు తీసుకొచ్చామన్నారు. త్వరలోనే టెండర్‌లు పూర్తి చేసుకొని 10 నెలల్లోపు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు చేసి అప్పగిస్తామన్నారు.ఈ సమావేశంలో రైతు సమన్వయ సమితి రాష్ట్ర డైరెక్టర్ రాయిడీ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నల్లా మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, గుంటి కిషన్, నామాల సత్యనారాయణ, బండి రమేష్, పీఏసీఎస్ చైర్మన్ మురాల మోహన్ రెడ్డి, కౌన్సిలర్‌లు శీలం రాంబాబు, నాగిశెట్టి ప్రసాద్, జుర్రు రాజు యాదవ్, వేల్పుగొండ రాజు, గందె చంద్రమౌళి, గోనె యువరాజు, వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, పెండ్యాల యాదగిరి, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పుట్టపాక కుమారసాస్వామి తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జాతీయుల సేవలకు గుర్తింపు



నవతెలంగాణ-హన్మకొండ

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జాతీయుల సామాజిక సేవలను గుర్తించి పార్లమెంటు లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ యోజ న పథకం జాతీయులకు ఉపయుక్తంగా ఉంటుందని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కష్ణమాచార్యులు అన్నారు. హనుమ కొం డ జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మమాతసంఘం ఆధ్వర్యంలో గురువారం హనుమ కొండ చౌరస్తాలో పిఎం విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ యోజన పథకాన్ని ప్రవేశ పెట్టిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కష్ణమాచార్యులు మాట్లాడుతూ పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రదాన మంత్రి విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ యోజన 2023 పథకం ప్రవేశ పెట్టడం చరిత్రాత్మకమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా సంఘాల నాయకులు వీణవంక సదానందం,కొత్తగట్టు బ్రహ్మం,అలుగోజు కష్ణమూర్తి, శ్రీరామోజు నాగసోమేశ్వరాచారి,డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,గజ్జెల వీరన్న,మహేశ్వరం బిక్షపతి,గజ్జెల చక్రపాణి,అడ్లూరి మల్లిఖార్జున్, పబ్బోజు సత్యనారాయణ,సిద్దోజు వీరన్న,బొల్లోజు బ్రహ్మచారి,గట్టెపెల్లి రామానంద సాగర్,పానుగంటి శ్రీధర్,ఓరుగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : దేశ చరిత్రలో విశ్వకర్మల కోసం కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా ప్రత్యేక బడ్జెట్ కేటాయించడంపై వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బండ్లోజు నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి సతీష్ కుమార్ సంయుక్తంగా మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో పీఎం విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ పేరుతో విశ్వకర్మ హస్తకళల/ చేతివత్తుల అభివద్ధి కొరకు ఆర్థిక ప్యాకేజీని ఇవ్వనున్నట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో పేర్కొనడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. తమను గుర్తించి, తమ అభ్యున్నతికి ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టినందుకుగాను కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి జిల్లా విశ్వబ్రాహ్మణ /విశ్వకర్మ సంఘం పక్షాన హదయపూర్వక కతజ్ఞతలు తెలియజేశారు.

నూతన కలెక్టర్‌ను కలిసిన టీఎన్‌జీవోలు



నవతెలంగాణ-సుబేదారి

హమ కొండ జిల్లా టీఎన్జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీఓస్ యూనియన్ బాధ్యులు నూతనంగా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సిక్త పట్నాయక్ గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి కొరకు అందరం కలిసి పనిచేద్దాం అని పేర్కొంటూ జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుదామని పేర్కొన్నారు. ఉద్యోగులకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లా అభివధి కొరకు కషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికేల రాజేష్,కేంద్ర సంఘం నాయకులు షణిగరపు శ్యామ్ సుందర్, రాము నాయక్, దాస్య నాయక్, జిల్లా నాయకులు సలీం, రాజమౌళి, శ్రీనివాస్, సురేష్, రాజ్యలక్ష్మి, శ్రీలత, జయంతి, పావని, యమునా, రాజమణి, శిరీష, కల్యాణి, లక్ష్మి, ఉస్మాన్, శ్రీనివాస్, గోపి కష్ణ, లక్ష్మి ప్రసాద్, రాజేష్ ఖన్నా, భరత్, రాజీవ్, అనూప్, ప్రణయ్, ఉదయ్, కుమార స్వామి, పృథ్వి,అశోక్,శ్యామ్,వెంకన్న, ప్రణీత్, నవీన్, మల్లేశం, హరినాథ్, రామాంజనేయులు, పైడిద్దా రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణాన్ని మరిచిన నేతలు : కాంగ్రెస్



నవతెలంగాణ-ఐనవోలు

గ్రా మాన్ని పరిపాలించే గ్రామ పంచాయతీ కార్యాలయంను కూల్చివేసి కొత్త భవనానికి శంకుస్థాపన చేసి ఏడాది గడుస్తున్నా నేటికీ ఎలాంటి నిర్మాణం చేపట్టకపోవడాన్ని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. గురువారం మండలంలోని కక్కిరాల పల్లి గ్రామంలో కాంగ్రెస్ మం డల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ నూతన నిర్మాణ ప్రదేశాన్ని పార్టీ నాయకులు పరిశీలించారు. దేశ,రాష్ట్రలకు మూల స్తంభాలాంటి గ్రామాలను అభివద్ధి పరచాల్సింది పోయి సొంత లాభాలకు పరితపిస్తున్న అధికార పార్టీ నాయకులు, ఉన్నతశ్రేణి ప్రజా ప్రతినిధులు కక్కిరాలపల్లి గ్రామ పంచాయతీ నిర్మాణం పనులు మొదలుపెట్టి త్వరతగతిన పూర్తి చేసి ప్రజా క్షేమం కొరకు గ్రామపంచాయతీ కార్యాలయం నుండి పరిపాలన అందించాలని లేనిపక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా కక్కిరాలపల్లి గ్రామ ప్రజలను అందరినీ ఏకం చేసి సొంత లాభం కొరకు పార్టీల జపం చేసే నాయకుల భరతం పడతామని అన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ ప్రధాన కార్యదర్శి కూసచిరంజీవిరెడ్డి, మండల అధికార ప్రతినిధి కొత్తూరు సునీల్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మినేని రాకేష్ రెడ్డి, కక్కిరారాలపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు పైన్ల సంపత్, ఉపాధ్యక్షులు కంజర్ల తిరుపతి, రవీందర్, గ్రామ ప్రధాన కార్యదర్శి ఆరూరి అశోక్, కాటబోయిన రవి,గ్రామ యూత్ అధ్యక్షులు కాటబోయిన రంజిత్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి చాంద్పాషా, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకువరం సీఎం రిలీఫ్ ఫండ్ : దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

వివిధ రకాల జబ్బులతో బాధపడి ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకునే పేదవారికి సీఎం రిలీఫ్ ఫండ్ కెసిఆర్ పెట్టిన వరం లాంటిదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.గురువారం హనుమకొండ 31 డివిజన్ హంటర్ రోడ్ హనుమకొండ లోని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు ,మాజీ కార్పొరేటర్ మాడిషెట్టి శివ శంకర్ తో కలసి పంపిణి చేశారు. చెక్కులను పంపిణీ చేసిన అనంతరం ప్రభుత్వ చీఫ్ విప్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల అవసరాలకు ఆరోగ్య బాగోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అలకుంట వెంకన్న ,మాజీ అధ్యక్షులు వేల్పుల వేణుగోపాల్, డివిజన్ పెద్దలు, సీనియర్ నాయకులు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

8 ఎంవీఏ పవర్ నూతన ట్రాన్సార్మర్ ఏర్పాటు చేసినట్లు ట్రాన్స్‌కో ఏఈ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. బుధవారం ఏఈ విలేకరులతో మాట్లాడుతూ, మండలంలోని ఎల్కతుర్తి సబ్‌స్టేషన్ పరిధిలోగల రైతులకు, రబీ సీజన్లో పంటలకు ఎక్కువ విద్యుత్ వినియోగం జరుగుతున్న నేపథ్యంలో కోతలను నియంత్రించే క్రమంలో భాగంగా ఎల్కతుర్తి సబ్‌స్టేషన్ పరిధిలో 8-ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ డిఈ సౌమ్య నాయక్ ఏర్పాటు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మాట్లాడుతూ రబి సీజన్లో మండల పరిధిలో వ్యవసాయానికి మరియు ఇతర విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రైతుల కోరిక మేరకు 5-ఎంవీఏ పిటిఆర్ ను తీసేసి అయిదు గంటలు శ్రమించి 8-ఎంవిఏ పిటిఆర్ ను సబ్ స్టేషన్ లో అమర్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో ఏడిఈ పైడయ్య, ఎంఆర్టి డిఈ శ్రీధర్, ఎస్పిఎం ఎడిఈ జానకిరామ్, టిఆర్ఈ ఎఈ గంగరాజు, ఎఈ లక్ష్మణ్ సిబ్బంది పాల్గొన్నారు.

జీవో 70 ను రద్దు చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

వికలాంగులకు ఆసరా పెన్షన్ల ఆదాయపరిమితి విధించే ప్రభుత్వ జీవో నెంబర్ 17 ను తక్షణమే రద్దు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తులు చేసుకున్న దివ్యాంగులందరికీ పరికరాలు, రుణాలు, పెండింగ్లో ఉన్న వివాహ ప్రోత్సాహకాలు తక్షణమే విడుదల చేయాలని టిఆర్విఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మున్నాభాయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో వికలాంగులకు 5 శాతం నిధులు కేటాయించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమం కోసం నిధులు కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖలన్నిటిలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

పార్టీ గెలుపు కోసం పాటుపడాలి

నవతెలంగాణ-శాయంపేట

బిజెపి పార్టీ కార్యకర్తలు రాబోయే ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం పాటుపడాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మండల ఇంచార్జ్ గుజ్జ సత్యనారాయణ రావు అన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించి మాట్లాడుతూ గ్రామాల్లో బూత్ కమిటీలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగించడానికి, ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డం రమేష్, ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ, మేకల సుమన్,నవీన్, రమణారెడ్డి, విద్యాసాగర్, దేవరాజ్, శ్రీకాంత్, ఎర్ర రాకేష్ రెడ్డి, కాజా పాషా, రాఘవేంద్రశర్మ, స్రవంతి, కరుణాకర్, శివ, రమేష్, శ్రీనివాస్, విద్యాసాగర్, బుచ్చిబాబు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన 108 సిబ్బంది



నవతెలంగాణ-సుబేదారి

108 సిబ్బంది గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నూతనంగా బాధ్యతలు తీసుకున్న కలెక్టర్ సిక్తపట్నాయక్‌ను కలిసి పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. కలెక్టర్ వారితో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో 108ప్రాజెక్టు అధికారి శివ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



అదనపు వినియోగ చార్జీలను తక్షణమే రద్దు చేయాలి







నవతెలంగాణ-కాజీపేట

విద్యుత్ అదనపు వినియోగ చార్జీలను తక్షణమే రద్దు చేయాలని సిపిఎం కాజీపేట మండల కార్యదర్శి తొట్టే మల్లేశం అన్నారు. నిట్ వరంగల్ సమీపంలోని కరెంటు ఆఫీస్ ముందు సీపీఎం పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో ఏసిడి చార్జీలను తక్షణమే రద్దు చేయాలని గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తొట్టే మల్లేశం హాజరై మాట్లాడుతూ గత సంవత్సరం 300 యూనిట్స్ పైన వినియోగదారులకు ఒక్క సంవత్సర ఏసీడీ చార్జీలను వసూలు చేస్తామని తరువాత వసులు ఉండదని చెప్పిన ప్రభుత్వం నేడు జనవరి బిల్లులో ఏసీడీ బిల్లును కలిపి అధిక మొత్తంలో పేద ప్రజలపై, మీటర్ పై ఏసీబీ చార్జీలను వసూలు చేస్తుందని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థలకు, పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇచ్చి విద్యుత్ మొండి బకాయిలను వసూలు చేయలేని ప్రభుత్వం విద్యుత్ సంస్థకు 37 వేల కోట్ల అప్పు కట్టలేని ప్రభుత్వం విద్యుత్ సంస్థ నష్టాల్లో ఉందని పేద ప్రజలపై భారాలు వేయడం సరికాదని విమర్శించారు. రాబోవు కాలంలో విద్యుత్ సంస్థను ప్రైవేటుపరం చేసి ఎస్సీ ఎస్టీలకు సెలూన్, లాండ్రీ షాపులకు ఇస్తున్న సబ్సిడీలు ఎత్తివేసే దూరంలో ప్రభుత్వం ఉందని అన్నారు.

అధిక ధరలతో సతమతమవుతున్న పేద ప్రజలకు విద్యుత్ భారం మోయలేని విధంగా ఉందని తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గడ్డం అశోక్, ఓరుగంటి సాంబయ్య, రవి, వేణు, అనిల్, జంపన్న, యేసు, రజిత, స్రవంతి, నాముకు, సునీత, వెంకట్రాజం తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : మండల కేంద్రం వేలేరు సబ్‌స్టేషన్ ముందు విద్యుత్ వినియోగదారులపై ఏసీడీ చార్జీలను తక్షణమే రద్దు చేయాలని, సిపిఎం జిల్లా కమిటీ పిలుపు మేరకు గురువారం రోజు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) మండల బాధ్యులు వేల్పుల రవి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఎంపీడీసీఎల్ డిస్క్ పరిధిలోని గృహ వినియోగదారులకు జనవరి నెల కరెంటు బిల్లులు అదనపు వినియోగ డిపాజిట్ (ఏసీడీ) పేరిట పేద, మధ్యతరగతి, వినియోగదారుల పైన భారం మోపడం అన్యాయం వెంటనే ఏసీడీ చార్జీలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం 2022 విద్యుత్ సవరణ బిల్లు ప్రకారం రాబోయే రోజుల్లో ప్రీపెయిడ్ బిల్లుల విధానం తీసుకొని రావాలనే ఆలోచన ఉంది. ఎవరికి ఉచిత విద్యుత్ ఇవ్వరు,వ్యవసాయ బావులు 100 యూనిట్ల లోపు వత్తులకు ఇస్త్రీ డబ్బాలకు సెలూన్ షాపులకు ఎస్సీలకు ఫ్రీ కరెంటు ఇవ్వడం భవిష్యత్తులో ఉండదు. విద్యుత్ ప్రైవేట్ కరణ చేయడానికి పూనుకుంటుందని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతామని చెబుతున్నా ప్రభుత్వం ప్రజలపై భారాలు వేయడం అన్యాయమన్నారు.

విద్యుత్ సంస్థలకు రాష్ట్ర ప్రభు త్వం గత ఐదు సంవత్సరాల నుండి ఇవ్వాల్సిన 37వేల కోట్ల తక్షణమే ఇవ్వాలి, విద్యుత్ బిల్లులు చెల్లించని మొండి బకాయిలను వసూలు చేయాలని ప్రభుత్వ ఆఫీసులో బకాయిలను విడుదల చేసి విద్యుత్తు సంస్థలకు ఇవ్వాలని, విద్యుత్ పంపిణీలో వస్తున్న నష్టాలను పూడ్చితే ప్రజలపై ఇలాంటి బారాలు ఉండవు కాబట్టి పాలకులు చిత్తశుద్ధితో పై సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజలపై ఏసీడీ చార్జీల పేరుతో మోపిన భారాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం భాద్యులు బాణాల సుధాకర్, కొయ్యడ శంకర్, గడ్డమీద శ్రీనివాస్, వెంకన్న, మహేష్, రజిత, రేనా తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదేశాల మేరకు ఏ సి డి విద్యుత్ చార్జీలు వెంటనే రద్దు చేయాలి, రైతులకు నాణ్యమైన 3 ఫేస్ విద్యుత్ సరఫరా అందించాలని కోరుతూ గురువారం నడికూడ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి ఎఇ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం మండలపార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తర్వాత కూడా ప్రజలపై ఎసిడి విద్యుత్ చార్జీల పేరుతో భారం మోపడం దారుణమని, రైతులకు 24 గంటల 3 ఫేస్ విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెబుతూ కనీసం 12 గంటలు కూడా ఇవ్వడం లేదని, ఈ నెల రోజుల నుండి ఎప్పుడు ఇస్తున్నారో కూడా తెలియక, పంటలకు నీరందక రైతులు అయోమయానికి గురవుతున్నారన్నారు. ఇప్పటికైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలపై మోపిన ఏసిడి చార్జీలు రద్దు చేయాలని, రైతులకు నాణ్యమైన వ్యవసాయ విద్యుత్ సరఫరా అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కో-ఆర్డినేటర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, నడికూడ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ మలహల్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి నవీన్, మండల ఉపాధక్షులు మార్క రమేష్‌గౌడ్, మీడియా కోఆర్డినేటర్ కోడెపాక ప్రశాంత్, రాయపర్తి ఎంపీటీసీ శ్రీలత-మల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని, వివిధ గ్రామాల అధ్యక్షులు, బైరపాక భద్రయ్య, బళ్ళ రమేష్, ప్రధానకార్యదర్శులు తలగంపరాజు, బొమ్మకంటి విజేందర్, కాంగ్రెస్ నాయకులూ గుండాశంకరయ్య, బుర్ర సురేం ధర్, కోడెపాక కరుణాకర్, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, పాసకురి శంకర్‌రావు, ముత్యం, రాయిడి జీవన్‌రెడ్డి, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'చల్లా' తోనే గ్రామాల అభివృద్ధి : కంది



నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తోనే అన్ని గ్రామాలు ఆద ర్శంగా అభివృద్ధి చెందుతున్నాయని డీసీసీబీ డైరెక్టర్ పెంచికలపేట పాక్స్ చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం కామారం గ్రామంలో సెంట్రల్ లైటింగ్, రూ.70 లక్షలతో సీసీరోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో నూత న సీసీ రోడ్డు కు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ధర్మారెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారం గ్రామ కోట స్వరూప సంజీవ, ఉప సర్పంచ్ కాసర్ల శ్రీనివాస్, పాక్స్ డైరెక్టర్ తోట కుమార్ స్వామి వార్డు సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

ఏసీడీ చార్జీలు ఎత్తివేయాలని సీపీఎం ధర్నా



నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యుత్ శాఖ ఏసీడీ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న చార్జీలను వెంటనే ఎత్తివేయాలని సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం చింతగట్టు క్యాంపు విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి గుమ్మరాజుల రాములు హాజరై మాట్లాడుతూ జనవరి నెల కరెంటు బిల్లులో అదనపు వినియోగ డిపాజిట్ ఎసిడి పేరిట పేద, మధ్యతరగతి వినియోగదారులపై అదనపు భారం మోపుడము అన్యాయమన్నారు. వెంటనే ఎసిడి చార్జీలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశల వారిగా సమరశీల పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల నాయకులు పుల్ల అశోక్, మంద సుచందర్, దేవరకొండ రమేష్, జూకంటి పద్మ, సుమన్, సురేందర్, లతా, మౌనిక, అనిఫా, శ్రీనివాస్, రామ, బిక్షపతి, అజీమా, శ్రీధర్, శ్రీను, మౌనిక, వనజ, కుమార్, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేణుగోపాలస్వామి రథోత్సవం

నవతెలంగాణ-ధర్మసాగర్

మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి మొదటి బ్రహ్మోత్సవాలు గురువారం అర్చకులు రంగాచార్యులు, దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.సాయంత్రం 7 గంటలకు గుడి నుండి మొదలయ్యి ప్రధాన పురవీధులైన శివాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం, ప్రభుత్వ కళాశాల,ఉదరోని గడ్డ, ఎర్రగుంట,నెహ్రూ బొమ్మ, మెయిన్ రోడ్ బట్టల షాప్,చాట్ల రాములు దుకాణం,రెడ్డీస్ వినాయక మంటపం, తోకలోల వాడ, బంగ్లా నారాయణ ఇంటి ముందు నుండి గుడి వరకు నిర్వహించారు. భక్తులు, గ్రామస్తులు అందరు రథంనికి నీళ్లతో మంగళగారతలతో భక్తి ఆట పాటలతో స్వామి వారికి మంగళహారాతులు ఇచ్చి స్వామి వారి అనుగ్రహంలు పొందారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొల్లిపాక వనమాల, మాజీ సర్పంచి కూనూరు రాజు, ప్రముఖులు రేడియో సదానందం,నాగవెల్లి యుగంధర్, నాగవల్లి రాజేందర్, పాక శ్రీనివాస్, దేవేందర్, శ్రీనివాస్ భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



యువత చెడు వ్యసనాల పట్ల దూరంగా ఉండాలి

వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవి.రంగనాథ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

యువత చెడు వ్యసనాల పట్ల దూరంగా ఉండాలని వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవీ.రంగనాథ్ పిలుపునిచ్చారు. మండలంలోని ఎల్లాపూర్ శివారు ఆర్బిట్ స్కూల్ సమీపంలోని క్రీడా మైదానంలో ఆరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్‌ఆధ్వర్యంలో కేసీఆర్ ప్రీమియర్ లీగ్ పేరుతో నిర్వహిస్తున్న వర్ధన్నపేట నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముందుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బౌలింగ్ వేయగా సీపీ రంగనాథ్ బ్యాటింగ్ చేసి సందడి చేశారు. ఈ సందర్భం గా సీపీ మాట్లాడుతూ యువత క్రమ శిక్షణ కలిగిన పౌరులుగా ఎదగాలని ఇందుకోసం క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు.

ప్రతిఒక్కరు సమాజంలో బాధ్యతగా పని చేసినప్పుడే నేరాలను అదుపు చేయవ చ్చన్నారు. ప్రతి పౌరుడు ఒక సైనికు డు గా ఎదగాలన్నారు. బాధ్యతగల పౌరులుగా ఎదిగి నప్పుడు యువతకు సమాజంలో గౌరవం ఉటుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ యువతను క్రీడా రంగంలో ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఆరూరిగట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేసీఆర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గంలోనే కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎంతో మంది నిరుపేదలకు, విద్యార్థులకు, క్రీడాకారులకు ఆర్థికంగా అం డగా నిలవడంతోపాటు కరోనా విపత్కర పరిస్థితుల లో వేలాదిమంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు, నగదు అందజేసి ఆర్థికంగా అండగా నిలిచిందన్నారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో భోజన వసతితో 100 రోజుల పాటు ఉచిత శిక్షణను 2018, 2022 సంవత్సరాలలో సుమారు 4వేల ఉద్యోగార్థులకు అందించడం జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటురంగాల్లో కూడా ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని అనేక సందర్భాలలో మెగా జాబ్ మేళాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వీటితో పాటు వద్దులకు, వికలాంగులకు చేయూత అందించడమే కాకుండా ఉపాధ్యాయులకు, చర్చి ఫాస్టర్లను వివిధ వర్గాలకు సమూచిత స్థానం కల్పిస్తూ గౌరవిస్తోందన్నారు.

ఇందులో భాగంగానే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు క్రీడా రంగంలో సైతం ప్రోత్సాహన్ని అందించాలనే సంకల్పంతో ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి రూ.1లక్ష, రెండవ బహుమతి రూ.50వేలతో పాటు సూపర్ 8కు అర్హత సాధించిన ప్రతీ టీంకు (ఫైనల్‌కు అర్హత సాధించిన టీంలు మినహా) రూ.10 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఫౌండేషన్ సెక్రెటరీ అరూరివిశాల్‌కి సీపీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రేణికుంట్ల సునిత‌ప్రసాద్, ఎంపీపీ కేతపాక సునితరాజు, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు గుగులోతు దివ్యరాణిరాజునాయక్, సిరంగి సునీల్, జక్కుల రవ‌జిత‌వెంకటేశ్వర్లుయాదవ్, ఆత్మచైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, పావుశెట్టి శ్రీదర్, పీఏసీఎస్ డైరెక్టర్ భగవాన్‌రెడ్డి, అంచూరి విజయ్‌కుమార్, బండి రజనీకుమార్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

శ్యామల చెరువులో అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలి

కలెక్టర్‌కు 55వ డివిజన్ ప్రజల వేడుకోలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 55వ డివిజన్ పరిధి భీమారం శ్యామల చెరువు సర్వే నెం.642లో అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలని 55వ డివిజన్ ప్రజలకు కలెక్టర్‌ను వేడుకుంటున్నారు. భీమారం శ్యామల చెరువు సర్వే నెం.642 మొత్తం విస్తీర్ణం 67.22 ఎకరాలు ఉందని ఇట్టి చెరువు శిఖం భూమిని కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు చాలా వరకు ఆక్రమించి కట్టడాలను కూడా నిర్మించినట్లు తెలిపారు. అంతేకాకుండా కట్టకు 100ఫీట్ల బఫర్ జోన్‌ను కూడా ఆక్రమించి ఇంటి నిర్మాణాలు చేసి క్రయవిక్రయాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ చెరువు దగ్గరలోనే బొడ్రాయి, బతుకమ్మ ఆట స్థ లం, హనుమాన్ గుడి, అంగన్‌వాడీ కేంద్రాలు కూడా ఏర్పాటు చేసారని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ ప్రదేశంలోనే గ్రామ ప్రజలంతా గ్రామ సమస్యల పరిష్కారం కోసం వేదికగా ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రియల్ వ్యాపారాలు, భూఆక్రమణ దారులు నిర్మాణాలు చేపట్టి క్రయ విక్రయాలు జరిపిన వాటన్నింటికి మూకుమ్మడి అడ్డుకట్ట వేయడానికి ఇట్టిబఫర్ జోన్‌లోనే నిబంధనలకు వ్యతిరేకంగా అధికార పార్టీ నేతల అండదండలతో ఒక ప్రైమరి హెల్త్ సెంటర్ నిర్మాణానికి కూడా అడుగులు వేసినట్లు డివిజన్ ప్రజలు చెబుతున్నారు. ఈ విషయంపై స్థానిక కార్పో రేటర్‌కు పలుమార్లు విన్నవించినప్పటికి పట్టించుకోలేదని డివిజన్ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి భీమారం శ్యామల చెరువుకు బఫర్ జోన్ హద్దులు నిర్ణయించి అక్రమ నిర్మాణాలు చేపడు తున్న హెల్త్ సెంటర్‌తో పాటు అక్రమ నిర్మాణాలు చేపట్టే వ్య క్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని 55వ డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

మద్యం మత్తులో వ్యక్తి దారుణ హత్య

నవతెలంగాణ-కాజీపేట



అరువుగా ఇచ్చిన డబ్బులు అడిగినందుకు మద్యం మత్తులో వ్యక్తిని హత్య చేసిన సంఘటన గురువారం ఉదయం కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలో వెలుగుచూసింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రేటర్ వరంగల్ కాజీపేట మండలం కడిపికొండ గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి జిర్ర ప్రదీప్ (24), అదే గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి పెసరి వినయ్ కుమార్‌కు గతకొద్దిరోజుల క్రితం డబ్బులు అప్పుగా ఇచ్చాడు. గడువు ముగియడంతో తిరిగి డబ్బులు చెల్లించాలని వినయ్ కుమార్‌ను అడగగా గత కొద్ది రోజులుగా వీరి ఇరువురి మధ్య వాగ్వాదం జరుగుతుంది. బుధవారం రాత్రి వినయ్ కుమార్ తన మిత్రుడు గోపితో కలిసి మద్యం సేవించి మద్యం మత్తులో జిర్ర ప్రదీప్‌ను కారులో ఎక్కించుకొని కడిపికొండ, అయోధ్యపురం గ్రామ శివారులోకి తీసుకువెళ్లారు. అక్కడ మళ్ళీ మద్యం సేవిస్తుండగా ప్రదీప్, వినయ్‌ల మధ్య డబ్బుల విషయంలో వాగ్వాదం జరిగింది. దీంతో మద్యం మత్తులో ఉన్న వినయ్, గోపీలు కలసి ప్రదీప్‌ను చితకబాదారు. పక్కనే ఉన్న కర్రలతో కొట్టి హత్య చేయడానికి యత్నించి అక్కడి నుండి వెళ్లిపోయారు. గురువారం ఉదయం అటుగా వెళుతున్న గ్రామ ప్రజలు ప్రదీప్‌ను గమనించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించగా, అపస్మారక ప్రాణాపాయస్థితిలో ఉన్న ప్రదీప్ ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతు ప్రదీప్ మరణించాడు. ప్రదీప్ మరణానికి కారణకులైన పెసర వినయ్ కుమార్, గోపిలపై కేసు నమోదు చేయడం జరిగిందని, నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.

మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి : ఎంపీపీ



నవతెలంగాణ-రాయపర్తి

మహిళలు స్వశక్తితో ఎదిగినప్పుడే సాధికారత సాధించినట్లు అవుతుందని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని కాట్రపల్లి, పెర్కవేడు గ్రామాల్లో గ్రామీణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, శ్రీనిధి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఈ శిక్షణ కేంద్రాలు ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా ప్రగతికి అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడం సంతోషకరమన్నారు. డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ఇస్తూ వారి ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో మండలంలో అధిక సంఖ్యలో కుట్టు మిషన్ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. మహిళలు కుట్టు మిషన్ శిక్షణలో నైపుణ్య సాధించి ప్రభుత్వం అందజేస్తున్న మరిన్ని ఫలాలను అందుపుచ్చుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పెర్కవేడు గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకుడు ఉగా ఉప్పలయ్య తల్లి ఉగా వెంకటమ్మ మరణించగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అశోక్, సర్పంచులు చిన్నాల తారశ్రీ రాజబాబు, బోనగిరి ఎల్లయ్య, ఎంపీటీసీలు బండి అనూష రాజబాబు, బిజ్జల సంధ్య సోమనాథం, బిఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మండల శ్రీధర్, బొమ్మెర వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు నిరుపేదలకు ఇంటి వెలుగు



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకం నిరుపేదలకు ఇంటి వెలుగు అని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మండలంలోని అనంతసాగర్‌లో గురువారం కంటి వెలుగు శిభిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకొని నేత్ర వైద్య పరీక్షలు పొందాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కంటి సమస్యలతో వచ్చిన వృద్దులను ఆప్యాయంగా పలకరించి, ఆసుపత్రి సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ అమితాజీవన్‌రెడ్డి, ఎంపీపీ కేతపాక సునీత, జడ్పీటీసీ సునీత, వైస్ ఎంపీపీ బండా రత్నాకర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

వేతన జీవులకు ఊరట కలిగించని బడ్జెట్ : కడారి భోగేశ్వర్

నవతెలంగాణ-హనుమకొండ

బుధవారం పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వేతన జీవులకు ఊరట కలిగించలేదని ఆదాయపరిమితి పెరిగిన అందరికీ ప్రయోజనం కరువైందని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర అన్నారు. బుధవారం టి పి టి ఎఫ్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.కేంద్రబడ్జెట్ లో విద్య, వైద్యం నిర్లక్ష్యానికి గురవడం చాలా ఆశ్చర్యానికి గురిచేసిందని గత సంవత్సరం మొత్తం బడ్జెట్ లో 2.64 శాతం నిధులు కేటాయించగా ఈ సారి 2.51 శాతానికి , వైద్యానికి గతంలో 2.20 శాతం ఉండగా ఇప్పుడు 1.98శాతానికి పరిమితం చేయడంతో ఉచిత విద్యవైద్యం పేదలకు అందుబాటులో లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తంచేశారు.కేంద్ర బడ్జెట్‌లో విద్యకు 10 శాతం నిధులు కేటాయించాలని కొరారి సూచనలను గత ఏడేళ్ళుగా పట్టించుకోకుండా ఏటానిధులు మరింతగా తగ్గించడంతో పేదలకు విద్య అందని ద్రాక్షగానే మిగిలిందన్నారు. నిర్మలా సీతా రామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ వేతనమాటల గారడీ చేసిందే తప్ప మధ్య తరగతి వేతన జీవులందరికి పన్ను పోటు తప్పదని అన్నారు.




హన్మకొండ కలెక్టర్‌ను కలిసిన వరంగల్ కలెక్టర్



నవతెలంగాణ
7
మహబూబాబాద్, జనగామ
శుక్రవారం 3 ఫిబ్రవరి 2023





అపరిచితుల వాహనాలను అనుమతించద్దు : సీఐ నాగబాబు



నవతెలంగాణ-బచ్చన్నపేట

అపరిచితుల వాహనాలను ఎవరు కూడా తమ ఇంటి ఆవరణలో పెట్టుకోకూడదని నర్మెట్ట సీఐ నాగబాబు అన్నారు. గురువారం మండలంలోని చిన్నరాంచర్ల గ్రామంలో కర్డెన్‌సెర్చ్‌లో భాగంగా ఆయన మాట్లాడుతూ తెలియని వ్యక్తులు ఎవరైనా వచ్చి మీ ఇంటి ముందర వాహనం నిలిపి రేపు పొద్దున వచ్చి తీసుకెళ్తాము అంటే అనుమతించవద్దన్నారు. అలా ఎవరైనా బలవంతం చేస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, వాహన పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట ఎస్సైలు నవీన్ కుమార్, సృజన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సయ్యకు సేవాతర్న అవార్డు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నేలపోగుల గ్రామానికి చెందిన ఎంపిటిసి గుగ్గిళ నర్సయ్య సేవాతర్న అవార్డు గురువారం అందుకున్నారు. విజయ ఫంక్షన్ హాల్లో అభినందన సోషల్ సర్వీస్ సొసైటీ సోషల్ సర్వీస్ చేస్తున్నందుకుగాను అవార్డు అందజేశారు. నర్సయ్య మాట్లాడుతూ నన్ను ఈ అవార్డుకు ఎంపిక చేసిన పెద్దలు, కవులు, కళాకారులు, మీడియా మిత్రులు నన్ను ఎంతగానో ఆదరిస్తున్నటువంటి శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజమౌళి, డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి, డాక్టర్ రుద్రోజు శిరీష, అయిలా సోమనరసింహచారి, జీవై కృష్ణ, ఎలికట్టే ప్రభాకర్,పెద్రోజు సోమేశ్వరచారి, డాక్టర్ వేముల సదానందం, తెలంగాణ ఉద్యమకారుని భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై నిరసనలు







నవతెలంగాణ-మహబూబాబాద్

ఉపాధి నిధులను భారీగా తగ్గిస్తూ జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించడంలో దళితులకు నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం ద్రోహం చేసిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెర రామ్మూర్తి విమర్శించారు.గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేసి బడ్జెట్ ప్రజలను తగలబెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్లో 89 వేల 400 కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్లో 60 వేల కోట్లు మాత్రమే కేటాయించారని దీనివల్ల కూలీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఉపాధి చట్టానికి తూట్లు పొడుస్తూ 2021నుండి క్రమంగా బడ్జెట్లో నిధులు తగ్గిస్తు ఉపాధిని దెబ్బతీయటమేనని, తెలంగాణకు రావలసిన బడ్జెట్లో తీవ్రమైనకోత విధించి వివక్ష పాటించిందని,ప్రభుత్వం ఇచ్చినహామీలు అమలుకు బడ్జెట్లో ఎలాంటి చర్యలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాకాసా జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గణేష్, కెవిపిఎస్ జిల్లా నాయకులు చీపిరి యాకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తేలూరి వీరభద్రం, గుండు సురేష్, లింగోజ్ బ్రహ్మచారి, కెవిపిఎస్ నాయకులు మచ్చ వెంకన్న, పులి రాజేష్, ఖాదర్ బాబా, ఆది, ముళ్ల బాబు, ఇస్లావత్ జోగ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాల దగ్ధం

జనగామ : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ తిరోగమన బడ్జెట్ అని ఇది దళిత వ్యతిరేక మనువాద మతోన్మాద బడ్జెట్ అని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. గురువారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కేంద్రంలో మనువాద మతోన్మాద దళిత వ్యతిరేక కేంద్ర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షకార్యదర్శి తుటి దేవదానం, బొట్ల శేఖర్ మాట్లాడుతూ కేంద్రబడ్జెట్‌లో సామాజిక న్యాయ సాధికారత దళితుల కోసం కేటాయించిన గత బడ్జెట్ కన్న తక్కువ కేటాయించిన ఘనత నేటి మనువాద మతోన్మాదులకే దక్కుతుందని, గత సంవత్సరం 1819.52 కోట్ల రూపాయలు కేటాయిస్తే ఈ సంవత్సరం కేవలం 976.86 కోట్ల రూపాయలు కేటాయించటం సిగ్గుచేటని వారు విమర్శించారు. ఇది దళితుల అభివృద్ధికి వ్యతిరేక బడ్జెట్ అని ఇది మనువాద మతోన్మాదుల బడ్జెట్ అని వారు దుయ్యబట్టారు. ఈ ఆర్థిక సంవత్సరంలో స్కాలర్ షిప్‌లకు కోత పెట్టడం దుర్మార్గమన్నారు. ఉపాధి పనుల కోసం 89 వేల కోట్ల నుండి 60 వేల కోట్ల రూపాయలకు తగ్గించి ఉపాధి హామీ చట్టమే లేకుండా బీజేపీ పాలకులు కుట్రలు చేస్తున్నారని, ఆహార భద్రతకు కూడా నిధులు తగ్గించి దళితులను, గ్రామీణ పేదలను తీవ్ర అన్యాయం గురి చేస్తున్న ఈ మనువాద మతోన్మాదుల బడ్జెట్‌ను కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, రానున్న కాలంలో మతోన్మాద బీజేపీకి వ్యతిరేకంగా పెద్దయెత్తున ఉద్యమించనున్నట్లు వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, గడ్డం యాదగిరి, సహాయకార్యదర్శి మబ్బు ఉప్పలయ్య, జిల్లా నాయకులు బొట్ల శ్రవణ్ కుమార్, మరపాక రమేష్,వంగపల్లి వినోద్ కుమార్, మెడ శోభ, కళ్లెం శైలేజా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలను మోసం చేసిన కేంద్రం

కేంద్ర బడ్జెట్లో గ్రామీణ ప్రాంత నిరుపేదలకు ఉద్దేశించబడిన ఉపాధికూలీలను మోసం చేసేదిగా ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి వెంకట్రాజం విమర్శించారు.గురువారం జనగామ జిల్లా కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్రాజం మాట్లాడుతూ కేంద్రం ఉద్దేశపూర్వకంగానే బడ్జెట్లో కోత విధించిందని, మొత్తంగా ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తేయడమే దాని అంతిమ లక్ష్యం అని అన్నారు. దశాబ్దాలుగా పోరాటం చేసి సాధించుకున్న ఒకే ఒక చట్టాన్ని నీరుగారిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.గతసంవత్సరం కన్నా ఈ సంవత్సరం 29 వేల కోట్లు తగ్గించడం అత్యంత దారుణం అన్నారు. ఇలా అయితే గ్రామీణ ప్రాంతాల్లో 100 రోజులు పని దినాలు ఎలా కలిపిస్తారని ప్రశ్నించారు. ఈ చట్టాన్ని వామపక్షాలు తీసుకొచ్చినవ్ అన్న అసూయతోనే దీని పట్ల పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని, అయితే వామపక్షాలతో, ఎర్రజెండాతో పెట్టుకున్న ఎవరికి చరిత్రలో స్థానం లేకుండా పోయిందని ఈ సందర్భంగా వెంకట్రాజం హెచ్చరించారు. దీనిపై రాబోవు రోజుల్లో గ్రామీణ ప్రాంత పేదల్ని సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్, సోమ సత్యం, పుతుకనూరి ఉపేందర్, గంగాపురం మహేందర్, సాంబరాజు దుర్గాప్రసాద్, వడ్లకొండ సుధాకర్, పుల్ల రాజేశ్వరి, అనూష తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో దివ్యాంగులకు మొండి చేయి

పాలకుర్తి : కేంద్ర బడ్జెట్‌లో దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వకుండా మొండి చేయి చూపారని దయన్న దివ్యాంగుల సేవ సమితి పాలకుర్తి నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్యలు ఆరోపించారు.గురువారం పాలకుర్తిలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల సమావేశంలో వారు మాట్లాడుతూ దివ్యాంగులను మోసంచేసిన బిజెపిని రానున్న రోజుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెటులో వికలాంగులను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పూర్తిగా స్మరించిందని. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది బడ్జెట్లో వికలాంగులకు కేటాయింపులు ఒక శాతం మాత్రమే పెరిగిందన్నారు. 2022-23 బడ్జెట్లో వికలాంగులకు కేటాయించిన నిధుల్లో రూ.196 కోట్లు వినియోగించలేదని, ప్రస్తుత బడ్జెట్లో గత ఏడాది కంటే ఒక శాతం అదనంగా వికలాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. వికలాంగ హక్కుల చట్టం అమలు కోసం గత ఏడాది రూ.240.39 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది రూ.150 కోట్లకు దిగజారిందని. ఈ ఏడాది రూ.90 కోట్లు కోత పెట్టడంతో ఈ చట్టాన్ని ఏవిధంగా అమలు చేస్తారనే ఆందోళన వికలాంగుల్లో నెలకొందని అన్నారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా జాతీయ వికలాంగుల పెన్షన్కు రూ.290 కోట్లే కేటాయించారని, గత పదేళ్లుగా నెలకు రూ.300గా ఇస్తున్న పింఛను పెంచాలన్న డిమాండ్‌ను కేంద్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దివ్యాంగులు బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెపుతారని, దివ్యాంగులను విస్మరించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి, దిండిగల వెంకన్న,భీరెల్లి నర్సయ్య, భూక్య బిక్కు, మధు పాల్గొన్నారు.

పేద, బలహీన వర్గాలకు వ్యతిరేకం కేంద్ర బడ్జెట్

చిన్నగూడూరు : పేదలు, బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకంగా కేంద్ర బడ్జెట్ ఉందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ అన్నారు.గురువారంవిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 90 శాతం వ్యవసాయం మీద ఆధారపడుతున్న రైతులకు వ్యతిరేకంగా కేంద్ర బడ్జెట్ రూపొందించారన్నారు. ఎరువులు, క్రిమి సంహారక మందులు, పెట్రోల్, డీజిల్ ధరలతో రైతులు సతమతమవుతున్నారని, ఎరువులపై సబ్సిడీలు ఎత్తేస్తే మరింత భారం పెరుగుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చేలా బీఆర్ఎస్ శ్రేణులు కృషి చేయాలన్నారు.ఈకార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ చెన్నయ్య శ్రీరాములు, యాకయ్య, రామచంద్ర, శ్రీనివాస్ పాల్గొన్నారు.





ఉపాధి కూలీలను మోసం చేసిన కేంద్ర బడ్జెట్

లింగాలఘనపురం : కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వ వార్షిక బడ్జెట్లో గ్రామీణ ప్రాంత నిరుపేదలకు ఉద్దేశించబడిన ఉపాధి హామీ చట్టానికి నిధుల కేటాయింపులో భారీగా కోత విధించడాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్ తీవ్రంగా విమర్శించారు.గురువారం మండలంలోని కుందారం క్రాస్ రోడ్ వద్ద సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టి బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కేంద్రం ఉద్దేశపూర్వకంగానే బడ్జెట్లో కోత విధించిందని, మొత్తంగా ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తేయడమే దాని అంతిమలక్ష్యం అన్నారు. దశాబ్దాలుగా పోరాటం చేసి సాధించుకున్న ఒకే ఒక చట్టాన్ని నీరుగారిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

తెలంగాణ విభజన హామీల ఊసేలేని నిర్మలమ్మ బడ్జెట్

కురవి : కేంద్ర బడ్జెట్ పూర్తిగా తెలంగాణ రాష్ట్రాన్ని నిరాశపరిచిందని రాష్ట్ర విభజన హామీల అమలు కై ఒక్క పైసా కేటాయించని బడ్జెట్ పూర్తిగా తిరోగమిక బడ్జెట్ అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి విమర్శించారు. సిపిఐ కురివి మండల సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రం గుడి సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధంచేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆహారం, ఎరువులు, వంట గ్యాస్‌పై 28% సబ్సిడీ తగ్గించడం, ఆరోగ్యానికి కేటాయింపుల్లో భారీగా కోత విధించడం, ఉపాధి హామీ, పీఎం కిసాన్,ఫసల్ భీమ యోజన నిధులలో కోత విధించడం,ఆహార భద్రతకు 31% బడ్జెట్ తగ్గించడం, నిరుద్యోగులకు ఎలాంటి హామీ లేకపోవడం ఈ బడ్జెట్ పూర్తిగా అంకెల గారడి మాటల మాయాజాలంతో కూడినదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, మండల కార్యదర్శి కరణం రాజన్న, తురక రమేష్ ,బుర్ర సమ్మయ్య, దొంతు రామ్మూర్తి, బొల్లం ఉప్పలయ్య, నల్లు నరేందర్ రెడ్డి, నిలుగొండ నాగేశ్వరరావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించాలి



నవతెలంగాణ-పాలకుర్తి

భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు ఇతర సబ్జెక్టుల ఉపాధ్యాయుల తరహాలో పదోన్నతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండల విద్యాశాఖ నోడల్ అధికారితో పాటు, మండలంలోని పలు పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ భాషా పండితులు 6,7,8 తరగతులకే బోధన చేయాల్సి ఉండగా 9,10 తరగతులకు సైతం బోధన అందిస్తున్నామన్నారు.అదనపు భారం అయినప్పటికీ 9,10వతరగతులకు బోధనచేస్తున్న భాష పండితులను ప్రభుత్వం గుర్తించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం పండితుల పదోన్నతుల విషయంలో నిర్లక్ష్యం వహించినట్లయితే 10వతరగతి వార్షిక మూల్యాంకనం బహిష్కరిస్తామన్నారు.ఈకార్యక్రమంలో తొర్రూరు, వల్మిడీ, విస్నూరుపాఠశాల తెలుగు, హిందీ భాష, వ్యాయామ ఉపాధ్యాయులు కొప్పుల తులసి, అబ్దుల్ మజీద్, మాధవి, ఆంజనేయులు, నవేద నజియా, వకుల, సంజీవ్ పాల్గొన్నారు.

బాధితురాలును పరామర్శించిన జెడ్పీటీసీ గుడి



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం కుందారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంతగల్ల రామచందర్ సతీమణి శశికళ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా గురువారం బీఆర్ఎస్ రాష్ట్రయువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ నాగేందర్, బోయినీ రాజు, నవాబుపేట ఎంపీటీసీ తీగల సిద్ధు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేయాలని యునైటెడ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ యూజెడబ్ల్యూఏ రాష్ట్ర కన్వీనర్ మొగురం రమేష్ అన్నారు. యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ (యుజేడబ్ల్యుఏ) తెలంగాణ రాష్ట్ర కో-కన్వీనర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జిగా మహబూబాద్ జిల్లా తొర్రూరు డివిజన్‌కు చెందిన కొమ్మనబోయిన యాకయ్య యాదవ్‌ను యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ (యుజేడబ్ల్యుఏ) రాష్ట్ర కన్వీనర్ మొగురం రమేష్ నియమించారు. ఈ సందర్భంగా యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ మొగురం రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో యూజెడబ్ల్యూఏను బలోపేతం చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. నూతనంగా నియమకమైన కొమ్మనబోయిన యాకయ్య యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి తగిన న్యాయం చేస్తానని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో యూజెడబ్ల్యూఏను బలోపేతం చేస్తానని, వర్కింగ్ జర్నలిస్టులకు ఏసమస్య వచ్చినా రాత్రనకా పగలనకా సమస్య పరిష్కారం కోసం శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

జర్నలిస్టు గిరిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-తొర్రూరు

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు నవతెలంగాణ రిపోర్టర్ గిరి యాదవ్‌పై దాడి చేయించిన మోత్కూరు మున్సిపల్ చైర్మన్ భర్త పై, దాడి చేసిన అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తొర్రూరు డివిజన్ యాదవ జర్నలిస్టు కొమ్మనబోయిన యాకయ్య యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో యాదవ జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపల్ చైర్మెన్ తనపై వార్త రాశాడన్న నెపంతో నవతెలంగాణ మోత్కూరు రిపోర్టర్ గిరియాదవ్ పై దాడి చేయడం బాధాకరమన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మున్సిపల్ చైర్మన్ భర్త అనుచరులు విలేకరి ఇంటి మీదకు వచ్చి దాడి చేయడం అమానుషమన్నారు. విలేకరిని కొట్టి, గిరి భార్య, తల్లి పట్ల అనుచితంగా ప్రవర్తించడం హేయమైన చర్య అని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తొర్రూరు డివిజన్ యాదవ జర్నలిస్టుల పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఈ విషయంపై యాదవ జర్నలిస్టుల ఆధ్వర్యంలో పోలీసు ఉన్నతాధికారులకు చరవాణి ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందని, నిందితులపై కేసులు నమోదు చేయని పక్షంలో న్యాయ పోరాటానికైనా సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ యాదవ జర్నలిస్టులు బట్టమేకల కృష్ణ యాదవ్, చేను రామకృష్ణ యాదవ్, ఎర్రబోయిన మురళి యాదవ్, తండసురేష్ యాదవ్, పయ్యా వుల ప్రవీణ్ యాదవ్, జెనిగల రాజశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెండో రోజు మినీ మేడారం జాతర

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని చింతలగట్టు వట్టివాగు వద్ద రెండో రోజు మినీ మేడారం ఆదివాసి సాంప్రదాయాల మధ్య కొనసాగింది. రెండవ రోజు పూజారులు పసుపు, కుంకుమ, అడవిపూలతో వనదేవతలు సమ్మక్క, సారలమ్మల అలంకరణ, ప్రత్యేక రహస్య పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన పూజారి దారం సిద్దు, కారం లక్ష్మయ్య, తాటి సుధాకర్, కమిటీ నిర్వాహక అధ్యక్షులు పెనుక నాగయ్య కార్యదర్శి వాసం భద్రయ్య , నిర్వాహకులు పాల్గొన్నారు.

ఇదిగో వచ్చే... అదిగో వచ్చే... నాన్న... పులి కథను మరిపించిన కౌన్సిలర్లు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇదిగో వచ్చే అదిగో వచ్చే... కలెక్టర్కు వినతిపత్రం ఇస్తాం...అంటూ లీకులు... తీరా చూస్తే కలెక్టర్, అదనపు కలెక్టర్ అందుబాటులో లేరని... ముహూర్తాలు బాగా లేవంటూ, రేపు మాపో కలెక్టర్‌ను కలుస్తామంటూ అనధికార సమాచారాన్ని మున్సిపల్ కౌన్సిలర్లు చేరవేస్తుండడంతో రోజంతా మీడియా ఉరుకులు పరుగులు పెట్టింది. ఎట్టకేలకు గురువారం బిఆర్ఎస్‌కు చెందిన జనగామ మున్సిపల్ కౌన్సిలర్లు ఇదిగో నాన్న - అదిగో పులి అనే కథను రక్తి కట్టించారు. వారం పది రోజులుగా అధికార పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు 11 మంది చైర్మన్‌పై అసమతి బావుట ఎగురవేసి క్యాంపుల పేరిట తీర్థయాత్రలు చేసి ఉదయం జనగామలోప్రత్యక్షమయ్యారు.అసమ్మతిరాగం వినిపించిన సమయంలో ముహూర్తాలు చూసుకున్నారో లేదో కానీ వారికి కాలం కలిసి వస్తున్నట్లుగా లేదని చర్చించుకుంటున్నారు. వీరి విచిత్ర విన్యాసాలకు తోడు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు కూడా తమకు మద్దతుగా కలిసి వచ్చారని ప్రచారం చేసుకున్నారు. వీరి ప్రచారాన్ని కాంగ్రెస్ కౌన్సిలర్లు ఖండించకపోవడం కూడా గమనార్హం. బిజెపికి చెందిన కౌన్సిలర్లు మాత్రం మొదటి నుండి ఈ అసమ్మతి తతంగానికి దూరంగానే ఉన్నారు. గురువారం ఉదయం నుండే తిరుగుబాటు కౌన్సిలర్లు కలెక్టర్ సిహెచ్ శివలింగయ్యకు వినతిపత్రం అందజేస్తారంటూ పట్టణంలో ప్రచారం జరిగింది. అదిగో ఎల్లమ్మ గుడి దగ్గర అధికార పార్టీ అసమ్మతి కౌన్సిలర్లు సమావేశమైనారట, క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ వెనకాల గుమి కూడారట అని లీకుల మీద లీకులు మీడియాకు అందుతుండడంతో ఆయా ప్రాంతాల్లో విలేకరుల హంగామా కనిపించింది. చిట్ట చివరికి కలెక్టర్, అదనపు కలెక్టరు అందుబాటులో లేరని, ముహూర్తాలు బాగాలేవనే కారణాలు ప్రచారంలోకి వచ్చాయి. తర్వాత ఎప్పుడో రేపు గాని, ఎల్లుండి గాని సమ్మతి కౌన్సిలర్లు కలెక్టర్‌ను కలిసే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. చివరకు ఈ అసమ్మతి రాగం టీ కప్పులో తుఫానులా మారింది.

ఆన్‌లైన్ మూల్యాంకనం ఆలోచన విరమించుకోవాలి



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

విద్యా సంవత్సరం(2023-24) నుండి ఇంటర్మీడియట్ విద్యార్థుల పరీక్ష మూల్యాంకనం ఆన్ లైన్‌లో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు తక్షణమే విరమించుకోవాలని పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్, కేయూ కార్యదర్శి శ్రావణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో మూల్యాంకనం చేయడం వల్ల విద్యార్థులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆరోపించారు. గతంలో గ్లోబరీనా అనే సంస్థకు ఎంసెట్ మూల్యాంకనం చేయుటకు అప్పగిస్తే ఎన్నో అవకతవకలు, తప్పులు దొర్లాయని, దాని ఫలితంగా పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఆన్లైన్లో మూల్యాంకనం చేయడం వల్ల విద్యార్థుల యొక్క పూర్తి వివరాలు గోప్యత లేకుండా ప్రైవేటు ఏజెన్సీల చేతుల్లో ఉంటాయని ఇది సరైనది కాదని, ఎన్నో అవకతవకలు పాల్పడడానికి అవకాశం ఉంటుందని వారన్నారు. అంతేకాకుండా ఒక్కో పేపర్‌కు స్క్రూట్నీ, గ్రేడింగ్ చేసినందుకు 30 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, వేలాది మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని ఈ భారం పరీక్ష ఫీజుల పేరుతో విద్యార్థులపైనే భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని కొనసాగించడం అంటే విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడమేనని తక్షణమే ఆన్‌లైన్‌లో పరీక్షా వ్యాల్యూషన్ చేసే ఆలోచనను ఉపసంహరించుకోవాలని లేని యెడల విద్యార్థుల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివారావు నవ్య, శివ్వారపు రచన, ఉపేందర్, సాయి, నరేష్, ఆకాష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కాలేజీ మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-లింగాలగణపురం

మండలానికి మంజూరైన ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌ని మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని గ్రామస్తులు గురువారం ఎమ్మెల్యే రాజయ్యకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సర్పంచ్ విజయ మనోహర్ ఎంపిటిసి బిక్షపతి, దిశ జిల్లా కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు శ్రీహరి, ఉపేందర్, విడిసి గౌరవ అధ్యక్షులు మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం, కిమిడి యాదగిరి, శ్రీనివాస్, ఆగయ్య, మోహన్ తదితరులు ఉన్నారు.

సబ్సీడీ సద్వినియోగం చేసుకోవాలి : ఈడీ వెంకన్న



నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రభుత్వం అందించే సబ్సిడీ ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకన్న సూచించారు. గురువారం మండలంలోని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పాడి పరిశ్రమ యూనిట్ కింద రెండో విడత రైతులను గెదేల కొనుగోలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు వ్యవసాయంతో పాటు పాడి గెదేల పెంపకం అవసరమని గుర్తించి మినీ పాడి పరిశ్రమ కింద సబ్సిడీ పై గెదేల అందిస్తుందన్నారు. పాలకుర్తి, లింగాలఘనపురం మండలాల రైతులను గెదేల కోసం పంపారు. ఈ కార్యక్రమంలో రైతులు, కార్పొరేషన్ అధికారులు కోమురయ్య, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాన్ని తొలగించాలి

నవతెలంగాణ-బయ్యారం

ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం జగ్గుతండా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో క్రీడా ప్రాంగణాన్ని తొలగించాలని విద్యార్థులతో కలిసి పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ మాట్లాడుతూ కాంట్రాక్టుల కోసం ఆశపడి పాఠశాలలో క్రీడా ప్రాంగణం పెట్టడం సిగ్గు చేటన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు వద్దంటున్నా పట్టుబట్టి క్రీడా ప్రాంగణాన్ని పెట్టారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఇప్పటికైనా ఈ క్రీడా ప్రాంగణాన్ని పాఠశాల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. క్రీడా ప్రాంగణం పాఠశాలలో పెట్టడం వలన విద్యార్థుల చదువుకు ఇబ్బంది కరంగా ఉంటుందని ఉపాధ్యాయులు చెప్పినప్పటికి వారి మాట లెక్కచేయకుండా క్రీడా ప్రాంగణం పెట్టడం అనేది సమంజసం కాదని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి క్రీడా ప్రాంగణాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులు,తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తోకల ఉదయ్, గణేష్, ప్రవలిక, స్వాతి, వెన్నెల, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌కు హాజరైన నాగమణి



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని మొట్లతిమ్మపురం గ్రామ పంచాయతీ పరిధిలో కొమురం భీం యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న 3 జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌కి గురువారం ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ మహిళ నాయకురాలు గుండెబోయిన నాగమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుముల గ్రామంలో 3 జిల్లాల స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించటం ప్రశంసనీయమని, ఆటలతో శారీరక మానసిక ఆరోగ్యం కలుగుతుందని, క్రమశిక్షణ, స్నేహశీలత అలవడుతుందన్నారు. చదువుతో పాటు ఆటల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ బిజ్జ గోపి, ఉప సర్పంచ్ పాయం వీరాస్వామి, దొర బిజ్జ నర్సింహరావు, పటేల్ తాటి కష్ణ, గ్రామ పెద్దలు బిజ్జ విశ్వనాథం, రామచంద్రయ్య, బిజ్జ వెంకటేశ్వర్లు, కొమురం భీం యూత్ అధ్యక్షులు బిజ్జ గోపి, తాటిశివ, వాసం కిషోర్, వట్టం రవి, ఉమ మహేశ్వరరావు, చరణ్, నర్సింహరావు, శ్రీకాంత్, లక్ష్మి కాంత్ పాల్గొన్నారు.

చర్చలు విఫలం - యథా విధిగా సమ్మె



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న హైర్ బస్ డ్రైవర్ల సమ్మె గురువారం రెండో రోజుకు చేరింది. సమ్మె సందర్భంగా డిపోలోని బస్సులన్నీ నిలిచిపోయాయి. సమ్మె డిమాండ్లు పరిష్కారం చేయాలని కోరుతూ డ్రైవర్లు యాజమాన్యాన్ని కోరగా గురువారం నాడు బస్సు డ్రైవర్లకు, యాజమాన్యాలకు మధ్య చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, పట్టణ కన్వీనర్ కుమ్మరి కుంట్ల నాగన్నలు పాల్గొన్నారు. ప్రధానంగా జీతాలకు సంబంధించింది యాజమాన్యాలు ఒప్పుకోకపోవడంతో చర్చలు విఫలమయ్యాయి నెలకు గతంలో ఉన్న 13,800 రూపాయలకు అదనంగా 3,000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయగా యాజమాన్యాలు అంగీకరించకపోవడంతో సమ్మెను యధావిధిగా కొనసాగించాలని బస్సు డ్రైవర్లు నిర్ణయించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమ జీతాలను యాజమాన్యాలు పెంచాలని, రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ అగ్రిమెంట్ పట్ల సానుకూలంగా స్పందించాలని వారు కోరారు.ఈ చర్చల్లో బస్సు డ్రైవర్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చందు, శ్రావణ్, రవీందర్, వెంకటేష్, మహేందర్, శ్రీశైలం, ఐలయ్య, యాజమాన్యాల నుండి బందు సైదులు, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, సతీష్ రెడ్డి, రవిలు పాల్గొన్నారు.



విద్యారంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-గార్ల

రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని పిడిఎస్‌యు మండల కార్యదర్శి మునగాల మహేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నరేష్ అధ్యక్షతన జరిగిన పిడిఎస్‌యు ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు తీసుకు వచ్చిన నూతన జాతీయ విద్య విధానం రద్దు చేయాలని, త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో విద్యా రంగంలో నిధుల కొరతతో పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాల కొరత, ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఖాళీలతో విద్యా రంగం కునరిల్లుతుందని, ఈ బడ్జెట్‌లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సాగర్, వినయ్, దిలీప్, అఖిల పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలి : ఎమ్మెల్యే శంకర్ నాయక్



నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని కసితో కష్టపడి చదివి ఉన్నంత స్థాయికి ఎదగాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు-మనబడి కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావుతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి కోసం పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, ఎంపీటీసీ వాణి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ జల్ల వెంకటేష్, ఎస్ఎంసి చైర్మన్ కుమ్మరికుంట్ల మౌనేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా, మండల కోఆర్డినేటర్లు బాలాజీ నాయక్,కాసం వెంకటేశ్వర్ రెడ్డి, తాసిల్దార్ యోగేశ్వరరావు, ఎంపీడీవో శేషాద్రి, ఎంపిఓ పార్థసారధి, ఎంఈఓ రాము, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇంద్రసేనారెడ్డి, ఆర్అండ్‌బి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అలమని అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

నవతెలంగాణ-గూడూరు

పాండిచేరీ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ కొరకు ప్రకాష్‌కు ఆర్థిక సాయం అందజేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రకాష్‌కు పాండిచేరీ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఎంబిఏ బ్యాంకింగ్‌లో చదవడానికి అవకాశం వచ్చింది. ఆర్థిక సహకారం కోసం తమ దామరవంచ గురుకుల అలమని సొసైటీ సంప్రదించగా తమ వంతు సహాయంగా 11,350 రూపాయలు అందించారు.

న్యూడెమోక్రసీ పార్టీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల

అణగారిన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై అనునిత్యం పోరాటాలు చేస్తున్న పార్టీ న్యూడెమోక్రసీ పార్టీ అని మండల కార్యదర్శి జి.సక్రు అన్నారు. న్యూడెమోక్రసీ పార్టీ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం గార్ల,చిన్న కిష్టాపురం గ్రామాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రజలను సమీకరించి పోరాటాలు చేయడంలో ఎన్‌డి పార్టీ అగ్రభాగాన నిలుస్తుందన్నారు. క్యాలెండర్ ముద్రణకు సహకరించిన జీఆర్ రియల్ ఎస్టేట్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.మనోహర్, యం. వీరభద్రం, మంగిలాల్, మాన్య, వెంకటేశ్వర్లు, సర్వన్న, పూర్ణాచారి, కోటయ్య తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం నెల్లుట్ల బైపాస్ వద్ద తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి (టీఆర్ఎస్‌వీ) జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వడగం ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దీకొండ నరేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టి కిషన్, జిల్లామహిళా అధ్యక్షురాలు గణిపాక రజిత, ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి, స్వరూప, నర్సయ్య పాల్గొన్నారు.


కడియం ఫౌండేషన్ క్యాలెండర్

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కడియం ఫౌండేషన్ నూతన క్యాలెండర్ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు దుంబాల భాస్కర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు మార్పు శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం పిఎసిఎస్ వైస్‌చైర్మన్ చౌదరపల్లి విజయ్ భాస్కర్, మాజీ సర్పంచ్ గొరిగె మదర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బండ చంద్రమౌళి, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు ఎదునూరి వీరన్న, మాజీ వైస్ ఎంపీపీ చౌదరపల్లి శేఖం పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





దరకాస్తుల ఆహ్వానం : ప్రిన్సిపాల్

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం దొబ్బలపాడు మోడల్ స్కూల్‌లో బోధించేదుకు ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఏ రాజు ప్రకటనలో తెలిపారు. తెలుగు జూలజీ సబ్జెక్స్ బోధనకు పీజీ , బీఈడీ అర్హత కలిగిన అభ్యర్థులు రెండు రోజుల్లో నేరుగా మోడల్ స్కూల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.డెమో క్లాసుల ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల పంచాయతీరాజ్ శాఖ నుండి మహాత్మా గాంధీ ఉపాధి పథకం కింద మంథని నియోజకవర్గవం మహాదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి, అన్నారం, బెగులూరు, బొమ్మాపూర్, బ్రాహ్మణపల్లి, కుదురుపల్లి గ్రామాలకు సంబంధించిన నూతన సీసీ రోడ్లకు, సీసీ డ్రైనేజీలకు మంథని ఎమ్మెల్యే దుద్దిల శ్రీధర్‌బాబు నిధులు మంజూరు చేయించారు. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, ఎంపీటీసీలు ఆకుతోట సుధాకర్, మంచినీళ్ల దుర్గయ్య, మండల యూత్ అధ్యక్షులు కటకం అశోక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజబాబు, ఎస్టీ సెల్ అధ్యక్షులు చంద్రమౌళి కృతజ్ఞతలు తెలిపారు.

కంటి వెలుగు... ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-గణపురం

కంటి వెలుగు శిబిరానికి వచ్చి కళ్ళజోడు తీసుకోవాలంటూ ముమ్మరంగా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా. ఐకెపి. డీలర్లు. అంగన్వాడీలు, ఆశాలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, ఇంటింటికి వెళ్లి కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజలు హాజరు అయ్యేలా చూడాలని ఆదేశాలు జారీ చేయడంతో గురువారం డీలర్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, ఆశ వర్కర్ రావుల జయ, సి ఎ శ్రీలత, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి, అంగన్వాడి టీచర్ ఇంటింటి ప్రచారం చేశారు. కంటి సమస్యలు ఉంటే అద్దాలతో పాటు ఆపరేషన్లు చేయిస్తారని ప్రజల కు వివరిస్తూ కంటి వెలుగు కార్యక్రమానికి హాజరు అయ్యే వధంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రజలు ఉదయం ఆరున్నరకే పత్తులు, మిర్చి పనులకు వెళుతుండగా ఆశించిన రీతిలో కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజలు తక్కువగా హాజరు కావడంతో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నారు.

భాషా పండితుల సహాయ నిరాకరణ ఉద్యమం కొనసాగిస్తాం

పండిత్ పరిషత్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు,సుభాష్

నవతెలంగాణ - ములుగు

భాషా పండితులకు పదోన్నతులు వచ్చేవరకు సహాయ నిరాకరణ ఉద్యమం కొనసాగిస్తామని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ టిఎస్ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు పబ్బు వెంకటేశ్వర్లు జట్టి సుభాష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ పండితుల ఐక్య వేదిక పిలుపుమేరకు నిరసన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న 99 మంది తెలుగు హిందీ పండిట్ల తో పాటు 20 మంది పీఈటీలు కూడా పాల్గొన్నారు రని తెలిపారు. తెలుగు హిందీ ఉర్దూ పండిట్లు అందరూ 9 ,10 తరగతుల నిలిపివేసి తమ యొక్క నిరసన ను ప్రభుత్వానికి తెలియజేయడం రెండో రోజు కూడా కొనసాగిందని తెలిపారు.ఇప్పుడు చేపట్టే ప్రమోషన్లలో భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వకుంటే మా ప్రమోషన్లు మాకు ఇచ్చేవరకు ఈ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

దినోత్సవానికే పరిమితమవుతున్న దివ్యాంగుల జీవితాలు

తెలంగాణ ఉద్యమకారుడు రాయబారపు రమేష్

నవతెలంగాణ - ములుగు

ప్రత్యేక రాష్ట్రం వస్తే దీనస్థితిలో దివ్యాంగుల కుటుంబాల జీవితాలు మారుతాయనుకుంటే దివ్యాంగుల దినోత్సవాన్ని మాత్రమే ఆర్భాటాలతో నిర్వహించి తెలంగాణ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని దివ్యాంగుల హక్కుల వేదిక వ్యవస్థాపకులు, తెలంగాణ ఉద్యమ కారుడు రాయబారపు రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి నిధులు కెటాయించకుండా నిర్లక్ష్యపు భావనతో దివ్యాంగుల బాగోగులను విస్మరించడం సరైందికాదన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగ సంఘాల నాయకులను జిల్లా అధికారులు శాలువాలతో సత్కరించటం వలన దివ్యాంగుల జీవితాలు మారవని, సమస్యల పరిష్కారం కోసం అధికారుల దగ్గరకు పొతే పట్టించుకునే నాధుడే ఉండడని ఆవేదన వ్యక్తంచేశారు. దివ్యాం గుల కుటుంబాలను బజారుపాలు చేసి వారి పిల్లల జీవితాలకు భరోసా లేకుండా పోయిందని అన్నారు. ఈ ప్రభుత్వం నిమ్న వర్గాలకు ఇచ్చిన ప్రాముఖ్యత ను దివ్యాంగులకు ఇవ్వకపోవడం విడ్డూరమే కాక, బంగారు తెలంగాణ అని గొప్పలు చెప్పుకుంటోందని విమర్శించారు. దివ్యాంగుల కడుపు కొట్టి కార్పోరేట్ వ్యవస్థలకు ప్రభుత్వం కొమ్ముకాస్తుందని అన్నారు. దివ్యాంగుల ఆత్మ గౌరవం దెబ్బతినే విధంగా ప్రవర్తిస్తున్న అధికారులపై చర్యలు శూన్యమని, ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి దివ్యాంగుల జీవితాల్లో పెనుమార్పులు తీసుకురావాలని ఆయన కోరారు.

అభివృద్ధి చేయని వాళ్లే చిల్లర విమర్శలు చేస్తారు : కాంగ్రెస్

నవతెలంగాణ-మహదేవపూర్

అధికారంలో ఉండి అభివృద్ధి చేయనోళ్లే ప్రతిపక్ష నాయకుడిపై విమర్శలు చేస్తూ కాలం వెల్లదీస్తారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాజబాబు అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మహదేవపూర్ డిగ్రీ కాలేజ్ విద్యార్థుల సమక్షంలో రాజకీయ విమర్శలు చేయడం సరికాదన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని కూడా రాజకీయావేదికంగా మార్చు కున్నారని ఎద్దేవా చేశారు. కాలేజిని సరస్వతి నిలయంగా మార్చిన చరిత్ర దుద్దిళ్ల శ్రీదర్ బాబుదేనని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిధులు అన్ని మంథని నియోజకవర్గనికి తీసుకెళ్ళ న్నారని సొంత పార్టీ నేతలే హైకోర్టు మెట్లు ఎక్కినా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడని గుర్తు చేశారు. కానీ, ఇవన్ని విస్మరించి జెడ్పీ ఛైర్మెన్ పుట్ట మధు విమర్శలు చేయడం సరికాదన్నారు. ఎనిమిది సంవత్సరలు అధికారంలో ఉండి శిలాఫలకంపై పేరు పెట్టుకోవడం తప్ప పుట్ట మధు చేసిందేమీ లేదన్నారు. ఇప్పటికైనా శ్రీదర్ బాబు జెపం చేయడం మానేసి నియోజకవర్గనికి విద్యాసంస్థలు తీసుకొచ్చేందుకు కృషఙ చేయాలని హితవు పలికారు.

బడ్జెట్‌లో తపాల శాఖకు పెద్దపీట

సద్వినియోగం చేసుకోవాలి : పోస్టల్ ఎస్పీ

నవతెలంగాణ-మహాదేవపూర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఈసారి తపాల శాఖకు పెద్దపీట వేసిందని, ఖాతాదారులకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు ఇప్పటికే పలు పథకాల వడ్డీ రేట్లను పెంచిందని, ఆడపిల్లలకు మరో ప్రత్యేక పథకాన్ని తీసుకువచ్చిందని, ప్రజలు తపాల శాఖ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కరీంనగర్ డివిజన్ పోస్టల్ ఎస్పీ వై.వెంకటేశ్వర్లు అన్నారు. మహాదేవపూర్ లో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నెలవారీ ఇన్ కమ్ స్కీమ్ (ఎంఐసీ)లో సింగిల్ ఖాతా కు అత్యధిక పరిమితి 4 లక్షల 50 వేల నుండి 9 లక్షల వరకు, జాయింట్ ఖాతాకు 9 లక్షల నుండి 15 లక్షల వరకు పెంచడంతోపాటు వడ్డీ రేటు 6.7శాతంగా నిర్ణయించిందని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్(ఎస్ సీఎస్ఎస్)లో ఇప్పటి వరకు ఉన్న అత్యధిక పరిమితి 15 లక్షల నుండి 30 లక్షల వరకు పెంచడంతోపాటు వడ్డీ రేటు 8శాతంగా ఉంచారని వివరించారు. ఇప్పటికే ఆడపిల్లల కోసం సుకన్య పథకం ఉండగా, మహిళలు, ఆడపిల్లల భవిష్యత్ కొరకు మరో కొత్త స్కీమ్ మహిళ బచత్ సమ్మాన్ యోజన పథకం ప్రవేశపెట్టిందని వివరించారు. కొత్త పథకంలో అత్యధికంగా రూ.2 లక్షల వరకు జమ చేసుకోవచ్చన్నారు.-ాల పరిమితి 2 సంవత్సరాలు కాగా వడ్డీ రేటు 7.5శాతంగా ఉందన్నారు. తపాల శాఖ పథకాలను ఉపయోగించుకోవాలని పోస్టల్ ఎస్పీ కోరారు.

ఆలయ భూములపై విచారణ చేపట్టాలి

నవాతెలంగాణ-వెంకటాపురం

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన ఆస్తుల వివరాలపై విచారణ నిర్వహించాలని హైకోర్టు ఎండోమెంట్ కమీషనర్ కు ఆదేశాలు జరిచేసినట్లు సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయ వాది పిట్టా శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటనలో గురువారం పేర్కొన్నారు. దేవాలయం భూములపై హైకోర్టులో పిటిషన్ వేసినట్లు పేర్కొన్నారు. విచారణ జరిపిన హైకోర్టు ఆలయ భూముల వివరాలను దేవాలయం సమీపంలో విచారణ చేపట్టాలని దేవాదయ శాఖ కమిషినర్, డిప్యూటీ కమిషనర్‌లను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఆలయానికి సంబంధించి ఉన్న భూముల వివరాలు సర్వేనెంబర్లతో సహా వేల్లడించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. అన్యాక్రాంతం అయిన భూముల వివరాలు సేకరించి దేవాలయానికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని, దేవాలయ భూముల వివరాలు ,భూములతో దేవాలయ అభివద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.





రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ పాదయాత్ర విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కన్నాయిగూడెం/ములుగు







కుటుంబ పాలనకు చరమ గీతం పాడేందుకు పేద ప్రజల కష్ట సుఖాలను తెలుసుకోవడం కోసం టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ములుగు నియోజక వర్గం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతల నుండి రాహుల్ గాంధీ జోడో యాత్రకు మద్దతుగా హత్ సే హత్ పాదయాత్ర ఈ నెల 6 న ప్రారంభమవుతుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల,జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని -ాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క పిలుపునిచ్చారు. గురువారం కన్నాయి గూడెం మండలం లోని ఐలా పురంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఏటూరు నాగారం, కన్నాయిగూడెం మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. ముందుగా ఐలాపురం, కొండాయి గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రైతు రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నియంతృత్వ పోకడలతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. అనంతరం కొండాయి గ్రామంలో నిర్వహించిన వాలీ బాల్ క్రీడలకు ముఖ్య అతిథిగా హాజరై బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జడ్పీటీసీ నమ కరం చంద్ గాంధీ, మండల అధ్యక్షులు చిటమట రఘు,అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా, మైల జయరాం రెడ్డి,ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, ఎంపీపీ జనగాం సమ్మక్క, జాడి రాంబాబు అయ్యోరు యనయ్య, బాగ్ వాన్ రెడ్డి, ఎంపీటీసీ గుడ్ల శ్రీలత-దేవేందర్, పిఏసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, ఎంపీపీ జాడి రాంబాబు, టౌన్ అధ్యక్షుడు సులేమాన్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్,జిల్లా యూత్ కార్యదర్శి %వీం% గౌస్,మండల యూత్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారు లక్కీ, తదితరులు పాల్గొన్నారు.

యువజన విభాగం ప్రధాన కార్యదర్శుల నియామకం

ప్రధాన కార్యదర్శులుగా రాజుకుమార్, గుగులోతు సురేష్

నియామక పత్రాన్ని అందజేసిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కుసుమ జగదీశ్వర్

నవతెలంగాణ- ములుగు



నియోజక వర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శులుగా ములుగు నియోజక వర్గంలోని వెంకటాపూర్ మండలానికి చెందిన గోవిందు రాజు కుమార్, కొత్తగూడ మండలానికి చెందిన గుగులోతు రమేష్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని నియో జకవర్గ ఇంచార్జీ, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు , జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ములుగు నియోజిక వర్గ పార్టీ శ్రేణుల మధ్య మల్లంపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం అందజేశారు. ఈ సంద ర్భంగా జిల్లా అధ్యక్షుడు కుసుమ జగదీశ్వర్ మాట్లా డుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన విభాగం క్రియాశీలకంగా వ్యవహరించారని ప్రభుత్వానికి, ప్రజలకు యువజన విభాగం ఒక అనుసంధాన కర్తగా పనిచేయాలని, రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో గులాబీ జెండా ఎగిరేలా కృషి చేయాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో ములుగు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్, ములుగు మండల యువజన విభాగం నాయకులు బైకాని సాగర్, ములుగు నియోజక వర్గ యువజన విభాగం సమన్వయ కర్త మహేష్, ఎంపీటీసీలు మాచర్ల ప్రభా కర్, తోగరు అశోక్, సర్పంచ్ చందా కుమారస్వామి, బీఆర్ఎస్వై రేణిగుంట్ల సురేష్,యువజన విభాగం నాయకులు కుమారస్వామి తిరుపతి శ్రీను తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

ఉపాధ్యాయురాలు స్వరూప సేవలు మరువలేనివి

టీటీయూ జిల్లా అధ్యక్షులు సర్వర్ అహ్మద్

నవతెలంగాణ- ములుగు



ఉపాధ్యాయురాలు స్వరూప సేవలు మరువలేనివని పిటియు జిల్లా అధ్యక్షులు సర్వర్ అహ్మద్ అన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లక్ష్మీదేవి పేటలో ఎస్జిటి ఉపాధ్యాయురాలు గా ఉన్నటువంటి స్వరూప ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ రాందేవ్ అధ్యక్ష తన జరుగగా ముఖ్యఅతిథిగా తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సర్వర్ అహ్మద్ హాజరై మాట్లాడారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యులు విద్యార్థుల జీవితంలో మరపురాని ముద్ర వేసుకుంటారని అన్నారు. వారి భావి భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతగానో ఉంటుందని కొనియాడారు. జిల్లా విద్యాశాఖ జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ రమాదేవి, సర్పంచ్ గట్టు కుమారస్వామి హాజరై మాట్లాడుతూ స్వరూప టీచర్ నిబద్ధతగల ఉపాధ్యాయురాలని, శారీరక వైకల్యాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో మనో ధైర్యంతో కష్టపడి ఉద్యోగం సంపాదించి విధి నిర్వహణలో తనదైనటువంటి ముద్ర వేసుకుందని అన్నారు. నిత్యం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల అబివృద్ధికి కృషి చేసిందని అభినందించారు. అనంతరం స్థానిక పాఠశాల కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు బండి సురేష్ మాట్లాడుతూ స్వరూప టీచర్ నిత్యం విద్యార్థులతో మమేకమై వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేసారని, బదిలీపై వెళ్లడం పాఠశా లకు తీరని లోటు అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు రాందేవ్ మాట్లాడుతూ స్వరూప టీచర్ పనిచేసింది ఒక సంవత్సరం మాత్రమే అయినా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అనన్య కషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాయత్రీ దేవి, భాను ప్రకాష్, సర్వర్ అహ్మద్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ములుగు కంటి వెలుగు కేంద్రాన్ని డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ- ములుగు



ములుగు పట్టణంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంను గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేట్ క్వాలిటీ కంట్రోల్ రూమ్ పరిశీ లనలో తేలిన కొన్ని సాంకేతిక లోపాలను వారు స్వ యంగా తెలుసుకోన్నారు. డిఎంహెచ్ఓ, డిస్ట్రిక్ట్ క్వాలిటీ కంట్రోల్ టీం డాక్టర్ ప్రవీణ్ రెడ్డి కంటి వెలుగు శిబిరంలో డాటా ను ఎంటర్ చేసే విధానాన్ని పరిశీలించి తగిన సూచనలు, సలహాలు అందిం చారు. 11 రోజుల నుండి కంటి వెలుగు శిబిరం నిర్వ హిస్తున్న వివరాలు రికార్డులు పరిశీలించారు. పే షెంట్ వివరాలను తప్పులు లేకుండా వాల్యూస్, రీడింగ్స్ కరెక్ట్‌గా క్యాంపులో పేషంట్ల ఫోటోలు సరైన విధంగా ఆన్లైన్లో ఎంటర్ చేయాలని ఆదేశించారు. 11 రోజుల నుండి నిర్వహించిన క్యాంపులో 31, 463 మందికి పరీక్షలు చేయగా 4,429 మందికి రీడింగ్ గ్లాసులు కళ్ళజోళ్ళు క్యాంపులో అందించారు. 3,312 గ్లాసెస్ కొరకు ప్రెస్క్రిప్షన్ గ్లాసెస్ ఆన్లైన్ లో డీఈవోలు ఆర్డర్ పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ రాజన్న, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డిని కలిసిన సేవాలాల్ సేన

నవతెలంగాణ-భూపాలపల్లి



సేవాలాల్ సేన జయశంకర్ జిల్లా అధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డిని సేవాలాల్ సేన జిల్లా కమిటీ తరపున మర్యాదపూర్వకంగా కలిసి సేవాలాల్ సేన చిత్రపటాన్ని బహుకరించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగే సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రావాలని ఎమ్మెల్యే గండ్రను వారు ఆహ్వానించారు. అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి, భూపాలపల్లి డి.ఎస్.పి రాములను మర్యాదపూర్వకముగా కలిసి సేవల సేన చిత్రపటాన్ని బహుకరించి శాలువాతో సన్మానం చేసి సేవాలాల్ జయంతి ,ఉత్సవాలకు రావాలని వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర నాయకులు కొర్రా రఘురాం నాయక్, సీనియర్ నాయకుడు జిల్లా అధ్యక్షురాలు ధరావత్ శారద,ప్రధాన కార్యదర్శి గుగులోతు వాలు నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ మధుకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి కీర్తి బాయి, ఉపాధ్యక్షురాలు బోడ పద్మ, టౌన్ అధ్యక్షుడు బోడ రామ్ సింగ్ నాయక్, మండల అధ్యక్షుడు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యునికి పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ఆర్ఎంపీ, పిఎంపి అసోసియేషన్ మండల కోశాధికారి దేనవేన సత్యనారాయణ తల్లి, మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన దేనవేన మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా అమె కుటుంబాన్ని గురువారం గ్రామీణ వైద్యులు పరమార్శించి, మతికి గల కారణాలు తెలుసుకొని, అధైర్య పడవద్దని అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్ఎంపీ పిఎంపి అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు చింతల కుమార్ యాదవ్, జిల్లా సంయుక్త కార్యదర్శి జంబోజు రవింధర్ మండల ఉపాధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్,బిఆర్ఎస్ నాయకుడు తాంద్ర మార్క్స్,జర్నలిస్టు రాగం కుమార్ పాల్గొన్నారు.

బీజేపీ మహిళ మోర్చా మండల అధ్యక్షురాలిగా తొర్రమ్ జ్యోతి

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

మహాదేవ్ పూర్ మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన తొర్రమ్ జ్యోతిని బీజేపీ మహిళ మోర్చా అధ్యక్షురాలుగా నియమించడం జరిగింది. నియామక పత్రాన్ని గురువారం రాష్ట్ర నాయకులు చందుపట్ల సునీల్ రెడ్డి, అందజేశారు. భూపాలపల్లి జిల్లా ప్రెసిడెంట్ కన్నం యుగేందర్ మంథని ప్రభారి అనిల్ రెడ్డి, పెద్దపల్లి ఇన్చార్జ్ రామనాథ్, రాష్ట్ర నాయకులు పాపన్న , మహాదేవపూర్ మండల ప్రెసిడెంట్ శ్రీమన్, మండల ప్రధాన కార్యదర్శి సూరంమహేష్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చాలు, ఎంపీటీసీ విజయ రెడ్డి, మండల ప్రెసిడెంట్ బొమ్మన భాస్కర్ రెడ్డి, పిలమరి సంపత్, మోహన్ రావు, తదితరులు ఉన్నారు.

మతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం..

నవతెలంగాణ- రేగొండ

మండలంలోని కనిపర్తి గ్రామానికి చెందిన అల్లే సమ్మక్క ఇటీవల మృతి చెందగా గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్ మతురలు కుటుంబ సభ్యులను కలిసి మతి గల కారణాలు అడిగి తెలుసుకుని పరామర్శించారు. అనంతరం 50 కిలోల బియ్యంతో పాటు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూడిదల సుధాకర్ గ్రామ కమిటీ అధ్యక్షులు మునిగాల అంకుస్, సాదు సదానందం శ్రీపతి అర్జున్, శ్రీపతి నాగరాజు సుదర్శన్ శంకర్ అనిల్ రఘు మొగిలి నగేష్ కరుణాకర్ సలేందర్ రవీందర్ రవి ఓదేలు సమ్మయ్య శ్రీను మలహల్రావు శోభన్ తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు.

ప్రజా చైతన్య యాత్ర గోడపత్రిక ఆవిష్కరన

నవతెలంగాణ- కాటారం

ప్రజా చైతన్య యాత్ర గోడపత్రికను కాటారం మండలం అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఈనెల 5వ తేదీ నుండి ఉట్ల పెల్లి పోచమ్మ దేవాలయం నుండి చేపట్టనున్నట్లు తెలిపారు. మంథని నియోజకవర్గ ప్రజలను చైతన్య పరచడమే ప్రజా చైతన్య యాత్ర ముఖ్య ఉద్దేశమని అన్నారు. మంథని నియోజకవర్గ అభివద్ధిని అడ్డుకుంటున్న రాజకీయ నాయకులను కనువిప్పు కలిగేలా ఈ యాత్ర ఉంటుందని రాబోయే రోజుల్లో బిజెపిని మంథని నియోజకవర్గంలో బలోపేతం చేసి మంథనిలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బండం వసంత రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, ఎంపీటీసీ విజయ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూసల రాజేంద్రప్రసాద్, తదితరులు ఉన్నారు

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా ఆశీర్వచనాలు

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎనగందుల సరోజన - రాజయ్య దంపతుల కూతురు శ్రీ లేఖ - సందీప్ కుమార్ ల వివాహానికి సబ్ రిజిస్టార్ తస్లీమా హాజరై నూతన వధూవరులకు నూతన వస్త్రాలు అందించి, ఆశీర్వదించారు. ఔ

జర్నలిస్టు గిరి యాదవ్ పై దాడిని ఖండిస్తున్నాం

భారత యాదవ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ భర్త మున్సిపల్ వ్యవహారంలో అతని తీరు పై వార్త రాశాడన్న నెపంతో నవ తెలంగాణ మోత్కూరు రిపోర్టర్ గిరి యాదవ్ పై దాడి చేయడం బాధాకరమని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు (బివైఎస్) బారత యాదవ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ భర్త అనుచరులు విలేకరి ఇంటి మీదకు వచ్చి దాడి చేయడం అమానుషమన్నారు. విలేకరిని కొట్టి, భార్య, తల్లి పట్ల అనుచితంగా ప్రవర్తించడం హేయమైన చర్య అన్నారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా బివైఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

జనవరి 10లోపు ఓపెన్ పరీక్ష ఫీజు చెల్లించాలి

నవతెలంగాణ-గణపురం

2022-2023 విద్యా సంవత్సరంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పదవ తరగతి, ఇంటర్ మీడియట్ లలో అడ్మిషన్ పొందిన విద్యార్థిని విద్యార్థులు ఈనెల 10 లోపు ఇలాంటి అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజులను చెల్లించవచ్చునని మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పసునూటి రవి తెలిపారు. పదవ తరగతి, ఇంటర్ మీడియట్ కోర్సులలో గతంలో అడ్మిషన్ ఫీజు చెల్లించి, వివిధ కారణాలతో పరీక్షలకు హాజరు కానీ వారు కూడా పరీక్ష ఫీజులను చెల్లించవచ్చునని వారు సూచించారు. పూర్తి వివరాలకు 9949568522 సంప్రదించవచ్చునని కోఆర్డినేటర్ తెలిపారు.

నేడు యువజన కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సమావేశం

యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్

నవతెలంగాణ- ములుగు

నేడు ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రవిచందర్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దేశ ఐక్యత కోసం రాహుల్ గాంధీ చేపట్టిన కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర విజయవంతం అయిన సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చెప్పట్టే హత్ సే హత్ జోడో యాత్ర ములుగు జిల్లా సమక్క సారలమ్మ సన్నిధి నుండి ప్రారంభం కాబోతుందని అన్నారు. ఏఐసీసీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి సూచన మేరకు జిల్లా యువజన కాంగ్రెస్ సన్నాహక సమావేశంకు జిల్లా యూత్ కాంగ్రెస్ కమిటీ , నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ కమిటీ,మండల అధ్యక్షులు,వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హాజరు కావాలనిమ కోరారు.